సంపుటము - IV
నెం. 5

4 సెప్టెంబరు, 1996
బుధవారము
(శక. సం. 1918)
భాద్రం - 13)

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

## అధికార నివేదిక

### విషయ సూచిక

పేజీ నెం.


1. సభాకార్యక్రమము: 595
వాయిదా తీర్మానాల గురించి

2. ప్రశ్నలు-వాగ్రూప సమాధానములు 596

3. జీరో అవర్ 627

4. సభాకార్యక్రమము 634
పశ్చిమగోదావరి జిల్లాలోని కాల్దారి గ్రామంలో రైతులపై
జరిగిన పోలీసు కాల్పుల గురించి.

5. పంచాయితీరాజ్‌శాఖమంత్రి ప్రకటన: 674
డ్రింకింగువాటర్ ప్రాజెక్టుల గురించి.

6. ప్రభుత్వ ప్రతిపాదనలు: 676
ప్రభుత్వ లెక్కల సమితి, అంచనాల సమితి, ప్రభుత్వ
సంస్థల సమితి ఏర్పాటు గురించి.

7. ప్రకటన: 677
ప్రభుత్వ లెక్కల సమితి, అంచనాల సమితి, ప్రభుత్వ
సంస్థల సమితి ఎన్నికల గురించి


A. P. LEGISLATIVE ASSEMBLY
04 SEP 2002
HYDERABAD

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ
ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది.
1997

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ యనమల రామకృష్ణుడు |
| ఉప సభాపతి | : | శ్రీ ఎన్ మహమ్మద్ ఫరూక్ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ గోపాల కృష్ణారెడ్డి |
| | | శ్రీ ఎం. రాజయ్య |
| | | శ్రీమతి వై. సీతాదేవి |
| | | శ్రీ జి. అప్పల సూర్యనారాయణ |
| | | శ్రీ డి. ఎస్ రెడ్యానాయక్ |
| | | శ్రీ డి. రాజగోపాల్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ సి. వెంకటేశన్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ బి. సుబ్బారావు |
| | | శ్రీ ఎస్. డి. కమలాకర్ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ బి. వి. శర్మ |
| | | శ్రీ ఎమ్. హెచ్. కేశవరావు |
| | | శ్రీ కె. తుల్జానంద్‌సింగ్ |
| | | శ్రీ అహమద్ అతావుల్లా |
| | | శ్రీమతి టి. అంజనీబాయి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి. వి. సత్యనారాయణ |
| | | శ్రీ కె. వి. డేవిడ్ జ్ఞానకన్ |
| | | శ్రీ ఎన్. సువర్ణరాజు |
| | | శ్రీ ఖాజా మొయినుద్దీన్ |
| | | శ్రీ ఆర్. భాస్కరన్ |
| | | శ్రీ షైకూర్ రెహమాన్ అన్సారీ |
| | | శ్రీ ఆర్. అంజయ్య |
| | | శ్రీ సయ్యద్ అహమద్ |
| | | శ్రీ ఎస్ వి. రామిరెడ్డి |
| | | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీమతి ఇందిరాగాంధీ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ పి. కాశిరాజు |

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

(పదవ శాసనసభ)

(ఎనిమిదవ సమావేశము: పదకొండవరోజు)

---

బుధవారము, 4 సెప్టెంబరు, 1996

---

(సభ ఉదయం 8.30 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

**సభాకార్యక్రమము**

**వాయిదాతీర్మానాల గురించి**

శ్రీ పి. నాగేశ్వరరావు (ఖమ్మం):- అధ్యక్షా, పోలీస్ ఫైరింగ్‌పై మేము ఎడ్జార్న్‌మెంట్ మోషన్ నోటీసు ఇచ్చాం. అది మా గ్రామం ప్రక్కనే ఉంది....

మిస్టర్ స్పీకర్:- మీ గ్రామం ప్రక్కనే అయితే ఏం చేయమంటారు? You belong to the entire State. Let me proceed. I have received one Adjournment Motion regarding Police firing over the agitating farmers in West Gadavari district from S/Sri Ch. Vidyasagara Rao, Baddam Bal Reddy, P. Ramaswamy, P. Janardhan Reddy, Gade Venkat Reddy, M. Kondanda Reddy, Kanna Laxminarayana, D. Nagender, K.R. Suresh Reddy, E. Pratap Reddy, J.C.Diwakar Reddy, D.S.Redya Naik, P.Nageswara Rao, P.Purushothama Rao, Bodepudi Venkateswara Rao, M.Anjaneyulu, N.Raghva Reddy, K.Subba Raju, and Vanka Satyanarayana. It has been dis-allowed as the issue was discussed yesterday.

Sri Gade Venkat Reddy (Purchur):- Our Members have gone to the spot. They will come back now. They may be given opportunity to explain the situation prevalent there.

Mr.Speaker:- Yes. I will permit them after Question Hour. They can ventilate the grievances of the farmers.

The Second Adjournment Motion given by Sri Asaduddin Owaisi regarding incessant raining and flooding of water in the old city area has been dis allowed So, if you want to raise you raise during Zero Hour. Not now.

Sri Asaduddin Owaisi (Charminar):- Yes During Zero Hour I will request to make a statement by the concerned Minister as to the speps taken by him .

## ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

### ఒ.బి.బి. పథకం క్రింద పెడన మండలంలో పాఠశాల భవనముల నిర్మాణం

91–

*3048– శ్రీ ఎన్. రాఘురాం (జగయ్యపేట) శ్రీమతి ఎర్నేని సీతాదేవి, (ముదినేపల్లి) శ్రీ జి. వీరశివారెడ్డి (కమలాపురం):– సెకండరీ విద్యాశాఖమంత్రి దయచేసి ఈ కింది విషయములు తెలిపెదరా:

(అ) కృష్ణాజిల్లా, పెడన మండలంలోని పదకొండు గ్రామాలలో పాఠశాల భవనాల నిర్మాణానికి ఆపరేషన్, బ్లాక్‌బోర్డు పథకం కింద 1993 లో రూ. 12,21,000ల మొత్తాన్ని మంజూరు చేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) కొంకెపూడి, నందమూరు గ్రామాలలో తప్ప మిగిలిన గ్రామాలలో ఈ రోజు వరకు నిర్మాణం పూర్తికాలేదా;

(ఇ) అయినచో, అందుకుగల కారణములేవి?

సెకండరీ విద్యాశాఖమంత్రి శ్రీ బి. దుర్గాప్రసాద రావు:– (అ) 1995లో ఆపరేషన్ బ్లాకుబోర్డు పథకం క్రింద కృష్ణాజిల్లా పెడన మండలంలోని పదకొండు గ్రామాలలో పాఠశాల భవనాలకోసం రూ.12,10,000/–ల మొత్తాన్ని మంజూరు చేయటం జరిగింది.

(ఆ) పదకొండు గ్రామాలలో నుండి మూడు గ్రామాలలో అంటే కొంకెపూడి, నందమూరు, సి.జింజేరు గ్రామాలలో నిర్మాణం పని పూర్తయింది. మిగిలిన ఎనిమిది గ్రామాలలో తరగతి గదులు నిర్మాణం వివిధ దశలలోవుంది.

(ఇ) సంబంధిత గ్రామ పంచాయతి పి.ఎల్.సి.ల కార్యదర్శులకు నిర్మాణపు, పనిని అప్పగించటం జరిగింది. వారు అప్పగించిన పనులను పూర్తిచేయటానికి సరిఅయిన ఆశక్తి చూపించనందున 8 తరగతి గదుల నిర్మాణం పూర్తికాలేదు. మిగిలిన పనిని పూర్తిచేయటానికి ప్రస్తుతం పి.ఎల్.సి.కార్యదర్శుల స్థానంలో ఇతర ఏజన్సీలను తగువిధంగా నామినేటుచేసి మిగిలిన పనులను పూర్తిచేయించవలసిందిగా సంబంధిత గ్రామపంచాయతీల సర్పంచులను కోరడం జరుగుతున్నది.

శ్రీమతి వై. సీతాదేవి:– అధ్యక్షా, మంత్రిగారు చెప్పిన సమాధానాన్ని బట్టి దాదాపు 5. సంవత్సరాలైనా స్కూల్ బిల్డింగ్స్ నిర్మాణాన్ని పూర్తిచేయలేదు. పి.ఎల్.సి. కార్యదర్శులకు అప్పగించిన ఈ పనులను పూర్తిచేయడానికి ఆసక్తి చూపించడంలేదన్నారు. అయితే అందుకు కారణం ఆపరేషన్ బ్లాక్ బోర్డు పథకం క్రింద స్కూల్ బిల్డింగ్స్ నిర్మాణానికి వారికి ఇచ్చే డబ్బు సరిపోవడంలేదన్న కారణంగా వారు వెనక్కిపోవడం జరుగుతోంది. కాబట్టి మండల పరిషత్‌నుంచిగానీ, జిల్లా పరిషత్‌నుంచిగానీ మ్యాచింగ్ గ్రాంట్ క్రింద కొంత డబ్బు ఇస్తారా? ఇక కాంట్రాక్టర్స్ ముందుకురాకపోవడం వల్ల చాలా బిల్డింగ్స్ ఇన్‌కంప్లీట్‌గా వున్నాయి, వాటిని ఎప్పుడు పూర్తిచేస్తారు? వాటిని పూర్తి చేయడానికి టైం లిమిట్ ఏమైనా పెడతారా అని అడుగుతున్నాను.

శ్రీ బి. దుర్గాప్రసాద రావు:– అధ్యక్షా, రూఫ్ లెవల్లో 5 బిల్డింగ్స్ ఉన్నాయి, అదే విధంగా లింటల్ లెవల్లో 3 బిల్డింగ్స్ ఉన్నాయి. ఆ గ్రామాల్లోని పి.ఎల్.సి. కార్యదర్శులు ఇంట్రెస్టు చూపలేదు కాని సాంక్షన్ చేసిన డబ్బులు భవనాల నిర్మాణానికి సరిపోతాయని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

శ్రీ కె. వెంకట్రావు (మల్లేశ్వరం):– అధ్యక్షా, మంత్రిగారి సమాధానంలో పి.ఎల్.సి. కార్యదర్శులు జాప్యం చేస్తున్నారన్నారు. ఒక నిర్దిష్టమైన టైం పెట్టి నిర్మాణపు పనులను పూర్తిచేయించాలి. ఎప్పటిలోగా వాటిని పూర్తి చేయిస్తారో, మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ బి. దుర్గాప్రసాద రావు:– అధ్యక్షా, మొట్టమొదట ఈ బిల్డింగ్స్‌కు రూ.76 వేల చొప్పున మంజూరు చేయడం జరిగింది. ఆ తరువాత రూ. 1 లక్షా 10 వేల చొప్పున మంజూరుచేయడం జరిగింది. కాబట్టి కలక్టరుగారు ఇ.ఇ. గారితో మాట్లాడడం కూడా జరిగింది. వీలైనంత త్వరలో, ఈ ఎకాడమిక్ ఇయర్‌లోపే కంపల్సరిగా బిల్డింగ్స్‌ను పూర్తిచేస్తామని తెలియజేస్తున్నాను.

శ్రీ కె. సుబ్బారాజు (విజయవాడ పడమర):– అధ్యక్షా, కృష్ణా జిల్లాలో 11 భవనాలకుగాను 3 భవనాలు పూర్తి అయ్యాయని చెప్పారు. రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలో నిధులులేని కారణంగానే భవనాల నిర్మాణం అసంపూర్తిగా వున్న విషయం వాస్తవమేనా? వాటి నిర్మాణానికి ఎం.ఎల్.ఏ.ల కానిస్టిట్యుయేన్సీ డెవలప్‌మెంట్ ఫండ్‌నుంచి ప్రొవిజన్ చూపిస్తుంటే అందుకు అంగీకరించని మాట వాస్తవమేనా?

Mr. Speaker:- With regard to Pedana Mandal?

శ్రీ వంకా సత్యనారాయణ (పెనుగొండ):- అధ్యక్షా, ఈ ప్రాబ్లం అన్ని నియోజక వర్గాలలోనూ ఉంది, మీ నియోజకవర్గంలో కూడా ఉంది....

శ్రీ బి. దుర్గాప్రసాదరావు:- అధ్యక్షా, గౌరవ సభ్యులు ఖచ్చితమైన విషయాన్ని నా దృష్టికి తెస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే సమస్య పరిష్కారమయ్యేట్లు చూస్తానని మనవిచేస్తున్నాను.

Sri Gade Venkat Reddy:- Sir, even though the question is relating to the Krishna district. the Black Board Operation scheme is existing in all the districts. As stated by the Minister, the original sanctioned amount was Rs.76,000 but was subsequently raised to Rs.1,10,000. In the coastal area, the soils are loose and even Rs.1,75,000 would not be sufficient. The buildings are in-complete stage. I request the Government to review the matter and set apart some funds for the in-complets buildings.

శ్రీ బి. దుర్గాప్రసాద రావు:- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని తప్పకుండా పరిశీలిస్తామని తెలియజేస్తున్నాను.

శ్రీ వంకా సత్యనారాయణ:- అధ్యక్షా, వీటిని పి.డబ్ల్యు.డి. వారు కట్టాలన్న కండిషన్ ఒకటి పెట్టారు. నా నియోజకవర్గంలో 13 స్కూల్స్ బిల్డింగ్స్ ఇన్‌కంప్లీట్‌గా ఉండి పోతే సి.డి.ఎఫ్. నుంచి డబ్బు మంజూరు చేసేందుకు ఒప్పుకోవడంలేదు. కాబట్టి సి.డి.ఎఫ్. నుంచి ఈ పర్పస్‌కు డబ్బు వాడేందుకు పర్మిషన్ ఇస్తారా? లేకుంటే ఈ విషయంలో స్టేట్‌వైడ్‌గా చాలా ఇబ్బందులు ఎదుర్కోవలసివస్తోంది.

శ్రీ బి. దుర్గాప్రసాద రావు:- అధ్యక్షా, ఈ విషయాన్ని తప్పకుండా పరిశీలించడం జరుగుతుంది.

మిస్టర్ స్పీకర్:- ఇన్‌కంప్లీట్ బిల్డింగ్స్ పూర్తిచేయండి.

శ్రీ బి. దుర్గాప్రసాద రావు:- ఇదివరలో 76 వేల చొప్పున మంజూరుచేస్తే ఇప్పుడు దానిని 1 లక్ష 10వేలకు పెంచడం జరిగింది. ఇందులో దుర్వినియోగం ఏమీ లేదు. నిర్మాణంలో జాప్యం జరిగింది....

మిస్టర్ స్పీకర్:– దుర్వినియోగం అని కాదు, ఆపరేషన్ బ్లాక్ బోర్డు పథకం క్రింద చేపట్టిన స్కూల్స్ బిల్డింగ్స్ నిర్మాణం ఇన్‌కంప్లీట్‌గా వుండిపోయింది. కాబట్టి వాటిని పూర్తి చేయడానికి ఎం.ఎల్.ఏ.ల నిధులనుంచి డబ్బు ఖర్చుపెట్టడానికి పర్మిషన్ ఇవ్వాలని అడుగుతున్నారు.

శ్రీ టి. దుర్గాప్రసాద రావు:– తప్పకుండా పర్మిషన్ ఇస్తాం అధ్యక్షా...

శ్రీ పి. నాగేశ్వరరావు:– అధ్యక్షా, రికరింగ్ ఎక్స్‌పెండిచర్ లేక వన్ టైం ఎక్స్‌పెండిచర్ వున్న పనులకు వేటికైనా సి.డి.ఎఫ్. నుంచి ఖర్చు పెట్టవచ్చు. అలాంటప్పుడు ఇంకా పరిశీలన ఏమిటి? అందుకు సర్క్యులర్ పంపితే ఇన్‌కంప్లీట్ బిల్డింగ్స్‌ను పూర్తిచేసే వీలుంటుంది కదా?

(జవాబు లేదు)

8.40 ఉ. శ్రీ గాదె వెంకటరెడ్డి:– అధ్యక్షా, అన్‌ఫినిష్డ్ స్కూల్ బిల్డింగ్స్‌కు రూల్స్ ప్రకారం నియోజక వర్గం డెవలప్‌మెంట్ ఫండ్స్ నుండి వాడుకోవచ్చు. దీనిని పరిశీలించే ప్రశ్న లేదు. రు. 25 లక్షలో, లేక 20 లక్షలో హౌసింగ్‌కు ఇచ్చి రు.3 లక్షలు ఆపరేషన్ బ్లాక్ బోర్డు పథకం క్రింద క్రొత్త స్కూల్స్‌కు ఇచ్చారు. క్రొత్త స్కూల్స్ వారు టేకప్ చేయవచ్చు కానీ రిపేర్స్‌కు వచ్చేసరికి ఇన్ కంప్లీట్ స్టేజ్‌లో వున్న బిల్డింగ్స్‌కు ఉపయోగించుకోవచ్చా అనే సమస్య వున్నది. దీనిలో స్పెసిఫిక్‌గా ఫలానా దానికి వాడుకోవచ్చు అనే క్లారిఫికేషన్ ఇవ్వండి. తరువాత ఎక్కడయితే బ్లాక్‌బోర్డ్ ఆపరేషన్ స్కూల్ బిల్డింగ్స్ అవసరం లేదో అది డిఫరెంట్ క్వశ్చన్ అనుకోండి. ఇది కూడా కన్సిడర్ చేయండి. వేరే మళ్లించే దానికి ప్రయత్నం చేయండి అని మటుకు మేము సూచన చేస్తున్నాము. అది కన్సిడర్ చేయవలసిందని అడుగుతున్నాను.

శ్రీ టి. దుర్గా ప్రసాదరావు:– ఈవిషయంలో ఎలాంటి సందేహం లేదు. ఆపరేషన్ బ్లాక్ పథకం క్రింద శాసన సభ్యుల నియోజకవర్గం అభివృద్ధి నిధుల నుంచి వీటిని పూర్తి చేసే దానికి ఆదేశాలు ఇవ్వడం జరుగుతుంది.

### ఐ.టి.డి.ఎ. చే మారేడుమిల్లి మండలంలో రోడ్డు పనులు

92–

*3012–(బి)– సర్వశ్రీ ఎస్. వెంకటేశ్వర రావు, (ఎల్లవరం కె. చిట్టినాయుడు, (పాడేరు), జె. వెంకట అప్పారావు (జగ్గంపేట):– గిరిజన సంక్షేమ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా;

(అ) రంపచోడవరంలోని సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ మారేడుమిల్లి మండలంలో ఉపాధి హామీ పథకం క్రింద రోడ్లపై వెచ్చించిన సొమ్ము ఎంత;

(ఆ) నియమ, నిబంధనలను ఉల్లంఘించి సదరు రోడ్డు పనులను నిర్వహించిన విషయం వాస్తవమేనా;

(ఇ) సదరు పనులలో సుమారు 25 లక్షల రూపాయలు దుర్వినియోగమైన విషయం కూడా వాస్తవమేనా?

గిరిజన సంక్షేమం మరియు వికలాంగుల సంక్షేమ శాఖమంత్రి శ్రీ జి. నగేశ్:- (అ) మారేడుమిల్లి మండలంలోని రోడ్డు పనులను ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టలేదు ఆ పనులను ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టడమయింది. మారేడుమిల్లి మండలంలో, ఉపాధి హామీ పథకం క్రింద రోడ్ల పనుల పై రూ. 33.12 లక్షల మొత్తాన్ని ఖర్చు చేయడమయింది.

(ఆ) లేదండి. ఉపాధి హామీ పథకం క్రింది మార్గదర్శక సూత్రాల ననుసరించి, ఈ పనులన్నింటిని నిర్వహించడమయింది.

(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఎస్. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, మారేడుమిల్లి మండలంలోని రోడ్డు పనులపై రు. 33.12 లక్షలు ఖర్చు పెట్టామని మంత్రిగారు చెప్పారు. ఇది ఏ.ఏ శాఖల ద్వారా ఎన్ని కిలోమీటర్ల రోడ్డు పని చేయించారు? అసలు జి.ఓ. 30 ప్రకారం ఉపాధి హామీ పథకం క్రింద పనులన్నీ కూడా స్థానికులతో చేయించాలని వుందా, లేదా? ఉపాధి హామీ పథకం క్రింద పని చేసే వాళ్ళకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి. మరి ఆ కార్డులు ఇచ్చారా లేక కార్డులు ఇవ్వకుండానే పని చేయించారా? ఉప్పర గోతుల గ్రామం దగ్గర కొండ కట్టింగ్‌లో, మెటల్, గ్రావెల్ ఇదంతా కూడా అక్కడిదే వేసి ఎం.బుక్‌లో ఎక్కడి నుంచో తీసుకువచ్చినట్లు రికార్డ్ చేశారు. దీని వలన సుమారు రు. 5 లక్షల నుంచి రు. 10 లక్షలు దుర్వినియోగం అయినట్లు వున్నది. రోడ్డు పనులు అన్నీ చేశారు కాబట్టి ఆ మొత్తం పనుల మీద విచారణ జరిపిస్తారా?

శ్రీ జి. నగేష్:- అధ్యక్షా, ఈ రు.33.12 లక్షల మొత్తానికి సంబంధించి దాదాపుగా నాలుగు డిఫరెంట్ ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీలలో పని చేయించాము. రు. 4 లక్షల 85 వేలకు సంబంధించిన పనులు మండల్ ప్రజా పరిషత్ ద్వారా, రు. 4 లక్షల 36 వేల పనులు పంచాయితీ రాజ్ ద్వారా చేయించడం అయింది. మిగతా రు. 24,11,000 పనులు గిరిజన సంక్షేమ శాఖ ద్వారా చేయడం అయింది. మొత్తం 32 కిలో మీటర్ల రోడ్డు. ఉపాధి హామీ పథకం గైడ్ లైన్స్ ప్రకారంగా ఆ పనులు చేయించడం జరిగింది. దానిలో నిధుల దుర్వినియోగం అనేది లేదని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

శ్రీ ఎస్. వెంకటేశ్వరరావు:- విచారణ జరిపించమని అడుగుతున్నాను.

శ్రీ జి. నగేష్:- అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగిన పర్టిక్యులర్ రోడ్డులో మాత్రం అవకతవకలు కాదు, ఆర్.అండ్.బి.డిపార్ట్మెంట్ వాళ్ళు ఈ రోడ్డు పని చేయడం జరిగింది. దానిలో కొద్ది ఆరోపణలు రావడం జరిగింది. ఆరోపణలు వచ్చిన వాటిని ఆర్.అండ్.బి. వాళ్ళ క్వాలిటీ కంట్రోల్ బోర్డు ద్వారా స్పెసిఫిక్‌గా ఆ పనులు జరిగాయా, లేదా అనేది వారు విచారించడం జరిగింది. అంతేగాకుండా ఇంజనీర్స్‌కు కూడా ఆ పనుల వెరిఫికేషన్ కొరకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

శ్రీ ఎస్. వెంకటేశ్వరరావు:- కొండ కటింగ్ దగ్గర మెటల్ గ్రావెల్ అక్కడిదే వేసి ఎక్కడి నుంచో తెచ్చినట్లు రికార్డు చేశారు.

మిస్టర్ స్పీకర్:- ఎలిగేషన్‌తో పిటీషన్ ఇవ్వండి, చూస్తారు.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ (డోర్నకల్):- అధ్యక్షా, మంత్రిగారు మాట్లాడుతూ ఈ ఈరోడ్డు మీద ఆర్.అండ్.బి. వాళ్ళు కొంత డబ్బు ఖర్చు పెట్టారు. వాళ్ళు కూడా దాని మీద విచారణ చేశారన్నారు. ఆర్.అండ్.బి. రోడ్డు మొత్తం ఉపాధి హామీ పథకం నిధుల నుండి షీటి మీద వెచ్చించవచ్చా? ఐ.టి.డి.ఎ. ద్వారా ఏజెన్సీ ప్రాంతాలలో వున్న గిరిజన ప్రాంతాలకు మాత్రం రోడ్డు వసతి కానీ, మంచి నీటి వసతి కానీ, మిగతా సహాయాలు జరుగుతున్నాయి కానీ మైదాన ప్రాంతాలలో వున్న గిరిజనులకు ఎలాంటి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లేవు. ఐ.టి.డి.ఎ. వాళ్ళు లేదా మిగతా పంచాయతీ రాజ్ వాళ్ళు నిధులు కేటాయించడం లేదు. మైదాన ప్రాంతాల వారికి ఐ.టి.డి.ఎ. ద్వారా ఈ రోడ్డు కొరకు నిధులు కేటాయిస్తారా?

మిస్టర్ స్పీకర్:- ఈ ప్రశ్న మారేడుమిల్లి మండలంకు సంబంధించినది. మైదాన ప్రాంతాల విషయం గురించి సెపరేట్ క్వశ్చన్ చేయండి.

శ్రీ జి. నగేష్:- అధ్యక్షా, గౌరవ సభ్యులు ఆర్.అండ్.బి. వాళ్ళు ఎంప్లాయ్‌మెంట్ గ్యారెంటీ స్కీము క్రింద చేయవచ్చా అని అడిగారు. నేను ముందే చెప్పినట్లు పంచాయతీ రాజ్, మండల ప్రజా పరిషత్, గిరిజన సంక్షేమ శాఖ ద్వారా ఈ పనులన్నీ ఆయా బీడ్స్ ద్వారా చేయించడం జరిగింది. వాళ్ళు ప్లెయిన్ ఏరియాలో పనులు చేపట్టమని చెప్పారు. మరి డిమాండ్స్ రాబోతున్నాయి. తప్పకుండా పరిశీలిస్తాము.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ (పెదకూరపాడు):- ప్రశ్న మారేడుమిల్లి మండలంకు సంబంధించినది అయినా కూడా ఎంప్లాయ్‌మెంట్ గ్యారెంటీ ప్రోగ్రామ్ అనేది కాంగ్రెస్ ప్రభుత్వం వున్నప్పుడు గ్రామీణాభివృద్ధి కోసం రాష్ట్రం మొత్తం స్టేట్ వైడ్‌గా తీసుకోవాలని పెట్టిన ప్రోగ్రామ్. గ్రామీణ ప్రాంతాలలో అన్ ఎంప్లాయిడ్ యూత్‌కు పని కల్పించాలని పెట్టిని స్కీమును ఈప్రభుత్వం అధికారంలోకి రాగానే స్కీము మొత్తాన్ని అబాలిష్ చేసింది. మరల దీనిని పునరుద్ధరించే ఆలోచన ప్రభుత్వానికి ఏమయినా వున్నదా?

శ్రీ డి. నగేష్:- అధ్యక్షా, ప్రత్యేకంగా మారేడుమిల్లి మండలంలోని రోడ్డు పనులను ఉపాధి హామీ పథకం క్రింద తీసుకోబడలేదు. ఇది కేవలం ఉపాధి హామీ పథకం క్రిందనే తీసుకోబడింది. ఈ మండలాన్ని ఉపాధి హామీ పథకం క్రింద గతంలో కూడా ఇంక్లూడ్ చేయలేదు.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- గవర్నమెంట్ పాలసీ అడిగాము.

మిస్టర్ స్పీకర్:- ఎంప్లాయ్‌మెంట్ గ్యారెంటీ స్కీము అబాలిష్ చేశారు. దానిని మరల పరిశీలిస్తారా అని అడుగుతున్నారు.

శ్రీ డి. నగేష్:- అధ్యక్షా, ఇది మా పరిధిలో లేకున్నా తప్పకుండా దానిని పరిశీలిస్తాము.

## యాండర్సన్ ఇండస్ట్రీస్‌కు వ్యవసాయ ఉత్పత్తుల సరఫరా

93-

*2624- సర్వశ్రీ పి. జనార్ధన్‌రెడ్డి (ఖైరతాబాద్) ఎం. కోదండరెడ్డి (ముషీరాబాద్), డి. నాగేందర్ (ఆసిఫ్‌నగర్) సి.కె. జయచంద్రారెడ్డి (చిత్తూరు), గాదె వెంకటరెడ్డి, ఎన్. నరసింహారెడ్డి (నల్గొండ) ఎన్. రాఘవరెడ్డి (నకిరేకల్), జె. రంగారెడ్డి (మిర్యాలగూడ) సిహెచ్. రాజిరెడ్డి, (జనగామ), ఎన్. రామమోహనరావు (మంగళగిరి):- సహకార శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) వ్యవసాయ ఉత్పత్తులను సేకరించి సరఫరా చేయుటకై ఎ.పి. కో - ఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్; "యాండర్సన్ ఇండస్ట్రీస్ ఇంటర్నేషనల్ లిమిటెడ్" తో ఒప్పందం కుదుర్చుకొన్నదా;

(ఆ) అయినచో, ఆ ఒప్పందపు షరుతులేవి?

సహకార శాఖ మంత్రి (శ్రీ సుద్దాలదేవయ్య):- (అ) లేదండి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార మార్కెటింగ్ సమాఖ్య లిమిటెడ్ వారు అండర్‌సన్ ఇండస్ట్రీస్ ఇంటర్ నేషనల్ లిమిటెడు వారికి వ్యవసాయ వస్తువులను సేకరించి, సరఫరా చేయడం కోసం వారితో అవగాహన ఒప్పందాన్ని మాత్రమే కుదుర్చుకొన్నది.

(ఆ) అవగాహన ఒప్పందం ప్రకారం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార మార్కెటింగ్ సమాఖ్య లిమిటెడు వారు అండర్‌సన్ ఇండస్ట్రీస్ ఇంటర్నేష ల్ లిమిటెడు వారి కోసం వ్యవసాయ వస్తువులను సేకరించి, వారికి దరిమిల విక్రయించడానికై రవాణాచేసి, నిల్వ చేస్తారు. ఈ రెండు పార్టీల మధ్య కుదిరే సముచిత కొనుగోలు ఒప్పందాల క్రింద ఈ కొనుగోళ్ళను చేయడం జరుగుతుంది. ఈ ఒప్పందంలో వస్తువుల పరిమాణాన్ని, రవాణా చేసుకోవడానికి సంబంధించిన గరిష్ఠ సమయాన్ని తెలియజేయాల్సి ఉంటుంది.

కొనుగోలు ఒప్పందంలో రవాణా చేసుకోవడానికి నిర్ణయించిన గరిష్ఠ కాలం లోపల పూర్తి ప్రైకం చెల్లింపు పై అండర్సన్ ఇండస్ట్రీస్ ఇంటర్నేషనల్ వస్తువులను రవాణా చేసుకోవాలి. అండర్సన్ ఇండస్ట్రీస్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ వారు కొనుగోలు ఒప్పందపు విలువలో 15 శాతానికి సమానమైన ప్రైకాన్ని ముందుగా చెల్లించి, వాస్తవ కొనుగోళ్ళు ప్రారంభం కావడానికి ముందు తిరిగి రాబట్టలేని విధంగా పై విలువలో 20 శాతానికి బ్యాంకు గ్యారంటీని సమకూరుస్తారు. పూర్తి ప్రైకం చెల్లింపు ఈ అండర్సన్ ఇండస్ట్రీస్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ వారు ఈ వస్తువులను రావాణా చేసుకునేంత వరకు, ఆంధ్రప్రదేశ్ సహకార మార్కెటింగు సమాఖ్య లిమిటెడు వారు వస్తువులను తమ నిర్వహణలో వుంచుకొని, వాటి స్వాధీనమును కలిగివుంటారు. అండర్సన్ ఇండస్ట్రీస్ ఇంటర్నేషనల్ లిమిటెడు వారు వస్తువులను నిర్ణీత సమయంలోపల రవాణా చేసుకోనట్లయితే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకారం సమాఖ్య లిమిటెడు ఇందుకు సంబంధించి ప్రైకాన్ని వసూలు తీసుకోడానికి ఈ వస్తువులను మార్కెట్లో విక్రయించవచ్చును. ఈ కారణంగా ఎదయినా నష్టం వచ్చినట్లయితే దానిని మార్జిను ప్రైకం నుండి, అండర్సన్ ఇండస్ట్రీస్ ఇంటర్నేషనల్ లిమిటెడు సమాకూర్చిన బ్యాంకు గ్యారంటీ నుండి మినహాయించుకోవడమవుతుంది. ఏడాదిలో సేకరించే వస్తువులలో కనీసం 60 శాతం వస్తువులను స్థిరంగా ఎగుమతి చేయడం జరుగుతుంది. ఇందువలన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకారం మార్కెటింగు సమాఖ్య లిమిటెడు వారు రాయితీ రేట్లకు ఎగుమతి సంబంధించిన ఆర్థిక సహాయాన్ని పొందడానికి వీలవుతుంది. అండర్సన్ ఇంటర్నేషనల్ లిమిటెడు వారు ఏడాదిలో కనీసం రూ.40 ( కోట్ల టర్నోవరును సాధించాల్సి ఉంటుంది. అలా చేయనట్లయితే, తగ్గుదలలో 1 శాతాన్ని కమిట్మెంటు చార్జీలుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహాకార మార్కెటింగు సమాఖ్య లిమిటెడుకు చెల్లించాల్సి ఉంటుంది.

అధ్యక్షా, అండర్సన్ కంపెనీ, మద్రాస్ వాటిలో మార్క్ఫెడ్ ఎం.ఒ.యు మాత్రం జరిగింది. కానీ అగ్రిమెంట్ మాత్రం జరగలేదు. అవగాహనతో వారు చెప్పిన విధంగా 15 శాతం ప్రైకాన్ని జమచేయలేదు. 20 శాతం ప్రైకాన్ని బ్యాంకు గ్యారెంటీ యివ్వనందున ఎలాంటి అగ్రిమెంటు జరగలేదు.

8.50 ఉ. శ్రీ ఎం. కోదండరెడ్డి:—అధ్యక్షా, గౌరవ మంత్రిగారు వ్రాత పూర్వకంగా ఒక సమానం మా ముందు వుంచారు. మరల ఇంకొక సమాధానంలో ఒప్పందం కాదు కేవలం అవగాహన అన్నారు. అవగాహనలో కూడా వాళ్ళు బ్యాంక్ గ్యారంటీ యివ్వనందున అది కూడా లేదని చెప్పారు. ఇందులో ఏది వాస్తవం? ఇక్కడ ఇచ్చిన లిఖిత పూర్వకమైన సమాచారం మీద అన్ని ఒప్పుకున్నారు. తరువాత కంపెనీకి, ప్రభుత్వానికి మధ్యన ఏ విధమైన అవగాహన వున్నదనేది చాలా వివరంగా చెప్పారు. మంత్రిగారి సమాధానంలో రెండు అభిప్రాయాలు వున్నాయి. అండర్సెన్ కంపెనీ మేనేజింగ్ డైరక్టర్ ఎవరు? ఆ కంపెనీ ఎక్కడ వున్నది? రాష్ట్ర సహకార మార్కెటింగ్ సమాఖ్య వారు, అండర్సన్ కంపెనీలో ఎన్ని కోట్ల రూపాయల మేరకు అవగాహన కుదుర్చుకున్నారు? ఆ వస్తువుల పట్టిక ఏమిటి? మేము ప్రశ్న వ్యవసాయ ఉత్పత్తుల మీద అడిగితే వ్యవసాయ వస్తువులకు సంబంధించి జవాబు ఇచ్చారు. వ్యవసాయ వస్తువులకు, ఉత్పత్తులకు తేడా వున్నది. సమాధానంలో వస్తువులు అన్నారు. వస్తువులు అంటే ఏమిటి? టేబుల్సా, కుర్చీలా, కూరగాయాలా, లేకపోతే పండ్లు; ఫలాలా ఏమిటో స్పష్టంగా చెప్పాలి. ఈ ఒప్పందమే చాలా అనుమానంగా

వున్నది. మాకు ఇచ్చిన సమాచారంలోనే చాలా లోపాలు వున్నాయి. ఒప్పందం చేసుకున్నారు. ఒక ప్రక్కన గ్యారెంటీలు అన్నారు. టైమ్ పెట్టుకున్నారు. ఈ కండిషన్స్ అన్నీ పెట్టుకుని మరల సమాధానం చెబుతూ, ఇదంతా ఏమీ లేదు, అంతా అయిపోయింది, అసలు ఒప్పందం లేదు, అవగాహన లేదని అంటున్నారు. ఇందులో ఏది వాస్తవం? వస్తువుల పట్టిక ఏమి?

శ్రీ సుద్దాల దేవయ్య:– అండర్సన్ కంపెనీ ఎం.డి. వెంకిరాజన్. ఇది మద్రాసులో వున్నది. 1–12–95న ఒప్పందం చేసుకున్నాము. మొక్కజొన్న పెసలు, అముదాలు, ఎండుమిరప, పసుపు, జీడిపప్పు, చింతపండు, రాజా న్గిగర్ సీడ్స్ మొదలగునవి వారికి సప్లయ్ చేయడం కోసం ఒప్పందం కుదుర్చుకున్నాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– ఒప్పందం చేసుకున్న దగ్గర నుంచి ఎంత సరకు వాళ్లకు ఇచ్చారు? ఎంత ఎగుమతి చేశారు? ఈ ఎగుమతి వ్యవహారాన్ని డైరెక్ట్‌గా మన సంస్థ లైసెన్స్ తీసుకుని చేస్తే ఏమయినా నష్టం జరుగుతుందా? ఎందుకు మధ్యన ఇంకో సంస్థ వుండవలసిన అవసరం వచ్చింది? ఒక శాతం ఇస్తామని వాళ్ళు చెప్పారు. ఇప్పటికి ఎంత ఇచ్చారు?

శ్రీ సుద్దాల దేవయ్య:– ఇంతవరకు వాళ్ళు ఒక రూపాయి కూడా మనకు చెల్లించలేదు. మనమే ఇతర దేశాలకు ఎగుమతి చేసే అనుభవం లేదు కాబట్టి ఈ కంపెనీ ద్వారా అనుభవం వస్తుందనే దృష్ట్యా వాళ్లను మధ్యలో పెట్టుకోడానికి, రిస్క్ లేకుండా ఒక్క రూపాయి కూడా మనకు నష్టం లేకుండా వుండే విధంగా ఈ కార్యక్రమాలు తీసుకోవడం జరిగింది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– రైతులు చేసే ఉత్పత్తులను మధ్యదళారీలు చాలా తక్కువ ధరలో తీసుకోవడం జరుగుతున్నది. ఎక్కువ రేటు ఇచ్చి విదేశాలకు ఎగుమతి చేసే పని చేయడంలో మనకు అనుభవం లేదు గనుక వారి ద్వారా అనుభవం వస్తుందంటే ఇప్పుడు అనుభవం రాలేదు, పైసా రాలేదు. బదలాం వచ్చే దానికి పనికి వచ్చింది తప్ప ఏమీ ఉపయోగం లేదు. ఇప్పటికయినా ఎందుకు ప్రయత్నం చేయకూడదు?

శ్రీ సుద్దాల దేవయ్య:– ఈ సంవత్సరం మార్క్‌ఫెడ్ ద్వారా సుమారు 66 క్వింటాళ్ల మామిడి పండ్లను ఇతర దేశాలకు ఎగుమతి చేశాము. దాని మీద క్వింటాల్‌కు రు.21 లాభంరావడం జరిగింది. రాబోయే రోజులలో కూడా వ్యవసాయం ఉత్పత్తులను మార్క్‌ఫెడ్ ద్వారా ఎగుమతి చేయడానికి ప్రయత్నం చేస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:– అధ్యక్షా, షాద్‌నగర్ గోడౌన్ నుంచి రు. 6 కోట్ల విలువ అయిన 1400 మెట్రిక్ టన్నుల జీడి పప్పు మాయం అయిన మాట వాస్తవం కాదా?

మిస్టర్ స్పీకర్:– ఇది వేరే క్వశ్చన్ రూపంలో రావాలి.

శ్రీ పి. నాగేశ్వరరావు:– ఇందులో భాగం సర్. వారికి తెలుసు. కేసు బుక్ చేశారా, లేదా?

శ్రీ సుద్దాల దేవయ్య:– వేరే రూపంలో ప్రశ్న వేస్తే జవాబు చెబుతాను. ఇది అండర్‌సన్ కంపెనీకి సంబంధించినది.

మిస్టర్ స్పీకర్:– జీడిపప్పు దీనికి సంబంధం లేదు.

శ్రీ పి. నాగేశ్వరరావు:– ఏ పప్పు అనేది కాదండి. జీడిపప్పు అని కూడా మంత్రిగారు చెప్పారు.

శ్రీ గాదె వెంకటరెడ్డి:– అధ్యక్షా, కేవలం ప్రభుత్వానికి, కంపెనీకి మధ్య మెమరాండం ఆఫ్ అండర్‌స్టాండింగ్ కుదిరిందన్నారు. కంపెనీ ద్వారా అముదాలు, పెసలు, జీడిపప్పు ఇంకా అనేకరకాలైన వస్తువులను వాళ్ళు కొనుగోలు చేసి వాళ్ళు కమీషన్ తీసుకొని మనకు ఫుల్ పేమెంట్ ఇవ్వడం అనేది మధ్య దళారీలకు లాభం చేయాలనే అభిప్రాయం తోటి జరుగుతున్న వ్యవహారంగా వున్నది. గోడౌన్‌లో వున్న జీడిపప్పు మాయం అయిందనే దానికి వేరే ప్రశ్న అడగవలసిన అవసరం లేదు. ఈ ట్రానాక్షన్‌లో దాదాపు కమీషన్‌కు సంబంధించినంత వరకు కూడా రు. 20 కోట్లు ఇన్వాల్వ్ అయింది. 11–12–95న జరిగిన ... ఒప్పందంలో రు. 20 కోట్లు చేతులు మారాయనేది నేను చెప్పేది కాదు. పత్రికలలో వచ్చింది. ఈ విషయం మీద సమగ్రమైన విచారణ జరిపించ వలసిన అవసరం వున్నది. సమగ్ర విచారణ జరిపించండి. లేదంటే అన్ని విషయాలు బయటకు రావాలంటే హౌస్ కమిటీని వేయండి. ఇందులో ఏదో పెద్ద ట్రాన్సాక్షన్ కనబడుతున్నది. ఈ ట్రాన్సాక్షన్ అంతా బయటకు లాగడానికి హౌస్ కమిటీని వేయండి. నిజానిజాలు బయటకు వస్తాయి. తెలుగుదేశం పార్టీ వారిది నీతి వంతమైన ప్రభుత్వం అని ఇన్ని రోజుల నుంచి చెబుతున్నారు కాబట్టి ఈ విషయాన్ని బయట పడాలంటే ఖచ్చితంగా హౌస్ కమిటీని వేసి వారి నిజాయితీకి నిరూపించుకోవలసిందిగా కోరుతున్నాను.

9.00 ఉ.

శ్రీ సుద్దాల దేవయ్య:– అధ్యక్షా, ఒప్పందం జరగలేదు. అవగాహన కుదిరింది. అగ్రిమెంట్‌కి ముందు 15 శాతం వారు మనకి చెల్లించాలి. బ్యాంకులో 20 శాతం గ్యారంటీ పెట్టాలి. ఆ తరువాతనే అగ్రిమెంట్ అవుతుంది. ఇంకా అగ్రిమెంట్ కాలేదు అయిన తరువాత సరుకు కొనుక్కోవాలంటే 2 శాతం సర్వీస్ ఛార్జీలు, గోడవున్, రవాణా చార్జీలు ఇచ్చిన తరువాతనే లిఫ్ట్ చెయ్యాలి. అగ్రిమెంట్ కంటే ముందే అవకతవకలు జరిగే అస్కారం లేదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి):– నా సజెషన్ ఏమంటే, రాష్ట్రంలో ఉన్నటువంటి సహకార సంస్థలన్నీ దాదాపు నష్టాలతో ఉన్నాయి. కొన్ని సంస్థలు బ్యాంకింగ్ రెగ్యులేషన్ యాక్ట్ సెక్షన్ (11) ప్రకారం...

మిస్టర్ స్పీకర్:– అది మార్క్‌ఫెడ్‌లో..

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అది కూడా వస్తుంది. ఆ సెక్షన్ ఆధారంగా నాబార్డ్ కూడా లోన్ ఇచ్చే పరిస్థితిలో లేదు. ఆస్తులు అమ్మి జీతభత్యాలు ఇచ్చే పరిస్థితి ఉంది. ఇది ప్రభుత్వం చేసే ఎక్స్‌పెరిమెంట్. ఎంతోమంది ఉద్యోగస్థులున్నారు. వారిని సక్రమంగా ఉపయోగించుకోలేకపోవడం వల్ల ఈ అనర్థం జరుగుతున్నది. మంత్రిగారు అగ్రిమెంట్ కాలేదన్నారు. అగ్రిమెంటుకు ముందు అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం పెట్టి అందరికీ ఆమోదయోగ్యం అయితేనే అగ్రిమెంట్ చెయ్యండి. లేకపోతే వద్దు. త్వరత్వరగా ఏ చర్యలు తీసుకున్నా అవినీతి ఆరోపణలు వచ్చేందుకు అవకాశం ఉంది. రాష్ట్రప్రభుత్వానికి నష్టం వచ్చే అవకాశం చాలా స్పష్టంగా ఉంది. ఢిల్లీలో యూరియా స్కామ్ ఉంది. ఏదీ లేకుండానే జరిగింది. చాలా జాగ్రత్త పడాల్సిన అవసరం ఉంది.

శ్రీ సుద్దాల దేవయ్య:– అధ్యక్షా, అగ్రిమెంట్ జరిగే ముందు అన్ని పార్టీల నాయకులతోనూ మాట్లాడిన తరువాతనే అగ్రిమెంట్ చేస్తాము.

శ్రీ ఎం. కోదండరెడ్డి:– అధ్యక్షా, మా ఉద్దేశం, ప్రభుత్వానికి కానీ ఆ సహకార సంస్థకు కానీ నష్టం రావద్దని. ఉద్దేశపూర్వకంగా మంత్రిగారు కొన్ని విషయాలు దాచిపెడుతున్నారు. ఈ కంపెనీతో కాకుండా మరొక కంపెనీతో అగ్రిమెంట్ చేసుకున్నారా?

మిస్టర్ స్పీకర్:– అది వేరు.

శ్రీ ఎం. కోదండరెడ్డి:– నాగేశ్వరరావుగారు చెప్పారు. షాద్‌నగర్‌లో గోడవున్‌లో రు.100 కోట్ల విలువ గల 1400 మెట్రిక్ టన్నుల జీడిపప్పు మాయం అయింది. నేను పత్రికలలో వచ్చిన వార్తల ఆధారంగా చెప్పడం లేదు. రుజువు ఉంది. చాలా బాధ్యతగా మాట్లాడుతున్నాను. మంత్రిగారు ఉద్దేశపూర్వకంగా దాచిపెడుతున్నారు. పలు ప్రశ్నలు వేసి మిమ్మల్ని విసిగించదలుచుకోలేదు. దీనిలో నిజానిజాలు బయటకు రావడానికి హౌస్ కమిటీ వెయ్యండి. నిజాలు బయటకు వస్తాయి. ప్రభుత్వం నష్టపోకుండా ఉంటుంది.

శ్రీ సుద్దాల దేవయ్య:– దాచిపెట్టే అవసరం లేదు. సభ దృష్టికి వారు తెచ్చిన విషయాన్ని మీ ముందు పెడతాను. నాకు సంబంధం లేని ప్రశ్న ఇది. సంబంధిత మంత్రిగారిని అడిగితే బాగుంటుంది. ఆ గోడవున్ మార్క్‌ఫెడ్‌ది.

శ్రీ ఎం. కోదండరెడ్డి:– అధ్యక్షా, మీరు సమాధానం చదవండి. లిఖితపూర్వకంగా ఇచ్చినది చూడండి. వారు ఇప్పుడు చెప్పింది చూడండి. సమాధానంలో ఒప్పుకుని శాసన సభకు వచ్చేసరికి మాట మారిస్తే ఎట్లా?

శ్రీ సుద్దాల దేవయ్య:– షాద్‌నగర్‌ది మాది కాదు.

శ్రీ ఎం.కోదండరెడ్డి:- అది ఒక కిలోమీటరు దూరంలో ఉండవచ్చు లేదా మరొకటి ఏదయినా కావచ్చు. క్షేమయినా అభ్యంతరమా? హౌవుస్ కమిటీ వేసి వాస్తవాలు బయటకు తేవడానికి ఎందుకు భయపడుతున్నారు?

శ్రీ సుద్దాలదేవయ్య:- ప్రశ్న షాద్‌నగర్ గోడవున్‌కి సంబంధించినది కాదు. అండర్‌సన్ కంపెనీతో ఒప్పందం చేసేటప్పుడు అన్ని పార్టీల నాయకులతో మాట్లాడి చెయ్యడం జరుగుతుంది.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- హౌవుస్ కమిటీకి మంత్రిగారు ఒప్పుకోవడం లేదు.

శ్రీ ఎం.కోదండరెడ్డి:- ఒకవేళ అది వాస్తవం కాకపోతే - ఒక పర్టిక్యులర్ క్వశ్చన్ వేశాము. ఒక పర్టిక్యులర్ కంపెనీతో అగ్రిమెంట్ అయినట్లు వస్తే, వారి జవాబులో చెప్పవలసింది లేదు, లేదు అంటే ఈ విషయంపై మాట్లాడేవారం కాదు. సమాధానం ఉంది. వాస్తవం ఉంది. వాస్తవాలు బయటకు తెస్తాము. చిన్న చిన్న విషయాలు మీద సభాసంఘం వేసిన సందర్భాలున్నాయి. ప్రభుత్వానికి ఇంత పెద్ద నష్టం జరుగుతుంటే ఎట్లా? మీరు మా రెస్క్యూకి రావాలి. వారికి చెప్పండి. రిటన్ ఆన్సర్‌లో ఇచ్చి, ఇక్కడ మాట మార్చడం మంచిది కాదు. అనుమానం ఉంది. హౌవుస్ కమిటీ వెయ్యండి.

శ్రీ సుద్దాలదేవయ్య:- అగ్రిమెంటుకి ముందు అన్ని పార్టీల నాయకులతో చర్చించి తరువాతే, వారు సంతృప్తి చెందితేనే అగ్రిమెంటు జరుగుతుంది.

శ్రీ సిహెచ్.రాజేశ్వరరావు:- అధ్యక్షా, ప్రశ్నకు మంత్రిగారి లిఖిత పూర్వక సమాధానం చదివిన తరువాత ఈ అగ్రిమెంట్ కుదిరించి కానీ వ్యాపారం మొదలు కాలేదనీ, ఫైనల్ సెటిల్‌మెంట్ కాలేదని తెలిసింది. ప్రతిపక్ష పార్టీల నాయకులను విశ్వాసంలోకి తీసుకున్న తరువాతనే ఫైనల్ చేస్తామన్నారు. షాద్‌నగర్‌లో రు.100 కోట్ల విలువ గల జీడిపప్పు మాయమయింది. వారి శాఖకు సంబంధించినది అవునో, కాదో తెలుసుకోవాలి. క్వశ్చన్ అవర్‌లో ఒక అలిగేషన్ వచ్చింది. దానిని తీసుకుని, ఎంక్వయిరీ చేసి, రెండు, మూడు రోజుల తరువాత వారి శాఖకు వస్తుందా, లేదా చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్:- సెపరేట్ క్వశ్చన్ వెయ్యండి.

శ్రీ సిహెచ్.రాజేశ్వరరావు:- అవసరం లేదు. ఇది చాలు. సమాచారం ఇవ్వవచ్చు.

Mr.Speaker:- But, he cannot give reply to the House.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- ఇది వరకు కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకులకి సంబంధించి హౌస్ కమిటీ వేశారు. డి.సి.ఎం.ఎస్ కి సంబంధించి వేస్తే, ఆ కమిటీకే ఇచ్చారు. ఇది కూడా రెఫర్ చేస్తే బాగుంటుంది. ఇప్పుడున్న కమిటీకే అప్పగించమని నేను మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ సుద్దాలదేవయ్య:- స్పెసిఫిక్‌గా అవకతవకలు జరిగితే ఆ రకంగానే చెయ్యవచ్చును. అండర్‌సన్ కంపెనీ విషయంలో అవగాహన మాత్రమే జరిగింది. అగ్రిమెంట్ జరగలేదు.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- ఈ అండర్‌సన్ కంపెనీ ఒకటే కాదు. దీనికి చాలా ఉన్నాయి వివిధ పేర్లతో.

శ్రీ సుద్దాలదేవయ్య:- అన్ని పార్టీల నాయకులతో మాట్లాడిన తరువాతే అగ్రిమెంటు జరుగుతుంది

(ఇంటరప్షన్స్)

శ్రీ గాదె వెంకటరెడ్డి:- అధ్యక్షా, మంత్రిగారు హౌవుస్‌కమిటీకి అప్పగించడానికి ఒప్పుకున్నారా?

మిస్టర్ స్పీకర్:- లేదు.

## శంకరగుప్తం మురుగుకాలువకు మరమ్మత్తులు

94-

*1264-సర్వ శ్రీ టి.యస్.ఎల్.నాయకర్ (సంపర), సతీష్‌పవార్ (నిజామాబాద్) పి సుబ్బారావు (ప్రతిపాడు), వి.నాగేశ్వరరావు (పిఠాపురం), బి.బాస్కర రమారావు (పెద్దపూరం) ఎస్ వెంకటేశ్వరరావు:- ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) తూర్పు గోదావరి జిల్లా, మల్కిపురం మండలంలోని శంకరగుప్తం మురుగుకాలవ'ను వెడల్పు చేసి మరమ్మత్తు చేయుటకు మంజూరు ఇచ్చిన విషయం వాస్తవమేనా;

(ఆ) సదరు మురుగుకాలువకు మరమ్మత్తులు చేయకుండా నిధులను వృదా చేసిన విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) సదరు మురుగుకాలువకు తిరిగి మరమ్మత్తులు చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నదా;

(ఈ) అయినచో; అందుకు సంబంధించిన వివరములేవి?

భారీ, మధ్య తరహా నీటి పారుదల శాఖమంత్రి (డాక్టర్ కోడెల శివప్రసాదరావు):– (అ) అవునండీ. తుఫాను అత్యవసర నిర్మాణ ప్రాజెక్టు క్రింద ఈ పనిని చేపట్టమైనది.

(ఆ) శంకర గుప్తం డ్రైన్‌కు మరమ్మతులను నిర్వహించే కాంట్రాక్టును విశాఖపట్నంలోని మెసర్స్ సెవన్ హిల్స్ కన్‌స్ట్రక్షన్స్‌కు అప్పగించడమయింది. ఈ పనులను చేపట్టినప్పుడు, ఈ డ్రైనుకు మరమ్మతులు చేయడం వల్ల కొబ్బరి చెట్లకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని అప్పటి శాసనసభ్యుడు. రైతులు అనేక అభ్యర్థనలు చేశారు. వారు సూచించిన ఇతర ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలించి, అవి చాలా వ్యయంతో కూడినవని కనుకొనడమయింది. ఈ పనులను రద్దు చేయవలసిందిగా అనేక అభ్యర్థనలు అందినందున; ఈ పథకాన్ని ఉపసంహరించుకోవడమయింది బ్యాంకు పూచీలను నగదు చేసుకోవడం ద్వారా చెల్లించిన మొబిలైజేషను అడ్వాన్సును తిరిగి రాబట్టు కోవడమయింది.

(ఇ) అట్టి ప్రతిపాదన ప్రస్తుతానికి ఏదీ లేదు.

(ఈ) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ టి. ఎస్. ఎల్. నాయకర్:– మల్కిపురం మండలంలో శంకర గుప్తం డ్రెయిన్ ఎంక్రోచ్ చేసి కొబ్బరి చెట్లు వేశారు. చాలా నారో డ్రెయిన్స్‌గా చేశారు. రైతులు ఆందోళన చేస్తున్నారు. అక్కడ డ్రెయిన్స్‌కి లోకల్ ఫిషర్‌మెన్ బ్యాంక్‌లకి తడకకట్టు కడతారు. మాజీ ఎం ఎల్. ఎ బంధువులు ఎంక్రోచ్ చేసి, కొబ్బరి చెట్లు వేసిన మాట వాస్తవమేనా?
9·10 | రెండవది ఎంక్రోచర్స్‌ను రిమూవ్ చేయాలి నిజంగా 40 లక్షల రూపాయలు వారి వల్ల
ఉ | యుటిలైజ్ చేయలేకపోయారు వారిని రిమూవ్‌చేసి తిరిగి శంకరగుప్తం డ్రెయిన్స్ రిపేర్ చేస్తారా?

డా. కోడెల శివప్రసాదరావు:– శంకర గుప్తం డ్రెయిన్స్ ప్రాంతంలో, ఎక్కువ భాగం కొబ్బరి తోటలు ఉన్నాయి వారి పొలాల్లో వరీ పొలాలు తక్కువగా వున్నాయి కొబ్బరి తోటలకు బ్రాకిష్ వాటర్, సెప్లైన్‌వాటర్ అవసరం అవుతుంది. కాబట్టి, కొంతవరకు సబ్‌మెర్జు ఉండాలని మొత్తం ఆ డ్రెయిన్ రెండు కి లీ మీటర్లు పొడవు వున్న దాంట్లో జీరో నుంచి 10 కి. మీ. పైన అయితే పెట్టుకుంటాము, మిగతా, 12 కి. మీ పైన అవసరం లేదని అక్కడ వున్న రైతులు, అక్కడి శాసనసభ్యులు కోరడం జరిగింది. రైతుల మధ్య వివాదం వుండడం వల్ల యీ పనులు క్యాన్సిల్ చేయడం జరిగింది. ఎంక్రోచర్స్‌ను తొలగించి కాల్వను పరిరకి స్వామని మీద్వారా గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను

శ్రీ టి. ఎస్. ఎల్. నాయకర్:– ప్రక్కన వున్న ఎం. ఎల్. ఏ. గారు రైతుల పోర్ధ్యలంతో స్టార్టు చేశారు 40 లక్షల రూ. లు వరల్డు బ్యాంకు నుండి ఏయిడ్ వచ్చింది– ఎందుకు వాడడం లేదు. ఆ డబ్బును వాడి ఆ ముంపును నివారిస్తారా? రైతులు ముంపు జరుగుతోందంటున్నారు.

డా కోడెల శివప్రసాదరావు:— అప్పుడు యీ శంకరగుప్తం డ్రెయిన్స్ పని బాగా చేయడం జరిగింది 52 లక్షలు రు ల ఎస్టిమేట్‌ను 71 లక లు రు లు చేసి కాంట్రాక్టు యివ్వడం జరిగింది పనులు మొదలు పెట్టేలోపల అక్కడ వున్న రైతులు, అక్కడి శాసనసభ్యులు అభ్యంతరం లేవనెత్తడం వల్ల పనులు జరగ లేదు ఎక్విప్‌మెంటు అక్కడికి తీసుకువచ్చినా కాంట్రాక్టుకు మానుకొనే పరిస్థితి వచ్చింది అభ్యంతరం వుండడం వల్ల ఆ పనిని క్యాన్సిల్ చేయడం జరిగింది డిపాజిట్‌ను కూడా రాబట్టుకోవడం జరిగింది. ఇంకా ఏదైనా సమస్య వుంటే, ఎంక్రోచర్స్ వుంటే రిమూవ్ చేయడం జరుగుతుంది. డ్రెయిన్సుకు రిపేర్‌చేయడానికి ప్రయత్నం చేస్తామని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

## చెఱకుపై కొనుగోలు పన్ను

95—

*1488— సర్వశ్రీ వంకా సత్యనారాయణ, కె. సుబ్బరాజు, కె. రామకృష్ణ (అనంతపూర్):— ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా;

(అ) చెఱకుపై కొనుగోలు పన్నును పెంచాలని ప్రభుత్వం యోచిస్తున్నదా;

(ఆ) అయినచో, టన్ను ఒక్కింటికి ఎంత మేరకు పెంచాలని యోచిస్తున్నారు;

(ఇ) ఆ పెంపువల్ల, ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఎంత ఆదాయాన్ని పొందే అవకాశమున్నది?

ముఖ్యమంత్రి గారి తరఫున పంచాయితీరాజ్ శాఖామంత్రి శ్రీ కె. విద్యాధరరావు:— (అ) లేదండి.

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

శ్రీ వంకా సత్యనారాయణ:— (అ) ప్రశ్నకు లేదండి (ఆ) ప్రశ్నకు ఉత్పన్నం కాదు. (ఇ) ప్రశ్నకు ఉత్పన్నం కాదు అని మినిష్టరుగారు తమ సమాధానంలో అంటున్నారు. మంత్రిగారు చాలా తెలివైనవారు. టన్నుకు 22 రూపాయలు మీ గవర్నమెంటులో పెంచారా లేదా అంటె, ప్రపోజల్ లేదంటున్నారు. వసూలు చేసిన డబ్బు ఎన్ని కోట్లు నిలువ వుంది? దానిని ఏరియా డెవలప్‌మెంటుకు ఖర్చుచేస్తున్నారా లేదా? ఇంకా వేరే హెడ్స్‌కు దానిని ట్రాన్స్‌ఫర్ చేశారా? ఆ వివరాలు చెపుతారా? డబ్బుఎంత నిలువ వున్నది? ఏ ఏ ఫ్యాక్టరీకి ఎంత వుంది? వసూలు చేసి ఏ ఏ ప్రొగ్రామ్స్ తీసుకున్నారు — అది వివరిస్తారా?

శ్రీ కె. విద్యాధరరావు:– తమరి ప్రశ్న ఒకసారి చూస్తే Whether the Government is contemplating to increase the purchase tax on sugar cane? ప్రభుత్వానికి ఆ ఆలోచన లేదు కాబట్టి లేదని చెప్పాను కాబట్టి, సోదరులు, గౌరవసభ్యుల యొక్క ఆలోచన గతంలో ఎంత వుంది, యిప్పుడు ఎంత వసూలు చేశారని అడుగుతున్నారు ఎంత పెంచారు అనే అభిప్రాయంలో మొదవమ్చు ఇదివరకు రు. 22 పర్ టన్నుకు పర్చేజ్ టాక్సు వసూలు చేసేవారము. 1994–95లో దానిని 90 రూపాయలకు పెంచడం జరిగింది. కాని, కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 21–5–96న 60 రూపాయలకు తగ్గించడం జరిగింది యీ పర్చేజ్ టాక్సు మింజుంలా 22 రూపాయలు చేసి వసూలు చేయడం జరిగేది, 60 రూపాయలలో 20 రూపాయలు రైతులకు ఇన్‌సెంటివ్‌గా ఇస్తున్నాము 40 రూపాయలు గవర్నమెంటుకు రెమిట్ చేయడం జరుగుతుంది. రు 5 షుగర్‌కేన్ సెస్సును రోడ్ల గురించి ఖర్చు చేయడం జరుగుతుంది. మింజుంలా వాటికి ఆదాయం గత సంవత్సరం 1995–96లో డిమాండు అయితే వున్నది మొత్తం కలక న్ కాలేదు మొత్తం కలక న్‌కాగానే ఆ డబ్బును రిలీజ్ చేయడం జరుగుతుంది. ఆ విధంగా కలక్టు చేయడం జరుగుతుంది వాటి క్రషింగ్ ఇంకా పూర్తి కాలేదు. మొత్తం కోపరేటివ్ సంస్థలు ద్వారా డిమాండు 10 కోట్ల 85 లక్షలు వున్నది; 27 లక్షల 11 వేల సేల్స్ టాక్సు ఖర్చు చేస్తున్నామని అంచానా, పబ్లిక్ అండర్‌టేకింగ్ నిజాంషుగర్ ఫ్యాక్టరీతో 15.49 లక లు అమ్మకం పన్ను ఖర్చు చేస్తే 6 కోట్ల 19 లక్షలు దాని ద్వారా డిమాండు రావలసి వున్నది ప్రైవేట్ రంగంలో ఎక్కువ మిల్స్ ఉన్నాయి – 46.43 లక లు అమ్మకపు పన్ను ఖర్చు చేయడం జరిగింది. 18 కోట్ల 57 లక్షలు వాటి ద్వారా వసూలు అయ్యేది వున్నది. ఇప్పటికే 9 కోట్ల 87 లక్షలు వసూలు అయింది.

శ్రీ సిహెచ్.విద్యాసాగరరావు:– అధ్యక్షా, మంత్రిగారు చెప్పినటువంటి సమాధానంలో, పర్చేజ్ టాక్సులో రు 5 సెస్సును రోడ్ల అభివృద్ధికొరకు వసూలు చేస్తున్నారన్నారు. అధ్యక్షా, అది రోడ్ల అభివృద్ధికోసం ఉపయోగించబడుతున్నదా? అని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను పర్చేజ్ టాక్సులో 5 రూపాయలు రోడ్ల కోసం – ఫ్యాక్టరీ జోన్‌తో వున్నవాటికోసం ఉపయోగించడం జరుగుతుందా లేదా? ఫ్యాక్టరీ జోన్‌లోనే ఖర్చు చేయాలని జీవో వున్న మాట వాస్తవమా? జీవో ఉన్నప్పటికీ, ఆ జీవోకు భిన్నంగా ఆ డబ్బును జనరల్ బడ్జెట్ పూల్‌తో కలసి దానిని షుగర్‌కేన్ ఫ్యాక్టరీ జోన్ కానటువంటి ఏరియాతో ఖర్చు చేస్తున్న మాట వాస్తవమా? దాదాపు 10 సంవత్సరాల నుంచి వసూలు చేస్తున్నారు. కమిట్‌మెంట్ వున్నది రోడ్ల కొరకు వసూలు చేసిన సెస్సును, డబ్బును ఆ సమస్య గురించి ఖర్చు చేయడానికి చర్యలు తీసుకోవాలి ఆ ఫ్యాక్టరీ జోన్‌లో డబ్బు ఖర్చు చేయడానికి చర్యలు తీసుకుంటారా?

శ్రీ కె విద్యాధరరావు:– గౌరవసభ్యులు చెప్పినట్లుగా షుగర్‌కేన్ సెస్సు వసూలు చేస్తున్నారు ఆ ఫ్యాక్టరీ జోన్‌తో రోడ్లను అభివృద్ధి పర్చడం కోసమే ఖర్చుపెట్టాలన్న నిబంధనలు ఉన్నమాట వాస్తవం గత ప్రభుత్వంలో కలక్టు చేయని మాట వాస్తవం యీ సంవత్సరం 1995–96లో ఇప్పటికే కోటి 59 లక్షలు విడుదల చేయడం జరిగింది. 2 కోట్ల

50 లక్షలు దాని నిమిత్తం వసూలు చేశారు అయితే, తప్పకుండా ప్రభుత్వం యీ సెస్సును షుగర్‌కేన్ జోన్‌తో రోడ్ల గురించి ఖర్చు చేయడానికి ప్రభుత్వం నిశ్చయించింది

శ్రీ సిహెచ్ విద్యాసాగరరావు:– ఫ్యాక్టరీ జోన్‌లో ఖర్చు చేస్తున్నారా?

శ్రీ కె. విద్యాధరరావు:– నేను చెప్పాను ఖర్చు చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటాము

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– నిజాం షుగర్ ఫ్యాక్టరీ ముత్యంరెడ్డి ఫ్యాక్టరీ, కరీంనగర్‌లో ఉన్నదానికి ఎంత ఖర్చు చేయబోతున్నారు

Mr Speaker:- You put a separate question

శ్రీ సిహెచ్ విద్యాసాగరరావు:– జీవో ఉందన్నారు జీవో ప్రకారంగా నిజామ్ షుగర్ ఫ్యాక్టరీ (ముత్యంరెడ్డి ఫ్యాక్టరీ) వుంది దాదాపు కోటి రూపాయలకు పైగా పర్చేజ్ టాక్సు వసూలు చేసి కనీసం నాలుగు అయిదు లక్షలు కూడా ఖర్చు చేయలేదు. ఇప్పుడు చెప్పిన జీవో మేరకు ఆ ఫ్యాక్టరీ జోన్‌తో ఖర్చు చేస్తున్నారా? షుగర్‌కేన్ లాగే ఎడ్లబండ్లు నడిచే పరిస్థితి లేదు. ఆ జోన్‌తో ఖర్చు చేస్తున్నారా లేదా? ఎంత ఖర్చు చేస్తున్నారు?

శ్రీ కె విద్యాధరరావు:– డిస్ క్వశ్చన్ పర్టేయిన్స్ టు పర్చేజ్ టాక్సు వారు ప్రత్యేకమైన ఫ్యాక్టరీ గురించి అడుగుతున్నారు ఆ ఫిగర్స్ నా దగ్గర లేవు తెప్పించి పంపిస్తాను భవిష్యత్తులో అవకతవకలు జరగకుండా షుగర్‌కేన్ సెస్సు ఖర్చుచేసి విధంగా చర్యలు తీసుకుంటాము స్థానిక సంస్థల్లో ఖర్చు చేసే వాటిలో అవకతవకలు జరిగితే చర్య తీసుకోవడం జరుగుతుంది

9:20 ఉ|| శ్రీ ఎం వెంకటేశ్వరరావు (డిచ్‌పల్లి):– అధ్యక్షా, పర్చేజ్ ట్యాక్స్ పెంచాలని నేను కోరుతున్నాను. వారంతా ఆవేదన చెందుతారేమో? స్ట్రెయిట్‌గా వచ్చే రెవెన్యూ ఈ రోజు రు.20 కోట్లు పోతోంది. సెంట్రల్ గవర్నమెంట్ ప్రొక్యూర్‌మెంట్ ద్వారా, సెంట్రల్ నుంచి ఎక్కువ ఫండ్స్ వచ్చేందుకు దీనిని 6 శాతం పెంచాలి. పెంచేది రైతుల మీద, ఫ్యాక్టరిమీద పడకుండా, మేనేజ్ చేసుకోవచ్చు. ఫ్యాక్టరీల వారు, రైతులు ఒప్పుకుంటారు. రాబోయే కాలంలో 2 లక్షల టన్నుల చెరుకు ఆడబోతున్నారు. ఆలోచిస్తారా?

శ్రీ కె. విద్యాధరరావు:– వారికి అనుభవం ఉంది. వారి సూచనను తప్పకుండా పరిశీలించి, తగు చర్య తీసుకొంటాము.

శ్రీ గాదె వెంకటరెడ్డి:– అధ్యక్షా, ప్రసన్నకుమార్‌రెడ్డిగారు రామారావుగారి నాయకత్వంలో మంత్రిగా ఈ అమెండ్‌మెంట్ ఇష్యూ చేశారు. రు.90/–కి పెంచాలని ఇష్యూ చేసి, బిల్లు అసెంబ్లీకి వస్తే, దానిని రు.60/–కి తగ్గించారు. పర్చేజ్ ట్యాక్స్ ఆల్‌రెడీ ఇంపోజ్ చేశారు. అది చెప్పకుండా మంత్రిగారు వారి సమాధానంలో 'నో, నో' అనడం బాగా లేదు. అవునా, కాదా?

శ్రీ కె. విద్యాధరరావు:– వెంకటరెడ్డిగారు లాయర్. క్వశ్చన్ చూడండి. చాలా క్లియర్‌గా ఉంది Whether the Government is contemplating to increase the purchase tax on sugar cane. You mean that I did not understand the question.

Sri Gade Venkat Reddy:- You are safeguarding the interests of the Government.

Sri K.Vidyadhar Rao:- If you have any doubt, I will answer it.

Sri Gade Venkat Reddy:- It has already been increased.

Mr. Speaker:- There is no proposal to increase.

శ్రీ డి. చినమల్లయ్య (ఇందుర్తి):– మంత్రిగారు వారి సమాధానంలో రు.10 కోట్ల 85 లక్షలు కోఆపరేటివ్ సెక్టార్ నుంచి రు.6 కోట్ల 19 లక్షలు గవర్నమెంట్‌కి సంబంధించిన వాటి నుంచి, రు.8 కోట్లు ప్రయివేటు రంగం నుంచి వసూలు కావాలని అన్నారు. మొత్తం రు.36 కోట్లు అని చెప్పారు. దానిలో వసూలు అయింది రు.9 కోట్లనీ ఇంకా రు.27 కోట్లు రావాలని చెప్పారు. ఈ మొత్తం ఎవరి నుంచి రావాలి? ప్రభుత్వం నుండా, ప్రయివేటు నుంచా? ఇందుకు తీసుకుంటున్న చర్యలేమిటి? ప్రభుత్వం రైతులకు రాయితీ ఇచ్చింది. ఎందుకు రావడం లేదు? విచారిస్తారా?

శ్రీ కె. విద్యాధరరావు:– అధ్యక్షా, ఇందాకే మనవి చేశాను. ఎప్పుడు షుగర్ రిలీజ్ అవుతుందో, పర్చేజ్ ట్యాక్స్ అప్పుడు కలెక్ట్ చేస్తాము. రిలీజ్ కాలేదు కనుక వసూలు కాలేదు. కోఆపరేటివ్ రంగం నుంచి రు.9 కోట్ల 49 లక్షలు 80 వేలు రావాలి. పబ్లిక్ అండర్‌టేకింగ్స్ – నిజాం షుగర్స్ వంటి వాటి నుంచి రు.5 కోట్ల 34 లక్షల 75 వేలు రావాలి. ప్రయివేటు రంగం నుంచి రు.11 కోట్ల 11 లక్షలు వసూలు కావాలి. దీనికి మూల కారణం గత సంవత్సరం కలెక్షన్స్. ఈ సంవత్సరం కలెక్షన్స్ మందకొడిగా

ఉన్నాయి. ఓవర్‌హెడ్స్ పెరుగుతున్నాయి. కోఆపరేటివ్ సంస్థలు నష్టాలలో నడుస్తున్నాయని ఈ సభలో చాలాసార్లు చర్చించాము. వసూళ్లు సక్రమంగా లేవు. అయినప్పటికీ కఠిన చర్యలు తీసుకుని వసూలు చేసే ప్రయత్నం చేస్తాము. ప్రయివేటు సంస్థలలో పర్సంటేజ్ ఆఫ్ రికవరీ ఎక్కువ. 84 శాతం ఉంది. ఈ సంవత్సరం పూర్తిగా వసూలు చెయ్యడం జరుగుతుంది.

శ్రీ కె. సుబ్బరాజు:- ప్రయివేటు ఫ్యాక్టరీల నుంచి రు.11 కోట్ల 11 లక్షలు రావాలన్నారు. ప్రయివేటు వారు సకాలంలో చెల్లించడం లేదు. రోడ్స్ రిపేర్స్, అభివృద్ధికి పెట్టిన డబ్బు డైవర్ట్ చేస్తున్నారు. దానిని నివారించడానికి చర్యలు తీసుకుంటారా?

మిస్టర్ స్పీకర్:- ఆల్‌రెడీ ఆన్సర్డ్.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- రు.22 వసూలు చేశారని చెప్పారు. అప్పుడు ఎంత వసూలయింది? 1995 తరువాత ఎంత వసూలయింది? ఎంత రోడ్స్‌కి కేటాయించారు. రు.60 చేసిన తరువాత బకాయిల గురించి చెప్పారు. దాని నుంచి ఎంత రోడ్స్‌కి పెట్టారు? వసూలయింది ఎంత, రోడ్స్‌కి పెట్టింది ఎంత?

శ్రీ సిహెచ్.విద్యాసాగరరావు:- పాయింట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్. పర్చేజ్ ట్యాక్స్‌లో 5 శాతం సంబంధిత షుగర్ ఫ్యాక్టరీలలో ప్రతి టన్నుకి వసూలు చేసి, ఆ ఫ్యాక్టరీ జోన్‌కి సంబంధించిన రోడ్స్ మరమ్మత్తుకు ఉపయోగించాలని జి.వో ఉందన్నారు. ఈ మొత్తం జనరల్ బడ్జెటులో పూల్ అవుతుంది. పర్చేజ్. ట్యాక్స్‌లో రోడ్ సెస్ ఎమౌంట్ ఆర్.అండ్.బి, పంచాయతీరాజ్, మునిసిపాలిటీలు పర్సంటేజీలవారీగా డబ్బు ఖర్చు చెయ్యాలని ఉంది. జనరల్ బడ్జెటులో పూల్ అయిన తరువాత దానిని వివిధ శాఖలకు కేటాయిస్తారు. మళ్లీ ఫ్యాక్టరీ జోన్స్‌కి ఎట్లా ఇస్తారు? బడ్జెటులో పూల్ అయిన తరువాత ఎట్లా కనుక జి.వో రద్దు చెయ్యాలి. మరొక ఎన్‌ఫోర్స్‌మెంట్ చెయ్యాలి. రామారావుగారు ఉండగా ఎన్ని సార్లో సంబంధిత అధికారులకు - ఆర్.అండ్.బి. మునిసిపల్, పంచాయతీరాజ్ వారికి ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చినా అమలు కాలేదు. ఆ డబ్బు ఆయా ఫ్యాక్టరీలకే ఇస్తే ఆ జోన్స్‌లో ఖర్చు చేసే అవకాశం ఉంటుంది. దానికి చట్టం తెస్తారా? మెమో తెస్తారా చూడండి. 13 సంవత్సరాల నుంచీ అర్థం కావడం లేదు. సంబంధిత అధికారులకు అర్థం కాలేదు. నాకు కొన్ని సార్లు కంగ్రాట్యులేషన్ చెప్పారు. అయిపోతోందన్నారు. కానీ కాలేదు. ఆల్ ప్రిన్సిపల్ సెక్రెటరీస్‌ని సమావేశపరచి నిర్ణయించండి. ఇప్పుడున్న జి.వొకు భిన్నంగా జరుగుతోంది.

శ్రీ కె. విద్యాధరరావు:- రాఘవరెడ్డిగారు అడిగారు. రు. 22 చొప్పున కలెక్టు చేసినప్పుడు రు.20 కోట్ల 43 లక్షలు వసూలు చెయ్యడం జరిగింది. దానిలో రోడ్స్‌కి 1993-94లో రు.4 కోట్ల 78 లక్షల 54 వేలు ఎలాట్ చేశాము. 1994-95లో రు.2 కోట్ల 76 లక్షలు రోడ్స్‌కి ఇచ్చాము. 1995-96లో రు.2 కోట్ల 50 లక్షలు రోడ్స్‌కి ఇచ్చాము. మొదటి సంవత్సరం 1993-94లో రు.1 కోటి 47 లక్షలు రిలీజ్ చేశాము.

1994-95లో రు.1 కోటి 45 లక్షలు రిలీజ్ చేశాము. 1995-96లో రు.1 కోటి 59 లక్షలు రిలీజ్ చేశాము. ఇంతకుముందే మనవి చేశాను. దాదాపు రు.20 కోట్ల బకాయిలు ఉన్నాయి. ఈ షుగర్‌సెస్‌లో రోడ్స్‌కి కేటాయించడం జరుగుతుంది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత బకాయిలు ఉన్నాయనే ఉద్దేశంతో పంచాయతీరాజ్ ఆర్.అండ్.బి. వంద శాతం ఎన్‌హాన్స్ చేశాము. లాస్ట్ ఇయర్ రు.100 కోట్లు కేటాయించి దాదాపు రు.86 కోట్లు పంచాయతీరాజ్‌కి ఖర్చు చేశాము. ఈ సంవత్సరం రు.150 కోట్లు ఖర్చు చేస్తాము. నాబార్డ్ ద్వారా రు.24 కోట్లు పంచాయతీరాజ్ రోడ్స్‌కి ఇచ్చే ప్రయత్నం చేస్తున్నాము. విద్యాసాగరరావుగారు అడిగారు. ఈ సెస్ ఏదయితే ఉందో పంచాయతీరాజ్‌కి 55 శాతం ఆర్.అండ్.బి.కి 35 శాతం మునిసిపల్‌కి 10 శాతంగా ఉంది. రోడ్స్‌కి ఖర్చు కావడం లేదు. జి.వొ అమెండ్ చెయ్యాలని అన్నారు. నేను ఇంతకు ముందే తమరి ద్వారా గౌరవసభ్యులకు
9.30 మనవి చేశాను బ్యాక్‌లాగ్ ఉంది. ఏదయితే డబ్బులు విడుదల చేశారో, వాటిని
ఉ. మున్సిపల్ రోడ్లకే ఖర్చు పెట్టడం జరిగింది. బ్యాక్‌లాగ్ ఉండటం వల్ల అనుకొన్న ప్రకారంగా అన్ని ప్రాంతాల్లో ఖర్చు పెట్టకపోయి ఉండవచ్చు. అయితే విద్యాసాగరరావుగారు చెప్పిన దానిని పరిశీలన చేసి, అవసరమయితే మరొకసారి పునరాలోచించి, జి.వో.ను సరళీకృతం చేసి, ఫ్యాక్టరీ జోన్‌లోనే సెస్ నిధులు రోడ్ల నిర్మాణం కోసం ఖర్చు పెట్టేందుకు ప్రయత్నిస్తాం.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- సార్....

Mr.Speaker:- It is already 9.30 now.

శ్రీ సిహెచ్.విద్యాసాగరరావు:- సార్, ఈ సమస్య గురించి గతంలో కాల్ అటెన్షన్ క్రింద, షార్ట్ నోటీసు క్వశ్చన్ క్రింద చర్చించడం జరిగింది. అప్పటి మంత్రి మహమ్మద్ జానీ మీద బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజ్ కూడ మూవ్ చేయడం జరిగింది. ఈ సమస్య అసెంబ్లీలోనే పరిష్కారం కాకపోతే, ఇక పరిష్కారం అయ్యే సూచనలు లేవు. వసూలు చేసిన సెస్ మొత్తాల్ని ఆర్.అండ్.బి. పంచాయితీరాజ్ డిపార్టుమెంట్స్‌లోని డిమాండ్స్ క్రింద చేర్చిన తరువాత ఆ డబ్బును మళ్లీ మంత్రిగారు వాపసు తీసుకోవాలి. కాని ఆ విధంగా జరగడం లేదు. ఫ్యాక్టరీ జోన్ రూరల్ ఏరియాలో ఉంటే, సెస్ డబ్బుల్ని ఆ గ్రామ రోడ్లు వేయడం కోసం కాకుండా, అర్బన్ ఏరియాల్లో ఖర్చు పెడుతున్నారు. కాబట్టి ఇటువంటి ఇబ్బందుల్ని తొలగించడానికి మీరు జీ.వొ.ను మారుస్తారా, లేక ఒక చట్టాన్ని తెస్తారా ఆలోచించి, చర్యలు తీసుకోకపోతే ఈ సమస్య పరిష్కారం కాదు. ఎన్నో సందర్భాల్లో సమావేశాలు జరిగాయి, ఎన్నో ప్రభుత్వాలు మారిపోయాయి కాని ఇప్పటికీ, ఫ్యాక్టరీ జోన్ ఏరియకు అన్యాయం జరుగుతూనే ఉంది. ఈ అన్యాయాన్ని తొలగించేందుకు, సమస్యను అధిగమించేందుకు చూట్టాన్ని చేసే ఆలోచన చేయాలని మీ ద్వారా ప్రభుత్వానికి సూచిస్తున్నాను.

Sri K. Vidyadhar Rao:- I have very categorically told him. నేను ఇందులో ఏది దాయలేదు. 20 కోట్ల రూ.లు బకాయిలు ఉన్నాయిని చెప్పాను.

దాని వల్ల మొత్తం డబ్బు ఖర్చు పెట్టే పరిస్థితి రాలేదు. వారు చెప్పింది అర్థం అయింది. ఆర్.అండ్.బి. పంచాయితీరాజ్ డిపార్టుమెంట్లకు చెందిన డిమాండ్స్ క్రింద జమ చేయబడినప్పుడు నేను తెప్పించుకొంటాను.

శ్రీ ఎన్.రాఘవరెడ్డి:- ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయండి. అధికారులందరు ఉంటే సమస్య పరిష్కారమవుతుంది......

శ్రీ కె. విద్యాధరరావు:- నన్ను చెప్పనీయండి. నేను అదే మనవి చేస్తున్నాను. వారు చెప్పినట్లుగా The point is well taken. We will reconsider. అని స్పష్టంగా చెప్పాను తమరి ద్వారా గౌరవసభ్యులకు. తప్పకుండా సమావేశం ఏర్పాటు చేసి, అవసరమయితే విద్యాసాగరరావుగారిని, రాఘవరెడ్డిగారిని పిలిపించి చర్చించి నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది.

**నార్కెట్‌పల్లి - గుంటూరు రోడ్డును జాతీయ రహదారిగా మార్పు చేయుట**

96-

*2615- సర్వశ్రీ ఎన్.నరసింహారెడ్డి, ఎన్.రాఘవరెడ్డి, శ్రీమతి పి. భారతి (సత్తెనపల్లి) శ్రీ జె. రంగారెడ్డి:- ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా;

(అ) నార్కెట్‌పల్లి - గుంటూరుల మధ్య గల రోడ్డును జాతీయ రహదారిగా మార్పు చేయుటకు ప్రతిపాదన ఏదైనా ఉన్నదా;

(ఆ) సదరు మార్గంలో ఉన్న నల్గొండ, మిర్యాలగూడ పట్టణాలకు బైపాస్ రోడ్లను వేయుటకు ప్రతిపాదన ఏదైనా ఉన్నదా;

(ఇ) అయినచో, దానికయ్యే అంచనా వ్యయమెంత?

ముఖ్యమంత్రి తరపున అటవీ, పర్యావరణ శాఖ మంత్రి (డా" ఎన్.జనార్ధన్‌రెడ్డి:- (అ) లేదండి.

(ఆ)(ఇ) ఈ ప్రశ్నలకు తావులేదు.

శ్రీ ఎన్.నరసింహారెడ్డి:- అధ్యక్షా, నార్కెట్‌పల్లి నుండి గుంటూరు వరకు ఎక్స్‌ప్రెస్ రోడ్డు నిర్మాణం కోసం ఈ మధ్యనే అధికారులు సర్వే చేశారు. దానికి ప్రపంచ బ్యాంక్ నిధులు ఉపయోగిస్తారని కూడా చెప్పారు. అందులో భాగంగానే బైపాస్ రోడ్డు నిర్మాణానికి కూడ సర్వే చేయడం జరిగింది. సర్వే వివరాలేమిటి? డబ్బు ఎంత ఖర్చు అవుతుంది? ఎంత కాలంలో పూర్తి చేస్తారు?

డా. ఎన్. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, ప్రభుత్వానికి ఇంకా సర్వే వివరాలు అందలేదు. మాకు ఇంకా నార్కెట్‌పల్లి–గుంటూరు–ఎక్స్‌ప్రెస్ రోడ్డు గురించి ప్రపోజల్స్ పంపలేదు.

మిస్టర్ స్పీకర్:– క్వశ్చన్ నెంబర్ 3114..

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– సార్, ఇది చాల ముఖ్యమైన ప్రశ్న సార్...

మిస్టర్ స్పీకర్:– డిమాండ్స్ వచ్చినపుడు డిస్కస్ చేయండి.

## రక్షిత అడవుల (రిజర్వు ఫారెస్టులు)లో మొక్కలను నాటుట

97–

*3114– సర్వశ్రీ జి. విజయరామరావు (గజ్వేల్) ఎన్. అంజనేయులు (ఎల్లారెడ్డి):– అటవీ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలోని రక్షిత అడవులలో (రిజర్వు ఫారెస్టులు) 70% విస్తీర్ణంలో ఇటీవల మొక్కల పెంపకాన్ని చేపట్టినారా;

(ఆ) అయినచో, నాటిన మొక్కలెన్ని ప్రత్యామ్నాయంగా నాటిన మొక్కలెన్ని?

డా. ఎన్. జనార్ధనరెడ్డి:– (అ) అవునండీ. రిజర్వు అటవీ ప్రాంతంలో వివిధ పథకాల క్రింద1996–97లో 69,032 హెక్టార్ల విస్తీర్ణంలో మాత్రమే మొక్కలను పెంచడం జరిగింది. ఈ విస్తీర్ణం రాష్ట్రంలోని మొత్తం అటవీ విస్తీర్ణంలో సుమారుగా 1 శాతం మేరకేవుంది.

(ఆ) 1996–97లో 184.881 లక్షల మొక్కలను నాటడం జరిగింది. పాడైన మొక్కలను తొలగించి, వాటి స్థానే 21.225 లక్షల మొక్కలను నాటడం జరిగింది.

డాక్టర్ జి. విజయరామారావు:– స్పీకర్ సార్, గత సంవత్సరంలో 184.881 లక్షల మొక్కల్ని 69,832 హెక్టార్లలో నాటడం జరిగింది. ఈ రోజు జిల్లాల్లో లక్షలాది ఎకరాల రిజర్వుడ్ ఫారెస్టు ఏరియా ఖాళీగా ఉంది. అడవులు లేకుండా, చిన్న చిన్న తుప్పలతో మనకు కనిపిస్తూ ఉన్నది. ముఖ్యంగా హైదరాబాద్ నగరం చుట్టుప్రక్కల ప్రాంతాలైన మేడ్చేల్, షామీర్‌పేట, కుత్బుల్లాపూర్, ఘట్‌కేసర్ మండల ప్రాంతాల్లో చాల రిజర్వుడ్ ఫారెస్టు ఏరియా ఖాళీగా ఉంది. ఇప్పుడు ఈ 10 సంవత్సరాల నుండి మనం మొక్కలు నాటడం మొదలుపెట్టాం. అయితే ఇంకా రాష్ట్రంలో ఎన్ని హెక్టార్ల భూమిలో మొక్కలు నాటకుండా, రిజర్వుడ్ ఫారెస్టు ఖాళీగా ఉంది దయచేసి మంత్రిగారు సమాధానం చెప్పాలి. హైదరాబాద్ చుట్టుప్రక్కల ప్రాంతాల్లో పెద్ద మొత్తంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టే అవకాశం ఉందా?

డా. ఎన్.జనార్ధనరెడ్డి:– అధ్యక్షా, దాదాపు 63 లక్షల హెక్టార్లలో ఫారెస్టు ఉంది. దాంట్లో 25 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో మాత్రమే దట్టమైన ఫారెస్టు ఉంది. 38 లక్షల హెక్టార్లు విస్తర్ణంలో చిన్న, చిన్న అడవులున్నాయి. అయితే ఇటీవలే జనవరి నెల నుండి జాయింట్ ఫారెస్టు మేనేజ్‌మెంట్ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రిగారు స్టార్టు చేశారు. ఆ కార్యక్రమం క్రింద 14 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగింది. గౌరవసభ్యులు చెప్పినట్లుగా, ఏ యే ప్రాంతాల్లో మొక్కలు నాటించలేదో, అక్కడ నాటించడానికి చర్యలు తీసుకొంటాం.

## ఏజేన్సీ ప్రాంతాలలో గిరిజనులకు మైనింగ్ లీజులు

98–

*2547– సర్వశ్రీ ఎన్. జయరాజు నాగూరు కె.చిట్టినాయుడు:– గిరిజన సంక్షేమశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా;

(అ) రాష్ట్రంలోని ఏజన్సీ మరియు గిరిజన ప్రాంతాలలో గ్రానైట్, ఇతర ఖనిజాల మైనింగ్ లీజులలో గిరిజనులకు ప్రాధాన్యత ఇస్తున్నారా;

(ఆ) అయినచో, ఏ ఏ ప్రాంతాలలో గిరిజనులకు ప్రాధాన్యత ఇచ్చారు;

(ఇ) అటి గిరిజనులకు ఆర్థిక సహాయాన్ని కూడా అందజేశారా; అయినచో, గత మూడు సంవత్సరాల కాలంలో అందజేసిన ఆర్థిక సహాయ పరిమాణమెంత?

గిరిజన సంక్షేమ శాఖామంత్రి శ్రీ జి.నగేష్:– (అ) అవునండి. 1957, గనులు, ఖనిజాలు క్రమబద్ధీకరణ, అభివృద్ధి చట్టంలోని (1) (5) విభాగం ప్రకారం 7–8–1991 తేదిగల పరిశ్రమలు, వాణిజ్య శాఖ, ఎం.ఎస్.నెం.264 జి.ఓ.గా జారీచేసిన ప్రకటన మేరకు ఆంధ్రప్రదేశ్ షెడ్యూలు ప్రాంతాలలోని గిరిజనులు లేదా గిరిజన సహకార సంఘాలు లేదా ఏదైనా రాష్ట్రం లేదా కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలకు మాత్రమే త్రవ్వకం కౌళ్లను మంజూరు చేయాలి.

(ఆ) షెడ్యూలు తెగవారు షెడ్యూల్డు ప్రాంతాలలోని ఏవైనా ఖనిజాలకోసం ధరఖాస్తు చేసుకుని కౌలు పొందేందుకు హక్కు కలిగి వుంటారు.

(ఇ) షెడ్యూల్డు తెగలకు చెందిన దరఖాస్తుదారులెవరూ ఆర్థిక సహాయంకొసం సంప్రదించనందున ఆర్థిక సహాయాన్ని అందించడం జరుగలేదు.

శ్రీ జి. దేముడు (చింతపల్లి):– అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెబుతూ, 1957, గనులు, ఖనిజాలు (క్రమబద్ధీకరణ, అభివృద్ధి) చట్టంలోని 11 (5) విభాగం ప్రకారం, 7–8–91వ తేదీ గల పరిశ్రమలు, వాణిజ్య శాఖ, ఎం.ఎస్.నెం.264 జి.వో.లో

జారీ చేసిన ప్రకటన మేరకు ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డు ప్రాంతాలలోని గిరిజనులు లేదా గిరిజన సహకార సంఘాలు లేదా ఏదైనా రాష్ట్ర లేదా కేంద్రప్రభుత్వ రంగ సంస్థలకు మాత్రమే త్రవ్వకం కొళ్ళకు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ఈ సందర్భంగా నేను మంత్రిగారిని ఒక ప్రశ్న అడుగుతున్నాను. ఈ సభలోని సభ్యులందరికీ తెలుసు. అరకు వ్యాలీ చుట్టు ప్రక్కల బిర్లా కంపెనీ వారు త్రవ్వకాలు చేస్తూ ఆ ఏరియాను అంతా పాడుచేస్తున్నారు. ఈ విషయమై అనేక స్వచ్ఛంద సంస్థలు, గిరిజనులందరూ కూడా గోల పెట్టి, ధర్నాలు చేశారు. అయినా త్రవ్వకాల్ని ఆపలేదు. బిర్లా కంపెనీ వారు గిరిజనులా? కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలకు చెందిన సంస్థనా అది. దీనికి మంత్రిగారు సమాధానం చెప్పవలసిందిగా తమరి ద్వారా కోరుతున్నాను. రెండవది, గిరిజన ప్రాంతాల్లో ఉండే మైన్స్ త్రవ్వకోవడానికి గిరిజనేతరులకు హక్కు కల్పిస్తూ జీ.వో. ఏదైనా ఉంటే దయచేసి ఆ వివరాలు తెలియచేయగలరా?

9.40 ఉ. | శ్రీ జి. నాగేష్:- విశాఖజిల్లాలో 1984 నవంబరు 17న జిఓ 505 ద్వారా ఎం.ఎల్.లక్ష్మినారాయణకు నిమ్మలపాడు గ్రామం అనంతగిరిలో మైకా, క్వార్ట్జ స్లేట్సు మరియు యితరమైన వాటికి దాదాపుగా 21.56 ఎకరాలు 20 సంవత్సరాలకు లీజుకు యివ్వడం జరిగింది. అదే కాకుండా 24-1-86న కూడా అదే వ్యక్తికి దాదాపు 37.89 హెక్టార్లలో మైనింగ్ కోసం లీజుకు యివ్వడం జరిగింది. తేది. 7-8-91 తరువాత ఎవరికీ కూడా గిరిజనప్రాంతాలలో లీజుకు యివ్వడానికి లేదని మనవి చేస్తున్నాను.

శ్రీ జి. దేముడు అధ్యక్షా, ఈ ప్రశ్నను వాయిదా వేయండి.

Mr.Speaker:- If you want I will get it postponed.

Q.No.99 (2363) It is postponed at the request the Minister.

## ఎర్రవాగు ప్రాజెక్టు

100-

*1050- శ్రీ వి.పురుషోత్తమరావు (సిర్పూర్):- పెద్దతరహా, మధ్యతరహా నీటిపారుదల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా;

(అ) ఆదిలాబాదు జిల్లాలోని ఎర్రవాగు ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చినదా;

(ఆ) అయినచో, ఆ ప్రాజెక్టు అంచనా వ్యయమెంత; ప్రతిపాదిత ఆయకట్టు విస్తీర్ణమెంత

మధ్యతరహా నీటిపారుదలశాఖమంత్రి డా॥ కోడెల శివప్రసాద్‌రావు:- (అ) లేదండి.

(ఆ) 11,000 ఎకరాల ప్రతిపాదిత ఆయకట్టుకు, (1995-96 ఎస్.ఎస్.ఆర్ ప్రకారం) ప్రాజెక్టు అంచనావ్యయం రూ.1440.287 లక్షలు. ఈ పథకం పరిశీలనలో ఉంది.

శ్రీ పి. పురుషోత్తమరావు:- అధ్యక్షా, మంత్రిగారు మొదటి ప్రశ్నకు సమాధానం 'లేదండి' అన్నారు. మారుమూల ప్రాంతమైన ఆదిలాబాదు జిల్లాలో 14 శాతమే నీటి సాగుకు ఉపయోగపడే పరిస్థితులలో మా నియోజకవర్గంలో దయగాం మండలం కల్వాడ గ్రామంలో ఎర్రవాగు నిర్మాణం కోసం 1980 నుంచి సర్వేలు చేసి, ఎస్టిమేట్సు చేసి కేంద్రప్రభుత్వంలోని సి.డబ్ల్యు.సి. కి పంపించడం జరిగింది. ఇప్పటివరకూ కేంద్రప్రభుత్వం క్లియరెన్సు యివ్వలేదు. ఎస్టిమేట్సు కూడా శాంక్షను కాలేదు. దీనిని గురించి మారుమూల ప్రాంతాలైన తెలంగాణాలో సాగునీరు లేక రైతులు ఆందోళన చెందుతున్నారు. భూములు నిస్సారంగా తయారవుతున్నాయి. కేంద్రప్రభుత్వానికి పంపేరా? పంపితే వాపసు వచ్చిన మాట వాస్తవమా? వారు కోరిన ప్రశ్నలకు రాష్ట్రప్రభుత్వం జవాబు యిచ్చిందా? రూ.1440.287 లక్షల వ్యయంతో ఈ ప్రాజెక్టు నిర్మాణం ఎప్పుడు చేపడతారు?

డా॥ కోడెల శివప్రసాదరావు:- ఈ ఎర్రవాగు ప్రాజెక్టు గురించి డిసెంబరు, 1988లో సి.డబ్ల్యు.సి.కి రిపోర్టు సబ్మిట్ చేయడం జరిగింది. వారు ఇరిగేషను ప్లానింగు గురించి కొన్ని ప్రశ్నలు అడిగేరు. దానికి సాయిల్ సర్వే చేయాల్సివుంది. క్రాపింగు ప్యాటరన్ డిటెయిల్సు కూడా అడిగేరు. స్టేట్ అగ్రికల్చర్ డిపార్టుమెంటు ఆ వివరాలు యివ్వవలసివుంది. కేంద్ర ప్రభుత విధానంలో ఆనోగోయింగ్ ప్రాజెక్టు (మీడియం యిరిగేషనుకు సంబంధించి) పెండింగు ప్రాజెక్టులు పూర్తి చేసుకున్నాక పెండింగ్ ప్రతిపాదిక తర్వాత తీసుకుంటామని వారి భావనగా చెప్పారు. ఏదిఏమయినప్పటికి ఈ ప్రాజెక్టు అవసరం గుర్తిస్తున్నాం. సాయిల్ సర్వే క్రాపింగ్ ప్యాటరన్ వివరాలు వచ్చేక, డిటెయిల్డు ఎస్టిమేటు చేశాక, సి.డబ్ల్యు.సి.కి సమర్పిస్తాం.

శ్రీ పి. పురుషోత్తమరావు:- 1980 నుంచి యిది పెండింగులో వుంది. ఆన్‌గోయింగ్ ప్రాజెక్టుల గురించి మాట్లాడాలని అంటున్నారు. ఎన్నో ప్రాజెక్టులు కేంద్రప్రభుత్వ సి.డబ్ల్యు.సి. అనుమతి లేకుండానే మీడియం యిరిగేషనులో మొదలుపెట్టి, ఖర్చు పెట్టి తరువాత తెచ్చుకున్నవి కూడా వున్నాయి. స్టేట్ ఫండ్సుతో చేసుకున్నవి కూడా వున్నాయి. దీనికి యింపార్టెన్సు వుంది. దీనిని మీరు రివైవల్ చేయాలి. దీని నిర్మాణం ఎప్పుడు చేపడతారు?

డా॥ కోడెల శివప్రసాదరావు:- కేంద్రప్రభుత్వ విధానాన్ని మాత్రమే నేను చెప్పాను. ఎర్రవాగు తప్పకుండా చేస్తామని మనవి చేస్తున్నాను. ఇరిగేషను ప్లానింగులో సాయిల్

సర్వేస్, మొదలైన వివరాలు, క్రాసింగు ప్యాటరన్ రావాల్సివుంది. డిటెయిల్సు వచ్చేక డిజైన్సు, డ్రాయింగ్సు తయారు చేయాలి. ఈ. రూ. 1440.287 లక్షలు ఉజ్జాయింపుగా చెప్పాను. మొత్తం డిటెయిల్డు ఎస్టిమేటు వేసి సి.డబ్ల్యు.సి. కి పంపిస్తాం. రాగానే పనులు ప్రారంభిస్తాం.

## జాతీయం చేసిన రూట్లలో ప్రయివేటు బస్సులు

70—

*3013–(ఎ) సర్వశ్రీ పి. కేశవ్ (ఉరవకొండ) కె. రామకృష్ణ, బండి పులికుంటప్ప:– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలో జాతీయంచేసిన రూట్లలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సులకు పోటీగా ప్రయివేటు బస్సులు నడుస్తున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, దానిని నివారించుటకు తీసుకున్న చర్యలేమి?

ముఖ్యమంత్రి తరఫున హోం శాఖమంత్రి (శ్రీ ఎ. మాధవరెడ్డి):– (అ) లేదండి. జాతీయ రూట్ల మీద ప్రయివేటు సర్వీసులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ సర్వీసులతో పోటీపడటంలేదు. జాతీయ రూట్లమీద, చెల్లుబాటయ్యే పర్మిట్లతో కాంట్రాక్టు క్యారేజీలు మాత్రమే తిరుగుతున్నాయి. కాంట్రాక్టు క్యారేజీలను స్టేజ్ – క్యారేజీలుగా దుర్వినియోగపరచినప్పుడు వారిని బుక్ చేయడమవుతున్నది.

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నంకాదు.

శ్రీ పి. కేశవ్:– అధ్యక్షా, అ ప్రశ్నకు సమాధానం 'లేదండి' అన్నారు. ప్రతిరోజు ఒక్క హైదరాబాదు, విజయవాడ రూట్లనే దాదాపు 150 హైటెక్ లగ్జరీ బస్సులు తిరుగుతున్నాయి. అనంతపురం తీసుకుంటే 30 బస్సులు తిరుగుతున్నాయి. ప్రతి పాయింట్ నుంచి వందలాది బస్సులు తిరుగుతూ వుంటే లేదని చెప్పడం ఎంతవరకూ సమంజసం? ఈ కాంట్రాక్టు క్యారేజీలను రెగ్యులర్‌గా చేసి దాని ద్వారా ప్రభుత్వానికి ఆదాయం తేస్తే మంచిది. కాంట్రాక్టు క్యారేజీలను దుర్వినియోగం చేస్తే బుక్ చేస్తున్నామన్నారు. ఈ విధంగా ఎంత పెనాల్టీ వసూలు చేస్తున్నారు.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– అధ్యక్షా, ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. కి పోటీ విషయంలో నేను లేదని సమాధానం యిచ్చాను. జాతీయ రూట్లలో కాంట్రాక్టు క్యారేజీలు స్టేజి క్యారేజీలుగా తిరుగుతున్నాయన్నది వాస్తవమే. 1995–96 విషయానికొస్తే సుమారు 10,313 కేసులు బుక్ చేశాం. రూ. 18,35,480 కాంపౌండింగు ఫీజుగా వసూలు చేశాం. 1996 జులై వరకూ రూ. 5,60,274 మొత్తం 425 కేసులపై వసూలు చేయడం జరిగింది.

శ్రీ జి.ఎం.ఎన్.వి. ప్రసాద్ (తాడికొండ) :- అధ్యక్షా, ఆర్.టి.సి. గురించి మాట్లాడేటప్పుడు దీర్ఘంగానూ, పాజిటివ్ గానూ మాట్లాడుకోవాల్సిన అవసరం వుంది. జాతీయం చేయబడిన రూట్లలో ప్రైవేటు బస్సులు తిరగడం ఒకటే కాదు, ఆర్టీసి వారి లెక్క ప్రకారం రోజూ వెయ్యి నుంచి 1500 బస్సుల వరకూ తిరుగుతున్నాయి. టూరిజం పేరుమీద తిరుగుతూ వుండే టూరిజం వాళ్ళ బస్సులు యివ్వలేదు. ఒకవేళ వారి వద్ద లేకపోతే ఆర్టీసి టూరిజం వాళ్ళకు బస్సులు యివ్వడానికి సిద్ధంగా వుంది. ఆ విధంగా ఆర్టీసి నుంచి బస్సులు తీసుకుని సప్లయి చేసి టూరిజాన్ని యింప్రూవు చేస్తే బాగుంటుంది. టూరిజం పాయింట్సు వున్న నాగార్జునసాగరు, అమరావతిలకు బస్సులు తిరగడం లేదు. కేవలం సిటీకి, సిటీకి మధ్యనే తిరుగుతున్నాయి. ఆర్టీసీని, కార్మికులను జాగ్రత్తగా చూసుకోవాలి. దేశంలోనే గర్వించదగ్గ పరిస్థితిలో మనం దానిని రూపొందించుకున్నాం. దీనిని నిర్వీర్యం చేయకుండా టూరిజానికి కావాలంటే బస్సులను యివ్వడానికి ఆర్టీసి సిద్ధంగా వుంది. టూరిజం డిపార్టుమెంటు ఆర్టీసీ బస్సులను తీసుకుని డెవలప్ చేస్తే బాగుంటుంది. చట్టంలో ఖచ్చితంగా వుంది, ఎక్కడైతే ఆర్టీసి డిపో వుందో దానికి 3 కిలోమీటర్ల దూరంలో ప్రైవేటు బస్సులను ఆపరేట్ చేయాలని. కాని ఏ సిటీలో చూసిన ఆర్టీసికి ప్రక్కనే పెట్టుకుని తిరుపతి, బెంగుళూరులకు బోర్డులు పెట్టుకుని, టైము ప్రకారం నడుపుతున్నారు. రెవెన్యూ, పోలీసు ట్రాన్సుపోర్టు శాఖల వారు చెక్ చేయవచ్చు. కాని అది జరగడం లేదు. ఈ పరిస్థితులలో ఆర్టీసి నిర్వీర్యం అయిపోవచ్చును. లేడీస్‌కు ప్రిఫరెన్సు యిచ్చి వారు నడుపుతున్నారు. ఒక సూచన చేస్తున్నాను. ఈ చెక్ చేసే టీములో తప్పకుండా ఒక ఆర్.టి.సి. అఫిషియల్‌ను వేసి, పవర్ యిచ్చి చెక్ చేయమని చెప్పి, రోజుకు ఎన్ని బస్సులు చెక్ చేస్తున్నారో అడిగేల వుంటే బాగుంటుంది. కంప్యూటరైజేషను చేసి తప్పకుండా చెక్ చేస్తున్నారా లేదా చూడాలి. టికెట్సులో ఆర్టీసిని భాగస్వామ్యం చేస్తే ఆర్టీసి వారికి టూరిజం వారి నుంచి న్యాయం జరుగుతుంది. మనం ఆ పబ్లిక్ సంస్థను రక్షించుకోవాల్సిన అవసరం వుంది.

9.50 ఉ. శ్రీ ఎ. మాధవరెడ్డి:- గౌరవసభ్యులు చెప్పినట్లు బస్సుల డిమాండ్ రోజు రోజుకు పెరిగిపోతోంది. దీనిని దృష్టిలోపెట్టుకొని ఆర్.టి.సి. 96 సంవత్సరంలో 676 బస్సులను అగ్మెంటేషన్ క్రింద తీసుకోవడం జరిగింది. ఈ సంవత్సరం 800 తీసుకోవడం జరుగుతుంది. రాష్ట్రం మొత్తం మీద కాంట్రాక్టు క్యారేజ్‌లు 3199, స్టేజి క్యారియర్‌లు 2492 ఉన్నాయి. కాంట్రాక్టు క్యారేజిలను స్టేజి క్యారేజిల పేరిట దుర్వినియోగం చేస్తున్న మాట వాస్తవం. వీటిపై గత సంవత్సరం 10,396 కేసులు బుక్‌చేయడం జరిగింది. అదేవిధంగా ఎప్పటికప్పుడు కాంపౌండింగ్ ఫీజు వసూలు చేస్తున్నాము. అయితే కోర్టు ఆర్డర్స్ వలన ఈ కాంపౌండింగ్ ఫీజు వెంటనే వసూలు చేయలేని ఇబ్బంది ఏర్పడుతోంది. ఈ కాంట్రాక్టు క్యారేజెస్‌పై మోటారు వెహికల్స్ యాక్టు క్రింద ఎప్పటికప్పుడు తగు చర్యలు తీసుకోవడం జరుగుతోంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, మంత్రిగారు-లేరు అని సమాధానం చెబితే ఇది చాలా చిత్రంగా వుంది. కాంట్రాక్టు క్యారేజ్‌స్ పేరు మీద చంద్రబాబునాయుడు గారి ప్రభుత్వం ఏర్పడిన వారం రోజులు నిషేధం అమలుచేశారు. తరువాత స్టే తెచ్చారు. కాంట్రాక్టు

క్యారేజెస్ పేరు మీద స్టేజి క్యారేజెస్ తిరుగుతున్నాయి. ఒకసారి నార్కెట్‌పల్లి చౌటుప్పల్ వెళ్ళి చూడండి బహిరంగంగా అందరూ చూస్తుండగానే జరుగుతుంటే లేరు అని ఉప్పుపక్షి లక్షణంగా మాట్లాడితే ఎట్లా? ప్రభుత్వం ఆర్.టి.సిని ముంచదలచుకొంది. ఇప్పటికయినా ఆర్.టి.సి. డిపోలలో బ్రేక్ ఇనస్పెక్టర్లను పెట్టి చెక్ చేయండి. అవసరం అయితే శిక్ష వేయండి. ఇప్పటికయినా ఈ స్టేజి క్యారియర్లను నడపకుండా చూడడానికి చర్య తీసుకొంటారా?

శ్రీ ఎ. మాధవరెడ్డి:– జరగడం లేదని చెప్పడం లేదు.

శ్రీ ఎన్.రాఘవరెడ్డి:– ప్రతి ఒక్కరూ చూస్తున్నారు సూర్యాపేట, నకిరేకల్, నార్కెట్‌పల్లి చౌటుప్పలలో. కాదని......

శ్రీ ఎ. మాధవరెడ్డి:– 297(ఎ) ఎ.పి.ఎం.వి యాక్టు క్రింద యాక్షన్ తీసుకొనే అధికారం ఉంది. కానీ వారు కోర్టుకు వెళ్ళడం జరిగింది. వారు ఒక వెయ్యి రూపాయలు తీసుకొని వదలిపెట్టమని ఆదేశిస్తున్నారు. దీనిని బట్టి చర్యలు తీసుకోవాలంటే వీలుకాని పరిస్థితి ఏర్పడింది.

శ్రీ వంకా సత్యనారాయణ:– ఆవిధంగా వున్నప్పుడు చట్టంలో ఎమెండ్‌మెంట్ చేయాలి.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– ఎమెండ్‌మెంట్ తెస్తాము.

శ్రీ గద్దెబాబురావు (చీపురుపల్లి):– అధ్యక్షా, మీద్వారా మంత్రిగారికి మనవి చేసేది ఏమిటంటే, కాంట్రాక్టు క్యారేజీలు పెరుగుతున్నాయి అన్నారు. అసలు కాంట్రాక్టు క్యారేజీలు అంటే ఏమిటి? స్టేజి క్యారేజెస్ అంటే ఏమిటి? కాంట్రాక్టు క్యారేజెస్‌నే స్టేజి క్యారేజెస్‌గా తిప్పుతున్న మాట వాస్తవం. ప్రతి సెంటర్లోను ఆర్.టి.సి. బోర్డు పెట్టి విశాఖపట్నం నుండి అనకాపల్లి, ఎలమంచిలి, తుని అని ఎన్నోరకాల టిక్కెట్లు ఉన్నాయి. ఆల్ ఇండియా టూరిస్టు పర్మిషన్, స్టేట్ పర్మిషన్, కోర్టునుంచి స్టే తెచ్చుకొని వేల బస్సులు నడుపుతున్నారు. నాకు కూడా బస్సులు ఉన్నాయి, ఇంటర్ స్టేట్ పర్మిషన్ ఉంది. వీటిని నివారించడానికి మీరు ఎటువంటి చర్యలు తీసుకొంటున్నారు? యాక్టును ఎమెండ్ చేయండి. ఉన్న ట్యాక్స్ రెండు మూడు రెట్లు పెంచండి. హై టెక్ బస్సులు ఎందుకు డెవలప్ అవుతున్నాయి అంటే ఆర్.టి.సి. వారు సరైన ఫెసిలిటీలు ఇవ్వడంలేదు కాబట్టి ప్రైవేటు బస్సులలో క్యాంటీన్ వుంటుంది. లావెటరీ ఉంది. యూరినల్స్ వున్నాయి. ఇది కాక మనం బస్సుల సంఖ్య కూడా పెంచలేకపోతున్నాము. ఆలోచించండి. కాంట్రాక్టు క్యారేజెస్‌లో టెక్నికల్‌గా బ్రేక్ ఇన్‌స్పెక్టరు పెనాల్టీతో కలిపి ట్యాక్స్ కూడా మొత్తం 60 వేలు కట్టించుకొంటున్నారు. కాబట్టి యాక్టును ఎమెండ్‌చేసి మూడు రెట్లు ట్యాక్స్ పెంచితే అటువంటివి అరికట్టడానికి అవకాశం ఉంటుంది కాబట్టి ట్యాక్స్ పెంచుతారా?

శ్రీ ఎ. మాధవరెడ్డి:– గౌరవసభ్యులు చెప్పినట్లు ఆర్.టి.సి. సరైన సదుపాయాలు ఇవ్వలేకపోతోంది కాబట్టి ప్రైవేటు బస్సులు పెరుగుతున్నాయి అనడం వాస్తవం కాదు. దేశవ్యాప్తంగా చూచినప్పుడు మన ఆర్.టి.సి అంత సమర్థవంతంగా ఏదీ పనిచేయడం లేదు. అన్ని సదుపాయాలు ఇస్తున్నాము. ఈ ప్రైవేటు కాంట్రాక్టు క్యారేజెస్ స్టేజ్ క్యారేజెస్‌గా నడుపుతున్న మాట వాస్తవం. దీని మీద చర్యలు తీసుకొంటున్నాము. దీనిపై హైకోర్టు జడ్జిమెంట్ వచ్చిన తరువాత సుప్రీం కోర్టుకు అప్పీల్ చేసుకోవడం జరిగింది. అది అక్కడ పెండింగ్ వుంది. అవసరం అయితే తగు ఎమెండ్‌మెంట్ తీసుకురావడానికి ప్రభుత్వానికి ఏమాత్రం అభ్యంతరం లేదు. ట్యాక్స్ పెంచాలంటే Amendment to the First Schedule for further increase in rates specified therein is pending with the Government of India. పర్మిషన్ వచ్చిన తరువాత పెంచడానికి సిద్ధంగా వున్నాము. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి పర్మిషన్ రాగానే ప్రైవేటువాటికి కూడా పెంచవలసిన అవసరం ఉంది.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్):– అధ్యక్షా, ప్రైవేటు సర్వీసులు నేషనల్‌హైవే మీదనే నడుస్తున్నాయి. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం టైం లిమిట్ పెట్టుకొని వందలాది బస్సులు సిటీ నుండి సెంటర్ ప్లేసెస్‌కు వెళ్ళుతున్నాయి. ఇది ఆర్.టి.సి. వారికి తెలియదా? లకిడీకాపూల్, కూకట్‌పల్లి, సికింద్రాబాద్ ఇంకా సిటీలో చాలా చోట్ల నుండి వెళుతున్నాయి. కోట్ల రూపాయలు ఆర్.టి.సికి నష్టం వస్తోంది. దీనిని నివారించడానికి ఇంటర్ స్టేట్ బస్ సర్వీసులు పెంచాలి. హైటెక్ గానీ, సూపర్ డీలక్స్, లగ్జరీ బస్, ఎ.సి బస్‌ల సంఖ్య పెంచాలి. ఒక విషయానికి మాత్రం అభినందించాలి. మిగిలిన రాష్ట్రాలకంటే మన బస్సులు బాగున్నాయి. మరి దీనికి నష్టం ఎందుకు వస్తోంది? ఆర్.టి.సి. అవినీతిలో మునిగిపోయింది వారిపైన కఠినమయిన చర్యలు తీసుకోవాలి. టూరిస్టు పేరుతో ప్యాసింజర్స్‌ను తీసుకువెళ్ళే పరిస్థితి వుంది. దీనిని అరికట్టడానికి ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకొంటుంది.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– కాంట్రాక్టు క్యారేజెస్ నడుస్తున్నాయి. వారు అక్కడక్కడా స్టేజ్ క్యారేజ్‌స్‌గా నడుపుతున్నారనే విషయం.....

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– వేలాదిగా నడుస్తున్నాయి. వందలు, వేలు నడుస్తున్నాయి. అక్కడక్కడా కాదు, ప్రతిరూట్లో నడుస్తున్నాయి.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు:– అధ్యక్షా, చాలామంది సభ్యులు ఈ విషయంలో ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్.టి.సి. ఆల్ ఇండియా స్థాయిలో చూచినప్పుడు ఫార్మిడబిలిటీ కానీ, నామ్స్‌తో కానీ ముందు వున్నాము. ప్రైవేటు కాంట్రాక్టు క్యారియర్లు రాష్ట్రంలో తిప్పుతున్నట్లు ఇంతకుమునుపు గౌరవసభ్యులు చెప్పారు. దీని విషయంలో సెంట్రల్ గవర్నమెంట్‌కు రాశాము. వారు ఎగ్జామిన్ చేస్తున్నారు. అవసరం అయితే మూడు నాలుగు రోజులలోనే దీనిపై అసెంబ్లీలో బిల్లు తేవడానికి, ట్యాక్సేషన్ పెంచడం వలన వారిని డిస్‌కరేజ్

చేయడానికి అవకాశం ఉన్నందున అది కూడా ఎగ్జామిన్ చేసి రడీ చేస్తున్నాము. బస్‌ల సంఖ్య పెంచాలని ఆలోచిస్తున్నప్పటికి ఇన్వెస్ట్‌మెంట్ సమస్య ఉంది. దీనిపై తప్పకుండా నేను యాక్షన్ తీసుకొంటానని మనవిచేస్తున్నాను.

10.10 ఉ. శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, ఆర్.టి.సి.వారు నడిపే బస్సులలో స్టూడెంట్స్‌కు, ఎన్.జి.ఒ.లకూ, ఫ్రీడమ్ ఫైటర్స్‌కూ, ఫిజికల్ హ్యాండికాప్డ్ వారికి కన్‌సెషన్స్ ఇస్తున్నారు. అన్ని ఓవర్‌హెడ్ ఛార్జెస్, అడ్మినిస్ట్రేటివ్ ఛార్జెస్ ఎక్కువగా ఉండగా, హైదరాబాదు నుంచి విజయవాడకు వెళ్ళే ఆర్.టి.సి. బస్సులో నిర్ణయించిన రేటు కన్నా ప్రైవేటు బస్సువారి రేటు ఎక్కువ ఉంది. ఇన్ని కన్‌సెషన్స్ ఇచ్చిన తరువాత కూడా ఆర్.టి.సి. వారు నిర్ణయించిన రేటు కన్నా ప్రైవేటు బస్సుల వారి రేటు ఎక్కువ ఉంది, వారికి లాభాలు వస్తున్నాయి. హైకోర్టు జెడ్జిమెంట్ ఇచ్చింది. కంబైన్డ్‌గా, ఒక గ్రూపుగా వెళ్ళినట్లయితే క్యారేజీలకు పర్మిషన్స్ ఇవ్వాలి. ఇండివిడ్యువల్స్‌కు పర్మిషన్లు ఇవ్వకూడదని జడ్జిమెంటు ఒకటి హైకోర్టు ఇచ్చిన మాటవాస్తవమేనా? దానిపైన ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంది? ఒక పర్మిట్‌పైన 10, 15 బస్సులు నడుస్తున్నాయి. హైదరాబాదు నుంచి ఎన్నో ప్రాంతాలకు వేలాది బస్సులు ప్రైవేటువారు నడుపుతున్నారు. ప్రైవేటు బస్సుల మీద కంట్రోలు లేదు. దానివల్ల హైదరాబాదు సిటీలో ట్రాఫిక్ జామ్ అవుతోంది. దానిమీద ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంది? రైతుల మీద పన్ను, వాటర్ సెస్సు, ఇలా అన్నిటి మీద పన్నులు వేస్తారు, కాని వీరి మీద వేయరు. ఏమి లాభం మీకు?

శ్రీ ఎ. మాధవరెడ్డి:- ఇప్పుడే గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పారు. అవసరమైతే అమెండ్‌మెంట్‌ను 2, 3 రోజులలో తెస్తామని, టాక్సులను కూడా అవసరమైతే పెంచుతామని, వారిని డిస్కరేజ్ చేస్తామని చెప్పారు. ప్రభుత్వం త్వరలో దీనిపై ఒక నిర్ణయం తీసుకోబోతున్నది. కామన్ పర్పసెస్‌కు - 297, ఎ.పి.యాక్ట్ ఉంది, అది ట్రాన్స్‌పోర్టుకు సంబంధించింది. కామన్ పర్పసెస్‌లో పాసెంజర్స్‌ను అడిగి కేసు బుక్ చేసే అవకాశం ఉంది. దానిని హైకోర్టు స్ట్రైక్‌డౌన్ చేసింది. కాబట్టి ఈ రోజు అమెండ్‌మెంట్ తీసుకువద్దామని అనుకున్నాం.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- కామన్ పర్పసెస్ గురించి .... నేను మాట్లాడగానే ముఖ్యమంత్రిగారు లేస్తే ఎట్లా? మేము మాట్లాడకూడదా? మాకు సభా సాంప్రదాయం గురించి చెబుతారు. వారికి లేదా? మేము అడిగినపుడు మాకుమైకు ఇవ్వలేదు. నేను చెప్పేది రికార్డులలోకి రానీయండి.

మిస్టర్ స్పీకర్:- మీరు చెప్పింది వారికి వినిపించింది. మీరు చెప్పిన దానికి వారు రిప్లయి చెబుతున్నారు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మేము అడిగేది రికార్డులలోకి రాదు, ముఖ్యమంత్రిగారు చెప్పేది రికార్డులలోకి వస్తుంది. కామన్ పర్పసెస్ అనేదానిని హైకోర్టు కొట్టివేయలేదు. ఉండాలనే హైకోర్టు చెప్పింది. దానిమీద ప్రైవేటు బస్సు ఓనర్స్ సుప్రీం కోర్టుకు వెళ్ళారా

లేదా అనేది తెలియజేయాలని కోరుతున్నాను. టాక్సులు వేయడానికి సెంట్రల్ గవర్నమెంటు పర్మిషన్ ఎట్లా కావాలో మాకు అర్ధం కావడంలేదు. ఆర్.టి.సి. కన్‌సెషన్స్ ఎన్నో ఇవ్వగా ఈ రోజు వారు ఏ రేట్లప్పై బస్సులను నడుపుతున్నారో, ప్రైవేటువారు కూడా బస్సులను అలాగే నడుపుతున్నారు. వారు కన్‌సెషన్స్ ఇవ్వడంలేదు.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- 297 ఎ.పి. యాక్ట్ క్రింద కామన్ పర్పసెస్‌లో కేసులు బుక్ చేయడం అనే అంశాన్ని హైకోర్టు స్ట్రైక్ డౌన్ చేసింది. టాక్సులను పెంచాలంటే గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పర్మిషన్ కావాలి. అందుకనే గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పర్మిషన్ తీసుకుని టాక్సు పెంచుతాము., అమెండ్‌మెంట్ కూడా తీసుకు వస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పారు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- హైకోర్టు కొట్టివేస్తే, సుప్రీం కోర్టుకు వెళ్లారా, వెళితే ఎప్పుడు వెళ్లారు?

శ్రీ ఎ.మాధవరెడ్డి:- సుప్రీం కోర్టుకు వెళ్లారు ఎప్పుడు వెళ్లారు. ఏ రోజు వెళ్లారు అంటే ఎట్లా?

శ్రీ కె. బొజ్జి (భద్రాచలం):- అధ్యక్షా, ఖమ్మం జిల్లా భద్రాచలంలో ఆర్.టి.సి. బస్సు ఏ టైముకి బయలుదేరుతుందో, ప్రైవేటు బస్సు కూడా అప్పుడే బయలుదేరుతుంది. ఆర్.టి.సి.బస్సు కన్నా కొంచం ముందు బయలుదేరి పాసెంజర్సను తీసుకువెళతారు. ఆర్.టి.సి.బస్సు ఖాళీగా వెళుతుంది. ఇలాచేస్తే గవర్నమెంటుకు నష్టం ఎందుకు రాదు? హైటెక్ బస్సులో భద్రాచలం నుండి హైదరాబాదుకు రు.114/- టికెట్ ఉంటే, ప్రైవేటు బస్సులో రు.120/- ఉంది. ప్రైవేటు బస్సులవారు మన డబ్బును దోచుకుంటుంటే ఆర్.టి.సి.కు నష్టం వస్తుందా? రాదా? కట్టుదిట్టంగా ఆర్.టి.సి.....

Mr.Speaker:- Everbody is repeating the same. Let us not waste the time of the House.

శ్రీమతి వై.సీతాదేవి (ముదినేపల్లి):- అధ్యక్షా, రీసెంట్‌గా ఆర్.టి.సి. లాంగ్ రూట్స్‌లో కూడా హైర్డ్ బస్సులను వేయడం జరిగింది. ఆర్.టి.సి.లాభాల కోసం కాదు, సర్వీసు మోటో కోసమని ఒక ప్రక్క చెబుతూనే ఎన్నో బస్సులను తీసివేశారు. ప్రజలు ఎన్నో రకాలుగా ఇబ్బందులు పడుతున్నారు. మీ సర్వీస్ ఓరియంటేషన్ కంప్లీట్‌గా పోయి లాభాల దృక్పథంతోనే చేస్తున్నారు. ఆ ఉద్దేశ్యంతోనే హైర్డ్ బిసెస్‌ను తగిలించారు. లాంగ్ రూట్స్ అన్నీ కూడా హైర్డ్ బస్సులతోనే కవర్ అవుతున్నాయి. ముఫసిల్ ఏరియాలలో అన్ని రూట్లకు బస్సులను ఎందుకు వేయడంలేదు?

Mr.Speaker:- That is a separate question.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- రూట్స్‌ను నేషనలైజేషన్ చేసిన సందర్భంలో ప్రైవేటు బస్సులను తీసుకున్నాము. ముఫసిల్ ఏరియాలలో అన్ని రూట్లకు బస్సులు లేవని అన్నారు. స్పెసిఫిక్‌గా ఏ ఏరియాలో నడవడంలేదో చెబితే దానిపై తప్పకుండా వెంటనే చర్య తీసుకుంటాము. బస్సులు ఇన్‌క్రీజ్ అయిన విషయం చెప్పాను. గత సంవత్సరం ఆర్.టి.సి. ఉన్న డిమాండును దృష్టిలో ఉంచుకుని బస్సులను వేయడం జరిగింది.

## జీరో అవర్

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి (ఆత్మకూరు):- అధ్యక్షా, ఇది ట్రాన్స్‌పోర్ట్ మినిస్టర్ గారికి సంబంధించింది. మొన్న డీజిల్, పెట్రోల్ రేట్లు పెరగడంతో ఆటో రిక్షా వారు మీటర్ ఛార్జెస్ పెంచడం జరిగింది. పెంచిన తరువాత అధికారుల మధ్య, యూనియన్ మధ్య ఒక ఒప్పందం కుదిరిన తరువాత ఆటో ఛార్జీలను తగ్గించడానికి ఒప్పుకోవడం జరిగింది. కాని దురదృష్టవశాతు ఈరోజు వరకూ కూడా మీటర్ ఛార్జెస్‌ను తగ్గించలేదు. అవే పాత మీటర్లతో నడుపుతున్నారు. ఈ మీటర్లను మానిప్యులేట్ చేసి, ఎక్కువ ఛార్జీలు కలెక్టు చేస్తూ ప్రజలను చాలా ఇన్‌కన్‌వీనియన్స్‌కు గురి చేస్తున్నారు. వెంటనే ఈ విషయంలో చర్యలు తీసుకొంటారా? ప్రతి మీటర్‌ని చెక్ చేయాలి. ఒక ఆటో మీటర్‌కి ఇంకో ఆటో మీటర్‌కి పొంతన లేకుండా పోతోంది. ఒకచోట నుంచి మరొక చోటకి వెళితే ఒక ఆటో మీటర్ 16 రూపాయలు సూచిస్తుంటే మరో ఆట మీటర్ 22 రూపాయలు చూపుతోంది. దీని విషయమై ప్రభుత్వానికి కంట్రోల్ లేకుండా పోతోంది. ప్రభుత్వం వెంటనే చర్యలు గైకొని మీటర్లను తనిఖీ చేయాల్సినదిగా విజ్ఞప్తి చేస్తున్నాను

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- గత మాసంలో ఆటోరిక్షా వారు స్ట్రైక్ చేయగా ఆటోల రేటు పెంచడం జరిగింది. వారు మీటర్లు మార్చడానికి మూడు నెలల వ్యవధి కావాలని అగ్రిమెంటులో వ్రాసుకోవడం జరిగింది. ఇప్పటికే 11 వేల ఆటో మీటర్లు మార్చడం జరిగింది. ఇంకా ఒకటిన్నర నెల సమయం ఉంది. ఆ సమయంలో అన్ని మీటర్లు మార్చడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి:- మీటర్స్ చాలా ఫాల్స్ రీడింగ్ చూపుతున్నాయి. ఆ విషయంలో మీరు ఏమి చర్యలు గైకొంటున్నారు;

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- అలా చేస్తే ఆటో వారి పైన చర్యలు తప్పక తీసుకొంటాము.

శ్రీ. డి. చిన్నమల్లయ్య:- ప్రజల సమస్యలు పరిష్కారం చేయడం ప్రజాస్వామ్య ప్రభుత్వం యొక్క పరమావధి. ఎన్ని సమస్యలు పరిష్కారం అవుతున్నదనేది మీరే ఆలోచించాలి. శాసనసభ్యులు ఇచ్చిన రిప్రజంటేషన్స్ పైనా యాక్షన్ తీసుకోవడం లేదు. అలాగే మంత్రులు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం అన్నది చాలా శోచనీయమైన విషయం. 1986వ సంవత్సరంలో ఆనాడు న్యాయశాఖ మంత్రిగా ఉన్న శ్రీ రాజేశం గౌడ్‌గారు, ఆ తరువాత వచ్చిన ఆనందరావు గారు, ఆ తరువాత వచ్చిన శ్రీ సీతారాం గారు

హుస్నాబాద్‌లో మున్సిఫ్ కోర్టు ఏర్పాటు చేస్తామని వాగ్దానాలు చేశారు. కానీ అది ఇంతవరకు నెరవేరలేదు. ఈ విషయాన్ని రెండు పర్యాయాలు ముఖ్యమంత్రిగారి దృష్టికి కూడా తీసుకువెళ్ళడం జరిగింది. ఈ మున్సిఫ్ కోర్టు ఏర్పాటు చేయకపోతే అక్కడ ఉంటున్న కోయలు, ఎస్.సి. ఎస్.టి.లు గోండులు ఇతర ప్రాంతాలకు వెళ్ళాల్సి వస్తోంది. చాలా ఇబ్బందులకు గురౌతున్నారు. ఈ కోర్టు ఏర్పాటు విషయమై అనేక కట్‌మోషన్స్ ఇచ్చాను. ముఖ్యమంత్రిగారి దృష్టికి కూడా పలు మార్లు తేవడం జరిగింది. ఈ విషయాన్ని 1986వ సంవత్సరం నుంచి కోరుతున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోతే ఎట్లా? ఈ సమస్యల వలయంలో మేము శాసనసభ్యులుగా ఎలా కొనసాగాలి. వాగ్దానాలు శృంగభంగం చేసుకొంటే ఎట్లా? ఇది ప్రభుత్వం పైనా, శాసనసభ్యుల పైనా వచ్చే మచ్చ అని చెపుతున్నాను. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఈ సమస్యపరిష్కారానికి వెంటనే ఉత్తర్వులు జారీ చేసి హుస్నాబాద్‌లో మున్సిఫ్ కోర్టు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

Sri P.Ashok Gajapathi Raju:- We have made a note of it and we will act on that suggestion.

శ్రీ జె. రంగారెడ్డి:- అధ్యక్షా, మా నల్గొండ జిల్లాలో ప్రభుత్వ రంగ సంస్థ అయిన నిజాం షుగర్ ఫ్యాక్టరీని ప్రయివేటు పరం చేయాలని ఈ మధ్య క్యాబినెట్ నిర్ణయం తీసుకోవడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రిగారు నల్గొండ జిల్లా వచ్చినప్పుడు రైతులు, కార్మికులు వారిని కలిసి చర్చించగా, రెండు సంవత్సరాల వరకు ప్రయివేటు పరం చేయడం గురించి ఆలోచించమని చెప్పారు. ఈ రెండు సంవత్సరాలు దానిని అభివృద్ధి చేయడానికి మీరంతా ముందుకు రావాలని కూడా సూచించారు. ప్రభుత్వ పరంగా సహాయం కూడా అందజేయడం జరుగుతుందని కూడా చెప్పారు. కానీ సంవత్సరం కాక ముందే దీనిని ప్రయివేటు పరం చేయడానికి నిర్ణయం తీసుకోవడం వల్ల రైతులు కార్మికులు ఆందోళన చెందుతున్నారు. ఆరు సూత్రాల పథకం క్రింద ఈ ఫ్యాక్టరీని మిర్యాలగూడలో స్థాపించడం జరిగింది. ఆ ప్రాంతంలోని రైతులు చెరుకు పండించడానికి ముందుకు వస్తున్నప్పటికి మేనేజ్‌మెంట్ సహాయం లేక పోవడం వల్ల, ప్రభుత్వ సహాయం సరిగా లేకపోవడం వల్ల, చెరకును పండించలేకపోతున్నారు. ప్రభుత్వం అన్ని విధాలా సహాయం చేసి ఈ పరిశ్రమను అభివృద్ధి చేయడానికి, ప్రభుత్వ రంగంలో నడపడానికి తక్షణమే నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను. ప్రయివేటు పరం చేసే విషయాన్ని పునరాలోచించాలని కూడా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఆర్.దామోదర్‌రెడ్డి (తుంగతుర్తి):- అధ్యక్షా, ఈ విషయంపై ముఖ్యమంత్రి గారు వెంటనే స్పందించాలి.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- నేను ఎవర్ని మాట్లాడడానికి అలౌ చేయడం లేదు. దయచేసి అందరూ కూర్చోండి. రంగారెడ్డి గారు రైయిజ్ చేశారు. ప్రభుత్వం ఏమైనా చెపుతుందేమో వినండి. చెప్పకపోతే మీరు అడగవచ్చు.

శ్రీ ఎన్·చంద్రబాబునాయుడు:– అధ్యక్షా, మిర్యాలగూడ, ఇందుపూర్ రెండు యూనిట్‌ల గురించి అడ్వర్టయిజ్‌మెంట్ ఇచ్చిన మాట వాస్తవం· ఫస్ట్ ప్రిఫరెన్స్ అక్కడే పెట్టి రన్ చేసే విధంగా ఉండేట్లు అప్లికేషన్స్ కాల్‌ఫర్ చేశాము· ఎవరూ ముందుకు రాలేదు· నిజాం షుగర్ ఫ్యాక్టరీ ఇప్పటికే 20 కోట్ల రూపాయలు పే చేయాల్సి ఉంది· పెద్ద నష్టాలతో నడుస్తోంది· ఈ విధంగానే మనం వెళితే నిజాం షుగర్ ఫ్యాక్టరీ యూనిట్స్ మొత్తం బి·ఐ·ఎఫ్·ఆర్· కి వెళ్ళే ప్రమాదం ఉంది· ఒకసారి బి·ఐ·ఎఫ్·ఆర్· కి వెళితే మనం ఏమీ చేయలేము· అప్పుడు ఆ యూనిట్స్ యొక్క అసెట్స్ మన చేతుల్లో ఉండవు, వారే డిస్పోజ్ చేసే అవకాశం ఉంటుంది· వచ్చే వారములో ఈ నిజాం షుగర్ ఫ్యాక్టరీ మొత్తం యూనిట్స్ యొక్క ఫైనాన్షియల్ పొజిషన్, మిగతా స్ట్రాటజీలన్నీ ఫ్లోర్ లీడర్స్ అందరం కలిసి డిస్కస్ చేసుకొందామని మనవి చేస్తున్నాను·

శ్రీ బద్దంబాల్‌రెడ్డి:– అధ్యక్షా, నిన్న ఉదయం నుంచి సాయంత్రం వరకు హైదరాబాద్ సిటీలో పడిన వర్షం వల్ల లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం అయ్యాయి· స్లమ్ ఏరియాలలోని ఇళ్ళు కూలిపోయాయి· ఖాదర్‌ఘాట్ ప్రాంతంలోనివసించే శ్రీ సత్యనారాయణ అనే వ్యక్తి యొక్క నాలుగు సం"ల కుమార్తె కుమారి విజయలక్ష్మి, చనిపోయింది· అతని కుమారుడు శిథిలాల నుంచి బయటపడ్డాడు· వారికి పోలీసులు కానీ, కార్పొరేషన్ వారు కానీ సహాయ సహకారాలు అందించడం లేదు· అదే విధంగా మోకాళ్ళ వరకు వచ్చిన నీటి వల్ల నేషనల్ హైవే పై వాహనాలు గంటల తరబడి నిలిచిపోయాయి· అలాగే తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఉన్న బషీర్‌బాగ్‌లో కూడా నీళ్ళు నిలిచిపోయాయి· ఆ రకంగా నీరు నిలిచిపోవడానికి కారణం ఎగ్జిస్టింగ్ సైడ్ డ్రైన్స్ రోడ్డు ఇరువైపులకు లేకపోవడం వల్లనే అని తెలియజేస్తున్నాను· ఈ విషయాన్ని గత నాలుగైదు రోజుల క్రితమే మునిసిపల్ మంత్రిగారితో నేను చర్చించడం జరిగింది· ఆ డ్రైన్స్‌ని బాగుచేసి లోతట్టు ప్రాంతాలను మురికివాడలను రక్షించాలి· ఈ వర్షాల వల్ల చనిపోయిన కుమారి విజయలక్ష్మి కుటుంబానికి ఒక లక్ష రూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని కోరుతున్నాను·

Sri Asaduddin Owisi:- Mr.Speaker, Sir, as the Hon'ble Member has rightly pointed out, some areas because of yesterday's rains were affected and the worst affected area was Malakpet. The place called Janaki Nagar in Towli Chowk cross-roads was affected by the rains and there, the people are living outside their houses since last night. I request the Government that emergency measures should be taken and the people should be provided with food. The drinking water should be provided. Janaki Nagar, Yakuthpura, Talab Katta and Bilal Nagar are also effected because the emergency ventilators are not working effectively. I request the Chief Minister to send the Officers immediately and take up remedial

measures. The main thing is, the water should be pumped out. The people are living in the stranded waters of height of three to four feet in their houses. What are the relief measures the Government going to take up?

10-20 ఉ. శ్రీ ఎం. రంగారెడ్డి (మలక్‌పేట):- అధ్యక్షా, నిన్న కురిసినటువంటి భారీ వర్షాలకు హైదరాబాదు నగరంలో ముఖ్యంగా విజయవాడ జాతీయ రహదారి జాపర్‌ఖానా నుండి దిల్‌షుక్‌నగర్ వరకు పూర్తిగా అక్కడ వున్నటువంటి డ్రైనేజ్ వ్యవస్థ, సూచన్యాలు అస్తవ్యస్తంగా వుండటంతో రహదారులన్నీ పూర్తిగా నీటితో నిండి పోవడం జరిగింది. అక్కడ ట్రాఫిక్ 3 గంటలపాటు ఎక్కడికక్కడ పూర్తిగా నిలచిపోయింది. ఇప్పుడు ఈ సమయంలో కూడా నడుములోతువరకు నీళ్ళు అనేక ప్రాంతాలలో నిలచి వున్నాయి. వాదర్‌ఘాట్, ఇందిరాపూరా, గడ్డిఅన్నారం, టి.వి.టవర్, పి.అండ్.టి. కాలనీ దిల్‌షుక్‌నగర్, తపోవనకాలనీ, కోదండరామనగర్, గౌతమినగర్, కమలానగర్, వివేకానందనగర్, శారదానగర్, ఎల్.బి.నగర్ వంటి కాలనీలు జలదిగ్బంధంలో నిలచి పోయాయి. ఈ రోజు అక్కడ మనుషులు నిలబడలేని విధంగా పరిస్థితులు వున్నాయి. నేను ఉదయం 6 గంటలకు ఆ ప్రాంతాలకు వెళ్ళినప్పుడు కూడా పరిస్థితి యిదే విధంగా వుంది. కనుక వెంటనే తమరు సంబంధిత మంత్రిగారి ద్వారా తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని కోరుతున్నాను. అక్కడ వున్నటువంటి ఎల్.బి.నగర్ పురపాలక సిబ్బంది, గడ్డిఅన్నారం పంచాయితీ సిబ్బంది తక్షణం తగు చర్యలు తీసుకునేంత ఎక్కువ మంది లేరు. కనుక వేరే సిబ్బందిని అక్కడికి డెప్యూట్ చేసి చర్యలు చేపట్టవలసిందిగానూ, ప్రజల ఇబ్బందులను తొలగించవలసిందిగాను తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ సి. జనార్ధన్‌రెడ్డి:- హైదరాబాదు సిటీలో కొద్దిపాటి వర్షం కురిసినా మెయిన్‌రోడ్స్ అన్నీ నీళ్ళతో నిండిపోయి ప్రజలు యిబ్బందుల పాలవుతున్నారు. ఈ మధ్య కొత్తగా సెక్లెన్ రోడ్డును నిర్మిస్తున్నారు. దానివల్ల, జూబ్లీహిల్స్, కూకట్‌పల్లి, తదితర ప్రాంతాలకు వెళ్ళే వాళ్ళు నీళ్ళు నిలవడం వల్ల యిబ్బందులు పడుతున్నారు. కూకట్‌పల్లి తదితర ప్రాంతాల నుంచి, మూసాపేట్ ద్వారా వచ్చేనీరు అంతా ఖైరతాబాద్ ద్వారా హుస్సేన్‌సాగర్‌ను చేరి అందులోని గేట్స్ ద్వారా యితర ప్రాంతాలకు చేరాలి. అందుకోసం మన హుస్సేన్‌సాగర్‌లో 22 గేట్లువున్నాయి అయితే ఆ గేట్స్ వుండే చోట మొత్తం గవర్నమెంట్‌ల్యాండ్, అక్కడ యిప్పుడు వైశ్రాయ్ హోటల్ వారు గోడకట్టి, గార్డెను కట్టారు. అందుకు ప్రభుత్వం పర్మిషను వుందోలేదో తెలియదు. వెంటిలేషన్స్‌గా హుస్సేన్‌సాగర్‌కు 22 గేట్స్ వున్నాయి. అందులో రెండు గేట్ల నుంచి మాత్రమే నీరు పోవడం జరుగుతున్నది. మిగతా 20 గేట్స్ పని చేయడం లేదు. అందువల్ల నీరంతా మూసాపేట్, కూకట్‌పల్లి ప్రాంతాలలో నిలచిపోయి ప్రజలు యిబ్బందులు పడుతున్నారు ఈ వైశ్రాయ్ హోటల్ వాళ్ళు గోడను కట్టారు. అక్కడ వున్నటువంటి వాటర్ వర్క్స్ ఆఫీసును కూడా షిఫ్ట్ చేయడం జరిగింది. మరి వారికి ప్రభుత్వం గోడకట్టేందుకు పర్మిషను యిచ్చిందా? లేక లీజుకు యిచ్చిందా? లేక వాళ్ళు ఇల్లీగల్‌గా కట్టారా? అలాగయితే దానిని మీరు తీయిస్తారా?

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- గత నాలుగైదు రోజులుగా పడుతున్న వర్షాల మూలంగా నగరంలోని రసూల్‌పుర, భావానీనగర్, అరవింద్‌నగర్, అడిక్‌మెట్, వంటి తదితర పలు ప్రాంతాలు నీటితో మునిగిపోయి ప్రజలు చాలా యిబ్బందులకు గురౌతున్నారు. దాదాపు వేయి ఇళ్ళలోకి నీరు వచ్చింది. ఈ విషయం కలెక్టరుగారికి చెప్పడం జరిగింది. 50 ఇళ్ళు డ్యామేజ్ అయ్యాయి. ఇద్దరు చనిపోయారు. ముగ్గురు గాయపడ్డారు. బాధితులకు ఎక్కడా యిబ్బందులు కలుగకుండా 260 క్వింటాల్స్ రైస్ పంచడం జరిగింది. 10 కె.జిలు ప్రతి ఒక్క కుటుంబానికి యివ్వడం జరిగింది.

(అంతరాయం)

కావాలంటే మీకు ఏ ఏ ఏరియాలలో ఎంతెంత రైస్ పంచాము అన్న డీటేల్స్ అన్నీ గౌరవ సభ్యులకు యిస్తాము. 260 క్వింటాల్స్ రైస్ ఈ రోజు, నిన్న, మొన్న బాధితులకు పంచడం జరిగింది. I am prepared to give the details. అలాగే టీమ్స్‌గా ఏర్పాటు చేసుకుని పనులు చేయవలసిందిగా ఉదయమే కలెక్టరుగారితో చెప్పడం జరిగింది. సంబంధిత సిబ్బంది ఆయా ప్రాంతాలలో పంపు సెట్స్‌తో నీటిని తొలగించేందుకు నియమింపబడ్డారు, పనులు యిప్పుడే మొదలు పెట్టబడ్డాయి. రంగారెడ్డిగారు చెప్పినట్లు, రంగారెడ్డి జిల్లా కలెక్టరుతో కూడా మాట్లాడాము. ఆయా ప్రాంతాలలో కూడా తగు సిబ్బందిని పంపి వెంటనే తగు చర్యలు తీసుకుని, సహాయక పనులు చేపట్టడంలో తప్పకుండా ప్రభుత్వం సఫలీకృతం అవుతుందని, మీ విశ్వాసాన్ని చూరగొంటుందని తెలియజేసుకుంటున్నాను. అలాగే పి.జనార్ధన్‌రెడ్డిగారు చెప్పిన షెరాటన్ హోటల్‌గోడ కట్టడాన్ని గూర్చి ఏవిధంగా కట్టబడిందో కనుక్కుని, అసలు పర్మిషను యివ్వబడిందీ లేనిదీ తెలుసుకుని తగు చర్యలు తీసుకుంటామని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

అలాగే బద్దం బాల్‌రెడ్డిగారడిగినట్లు ఎక్స్‌గ్రేషియా విషయంలో, నిన్ననే 10 వేల రూపాయలు కలెక్టరు మంజూరు చేశారు. ముఖ్యమంత్రి సహాయక నిధినుండి మరో 40 వేలు రూపాయలను కలుపుకుని మొత్తం 50 వేల రూపాయలను వారికి యివ్వడం జరుగుతుంది. ప్రధాన మంత్రి రిలీఫ్ నిమిత్తం కూడా రాస్తున్నాము.

శ్రీ పి.పురుషోత్తమరావు:- అధ్యక్షా, ఇది గిరిజన శాఖకు సంబంధించిన విషయం. ట్రైబల్ వెల్ఫేర్ మినిస్టరుగారు వినాలి. ట్రైబల్ వెల్ఫేర్‌కు సంబంధించి ఐ.టి.డి.ఎ. అధీనంలో వున్న హాస్టల్స్, స్కూల్స్‌లో గత 10 సంవత్సరాలుగా టీచర్స్, నాలుగవ తరగతికి చెందిన ఉద్యోగులు పనిచేయడం జరుగుతున్నది. అయితే వీరికి డైలీ వేజెస్ యిస్తున్నారు. ఇప్పటికీ యింకా వారి సర్వీసులను రెగ్యులరైజ్ చేయలేదు. అలాగే దాదాపు రెండు సంవత్సరాలుగా అంటే 14.16 మాసాలుగా వారికి జీతాలు కూడా యివ్వడం లేదు. మొన్న మంత్రిగారు వారికి హామీ యిచ్చారు. అది పేపర్లలో కూడా వచ్చింది. ఆదిలాబాద్ జిల్లాలో దాదాపు 270 మంది టీచర్స్, నాలుగవ తరగతి ఉద్యోగులు వున్నారు. మరి వీరందరినీ పర్మినెంట్ చేయాల్సిందిగా కోరుతున్నాను. వారు జీతాలు లేక యిబ్బంది పడుతున్నారు

గనుక, జీతాలు యిప్పించాల్సిందిగా కోరుతున్నాను. ఒక్కొక్కరికి దాదాపు 25, 26 వేల రూపాయల జీతం బకాయిలు వున్నాయి. మరి ఈ విషయాలను గమనించి మంత్రిగారు వారికి న్యాయం చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జి.నగేష్:- అధ్యక్షా, దినసరి వేతనాలతో పనిచేసే ఉద్యోగులు రాష్ట్రంలో దాదాపు 100 మంది వున్నారు. ఒక్క ఆదిలాబాదు జిల్లాలో 340 మందిదాకా వున్నారు. అయితే గౌరవ సభ్యులు అన్నట్లుగా చాలా రోజుల నుంచి వారికి జీతాలు రాక పోవడం వాస్తవం. కొందరికి కొన్ని నెలల వేతనాన్ని యిచ్చాము. అయితే గౌరవ సభ్యులన్నట్లు 1100 మందిని ఉద్యోగంలో క్రమబద్ధం చేయడం కష్టం. పోస్టులను బట్టి కొందరని క్రమ బద్ధం చేయడం జరుగుతుంది.

శ్రీ పి.పురుషోత్తమరావు:- ఆదిలాబాదులో చాలా మంది వున్నారు. వారికి మీరు యిప్పుడు యిక్కడ హామీ యివ్వాలి.

Mr.Speaker:- This is Zero-Hour. How can you demand? it is left to the Government. You cannot compel. Please take your seat.

(Interruptions)

I cannot ask the Government. If Govt. is willing they can answer.

శ్రీ జి.నగేష్:- అధ్యక్షా, దాదాపు 1100 మంది యిలాంటి ఉద్యోగులు వున్నారు. వారందరినీ రెగ్యులరైజ్ చేయడం కుదరదు. ఎందుకంటే అన్ని పోస్టులు ఆశ్రమ పాఠశాలల్లో, హాస్టల్స్‌లో లేవు. ఖాళీ పోస్టులు వున్నవాటిని భర్తీ చేస్తాము. మిగతా వారిని క్రమబద్ధం చేయడం గురించి ఆలోచిస్తాము.

10.30 ఉ. శ్రీ జి.హనుమంతరావు (ఖానాపూర్):- అధ్యక్షా, ఆదిలాబాదు జిల్లాలో ఉన్నటువంటి సింగరేణి కాలరీస్ యాజమాన్యంయొక్క నిర్లక్ష్య వైఖరి, కుంభకోణ భాగవతం గురించి చెపుతున్నాను. ముఖ్యంగా జులై నుండి ఆగస్టు 31 తేదీ వరకు వివిధ స్టేజీలలో అక్కడ జరుగుతున్నటువంటి కుంభకోణాలు గురించి పత్రికల వారు వెలుగులోకి తీసుకొచ్చారు. జులై 2వ తేదీ నాడు దాదాపు 25 లక్షల ఖరీదు చేస్తే ఎక్స్‌రే మొబైల్ నక్సలైట్లు తగలపెట్టడం జరిగింది. ఆ వ్యాన్ రవీంద్రఖనీ కార్మికులయొక్క ఆరోగ్య స్థితిగతులను పరీక్షచేసి తీసుకొని వెళ్ళేవ్యాన్ 5 సంవత్సరాలు క్రితం తీసుకొని వెళ్ళి ఆరోగ్య పరీక్షలు జరిపిన తరువాత అక్కడనే అడవులలో వదిలి పెట్టి రావడంవల్ల దానిని నక్సలైట్లు తగలపెట్టారు. సింగరేణి యాజమాన్యం, కార్మికుల ఆరోగ్య పరీక్ష జరిపిన తరువాత మళ్ళీ దానిని గ్యారేజీలో పెట్టాలి. ఇవాళ బొగ్గు సరఫరా సక్రమంగా లేదని చెప్పుకొంటూనే రోజు 3, 4 లారీల బొగ్గు దొంగ రవాణా జరుగుతావున్నది.

"అడ్డాకుమ్మరపల్లిలో బొగ్గు దొంగ రవాణా అని పేపర్లో పెద్ద హెడింగ్‌లో వచ్చిన తరువాత ఆగస్టు 26వ తారీఖున ఒక లారీని పట్టుకోవడం జరిగింది. కొత్త వాహనం పాత టైర్లు" శీర్షికన ఒకటి పేపర్లో రావడం జరిగింది.

మిస్టర్ స్పీకర్:- ప్రభుత్వానికి పంపించండి.

శ్రీ జి. హనుమంతరావు:- అధ్యక్షా, ఇటువంటి కుంభకోణాలు ఇకముందు జరగకుండా ఏమైనా చర్యలు చేపడతారా అని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- అధ్యక్షా, సంబంధించిన సమాచారాన్ని ఇవ్వమనండి. దానిపైన తప్పనిసరిగా యాక్షన్ తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ ఎం. శేషగిరిరావు (బాపట్ల):- అధ్యక్షా, రాష్ట్రంలోని అన్ని సమస్యలు చర్చించే అసెంబ్లీలో రక్షిత మంచినీటి సరఫరా లేదు. క్యాంటీన్‌లో 13/- రూపాయలు పెట్టి సీసా కొనుక్కొని నీరు త్రాగుతున్నాము. హైదరాబాదులో రక్షిత మంచినీటి సరఫరా ఉన్నది. మీకు తెలుసు, 45 రోజులపాటు అసెంబ్లీ సమావేశాలు జరుగుతాయి. రక్షిత మంచినీటి ట్యాప్ లేదు. రాత్రి 10 గంటల దాకా వెట్టి చాకిరిలాగా కూర్చొంటున్నాము. కనీసం మంచి నీరు అయినా ఇప్పిస్తారా అని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

Sri P.Ashok Gajapathi Raju:- Sir, whatever water is available to the population_that is available to us. We are not different from the population. We will suffer with them and we will improve with them, Sir.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, మంచి నీరు చూశాను కాని నా అనుమానం ఏమిటంటే నీరు మొత్తం మంత్రులే త్రాగిపోతున్నారు. అందుకోసం స్కేరిసిటీ వస్తున్నది.

Sri P.Ashok Gajapathi Raju:- We do not drink anything different from what you drink.

Mr.Speaker:- Minister for Municipal Administration, it is your duty to see that water is supplied to the Assembly.

Sri T. Seetharam:- Sir, just now it is brought to the notice of the Government by the Hon'ble Member. Certainly we will rectify the position.

Sri Asaduddin Owaisi:- Speaker Sir, this is regarding Z.P.T.C co-opted members. In each district two members from minorities are indirectly elected as the Chairman is elected. The two nominated members are not paid honorarium. Secondly, whatever opinions or suggestions they have, the particular Z.P. is not implementing them. Through you I request the Government that these ZPTC members belonging to minorities should be paid honorarium and whatever suggestions they give should be implemented.

Sri P.Ashok Gajapathi Raju:- Sir, we are paying them honorarium. We will correct it if it is not paid anywhere. Their suggestions will come into democratic play.

## సభాకార్యక్రమము
## పశ్చిమగోదావరి జిల్లాలోని కాల్దారి గ్రామంలో రైతులపై జరిగిన పోలీసు కాల్పుల గురించి

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, ఆదివారం నాడు పశ్చిమ గోదావరి జిల్లాలోని రైతులు రాస్తారోకో కార్యక్రమం చేస్తుంటే వారి పైన దారుణంగా లాఠీ ఛార్జి చేయడం, టియర్‌గ్యాస్ వదలడం, వందలాదిమందిని అరెస్టు చేయడం జరిగింది. వారిని పరామర్శించడానికి నేను, శ్రీ బాపిరాజుగారు, శ్రీ సాంబయ్యగారు కలసి అక్కడికి వెళ్ళడం జరిగింది. అక్కడ రైతులు బందు పిలుపు ఇస్తే ఉండ్రాజవరం మండలంలోని కాల్దారి గ్రామంలోని రైతులు శాంతియుతంగా బందులో పాల్గొనడం జరిగింది. అక్కడ ఒక బస్సు వెళ్తూ ఉంటే బస్సు నడవకూడదని ఆపడం జరిగింది. తరువాత తణుకు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కృష్ణప్రసాదు, ఉండ్రాజవరం సబ్‌ఇన్‌స్పెక్టర్ శివాజీరాజు ఇద్దరు కలసి జీపులో వెళ్ళి లాఠీచార్జి, బాష్పవాయువు, ప్రయోగించకుండా, ఏమీ హెచ్చరిక చేయకుండా వారిని కాల్చి చంపడం జరిగింది. రామచంద్రరావు, కృష్ణారావు అక్కడికక్కడే చనిపోవడం జరిగింది. రామచంద్రరావుకు తూటా కాల్చినప్పుడు కాలికి దెబ్బతగిలితే సర్కిల్ ఇన్‌స్పెక్టర్, సబ్ ఇన్‌స్పెక్టరు ఇద్దరు కలసి అతని తల లేపి కాల్చడం జరిగింది. ఆ విధంగా అక్కడికక్కడే చనిపోవడం జరిగింది. ఇంకా 15 మందికి తూటాలు తగిలితే వారందరిని దారుణంగా జంతువు చనిపోయిన తరువాత ఏవిధంగా జీపులో వేసుకొని వెళతారో ఆ విధంగా వారిని తణుకు హాస్పటల్‌కు కాకుండా కాకినాడ హాస్పటల్‌కు తీసుకువెళ్ళడం జరిగింది. విద్యుత్ ఛార్జీలపైన, నీటితీరువా పైన చేపల చెరువులు, రొయ్యల చెరువులపైన వేసిన పన్నులను చాలా మంది రైతులు ఖండించడం జరిగింది. దీని విషయంలో మొన్న శుక్రవారం నాడు ముఖ్యమంత్రిగారు రైతులను పిలపించి వారితో చర్చించినప్పుడు ఒక వర్గంవారు దీనిని

మేము ఒప్పుకోమని చెప్పడం జరిగింది. ఒక వర్గం వారికి ముఖ్యమంత్రిగారు కొన్ని ఆశలు పెట్టి వారిని ఒప్పించి మరి దానిని ఖండించినప్పటికి, రైతులలో, ప్రజలలో ఎంత తీవ్ర అసంతృప్తి ఉన్నదో దానిని మీ దృష్టికి తీసుకొస్తున్నాను. ముఖ్యమంత్రిగారు చెపుతూ ఉన్నారు

10.40 ఉ. మేము, కాంగ్రెస్ వారము రెచ్చగొడుతున్నామని చెప్పడం జరుగుతూ ఉంది. దీనిని మేము రెచ్చగొట్టడం కాదు, వారిని పిలిచి ప్రభుత్వం ముఖ్యమంత్రిగారు రెచ్చగొడుతున్నారని మనవి చేస్తున్నాను. ఈ కాల్దారి గ్రామములో ఏదైతే ఫైరింగ్ జరిగిందో అక్కడ రైతు సంఘం అధ్యక్షుడు, కార్యదర్శి సీతారామస్వామిగారు కూడా నేను ఏలూరు హాస్పిటల్‌కి వెళ్ళినప్పుడు వారు కూడా ఉండిరి. అక్కడికి కూడా రావడం జరిగింది. ముఖ్యమంత్రిగారు రైతు సంఘాలను పిలిచారు. పిలిపించినప్పుడు వారితో చర్చించిన తరువాత, వారిని తృప్తి పరిచేది ఉండె. ఒక వర్గం వారు ఒప్పుకున్నారు. ఒక వర్గం వారు ఒప్పుకోకపోతే దీనిని కాంగ్రెస్ వారు రెచ్చగొడుతున్నారు అన్నారు. ఇది పశ్చిమ గోదావరి జిల్లాలోనే జరుగుతోంది. అక్కడ ఉన్న మంత్రి ఏమి చేస్తున్నారు. అక్కడ ఉన్న ఎమ్.ఎల్.ఏస్ ఏమి చేస్తున్నారు, అక్కడ ఉన్న పోలీసు వారు ఏమి చేస్తున్నారు అంటే ఈ మాటలు ముఖ్యమంత్రిగారు అన్న మాటలు బట్టి వారు అసెంబ్లీలో చెప్పడం జరిగింది. రైతుల పైన లాఠీ ఛార్జి కాని, ఎటువంటి చర్యలు కాని తీసుకోవడం జరుగదు, వారి మీద పెట్టిన కేసులు విత్‌డ్రా చేయడం జరుగుతుందని వారిని వదలిపెట్టడం జరుగుతుందని చెప్పారు. ముఖ్యమంత్రిగారు చెప్పిన తరువాత కూడా రెండవ రోజే అక్కడ ఫైరింగ్ చేయడం జరిగింది. అక్కడ ఫైరింగ్ జరిగిందని తెలియగానే నేను, బాపిరాజుగారు, సాంబయ్యగారు, పాలడుగు వెంకట్రావుగారు మేము వెంటనే వెళ్ళాము. కాల్దారి గ్రామానికి జిల్లా కలక్టర్‌గాని, ఎస్.పి. గాని రాలేదు. మేమే మొదట అక్కడకి వెళ్ళడం జరిగింది. అక్కడ ప్రజలు చాలా బాధాకరంగా, కోపముతో ఉండిరి. అటువంటి వారిని మేము ఆపి ఓదార్చాము. ఏ.సి.ఐ., ఎస్.ఐ ఎవరయితే ఫైరింగ్ చేశారో, చంపిన తరువాత వారు ఆ గ్రామములోనే ఉండి ఇంట్లోంచి ఏ రైతానా బయటకు వెళ్ళినట్లయితే మీ అందరికి ఇదే గతి పడుతుందని బెదిరించడం జరిగిందని మీ దృష్టికి తెస్తున్నాను. అటువంటి సమయములో మేము వెళ్ళి ప్రజలను ఓదార్చి, ఆవేశాలకు పోకుండా చేయడం జరిగింది. ఎంతోసేపు అయిన తరువాత అక్కడికి కలక్టర్, ఎస్.పి రావడం జరిగింది. వారు వచ్చిన తరువాత రైతు సంఘం అధ్యక్షులు సీతారామస్వామిగారు మమ్ములను రమ్మని ఒక సభ ఏర్పాటు చేసి మాట్లాడమంటే అక్కడ కలక్టర్ ఏవిధంగా మాట్లాడారు అంటే ఆశ్చర్యకరంగా ఉంది. కలక్టర్‌గారే స్వయంగా చెప్పడం జరిగింది. ప్రజలు నిలదీసి అడగడం జరిగింది. అక్కడ ఎస్.పి. గారిని కాని, అధికారులను గాని వెళ్ళనీయకుండా ఆపడం జరిగిందని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. అక్కడ ఎస్.పికి ఫోన్ చేసి ఇట్లా ఫైరింగ్ జరిగింది అంటే వీరికి ఏ పార్టీకి సంబంధం ఉందని అడిగారు. జిల్లా కలక్టర్‌ను ప్రజలంతా నిలదీసి అడిగితే ఎమ్.ఆర్.వో. కాని, ఆర్.డి.వో. కాని ఎవరం ఫైరింగ్‌కు పర్మిషన్ ఇవ్వలేదని చెప్పడం జరిగింది. కాని కలక్టర్‌గారు ఏమి చెపుతారు అంటే వారికి ఒక లక్ష రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇస్తాము మేము, తెలుగుదేశం పార్టీ తరపున ముఖ్యమంత్రిగారు రు.1.50 లోను ఇస్తారు అంటే నేను మీ ద్వారా మనవి చేసేది ఏమిటంటే ఈ కలక్టర్‌గారు తెలుగుదేశం పార్టీ తొత్తా. తెలుగుదేశం పార్టీది ఏదైనా ఉన్నప్పుడు ముఖ్యమంత్రిగారి తరఫున.

హోమ్ వారు ఇచ్చారు అంటే ఈరోజు కొంతమంది కలక్టర్స్, ఐ.పి.ఎస్. ఆఫీసర్స్ తెలుగు దేశం తొత్తులుగా ఉన్న దిక్కుకెళ్లి ఈ విధంగా అమాయకులైన రైతుల పైన, కార్మికుల పైన, పేద ప్రజల పైన కాంగ్రెస్ కార్యకర్తల పైన ఇటువంటి అత్యాచారాలు జరుగుతున్నాయి అని నేను మీ దృష్టికి తీసుకువస్తున్నారు.

(ఇంటరప్షన్స్)

Sri .P.Ashok Gajapathi Raju:- Sir, it is not correct to cast aspersions on the officers...

శ్రీ పి.జనార్ధనరెడ్డి:- మీరు కనుక్కోవచ్చు. నేను ఏదైతే మాట్లాడుతున్నానో అక్కడ ఉన్న రైతులు, ప్రజలు టి.వి. ద్వారా చూస్తూ ఉంటారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- గౌరవం అనేది ఇచ్చిపుచ్చుకోవడం మంచిది. నేను ఇంతకు మునుపు కూడా ఎన్నో మాటలు మాట్లాడినా గమ్మున కూర్చుంటున్నాను. ఎందుకంటే సభ్యత తెలియకపోతే మనము ఏమీ చేయలేము కాబట్టి గుమ్మున కూర్చుంటున్నాము. ఐ.పి.ఎస్. ఆఫీసర్స్ మొత్తం తెలుగుదేశం పార్టీ తొత్తులనే విధంగా మాట్లాడడం మర్యాద కాదు. ఎందుకంటే....

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:- కొంతమంది అన్నాను....

(ఇంటరప్షన్స్)

ఈ వేళ వెడతాను అన్నాడు ఆ మంత్రి ఎందుకు పోలేదు?

Mr.Speaker:- Chief Minister is on his legs .. Let him reply.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు:- ఎందుకంటే గౌరవసభ్యులు ఉన్నారు. ఫ్లోర్ లీడర్స్ ఉన్నారు. నేను నిన్న ఉదయం కలక్టర్‌తో మాట్లాడాను. నిన్న మధ్యాహ్నం మాట్లాడాను, నిన్న సాయంత్రం మాట్లాడాను. నేను కలక్టర్‌కి చెప్పింది-ఏమిటంటే ఇంతవరకు మేగ్జిమమ్ ఒక లక్ష రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇచ్చాము. ఆ లక్ష మీరు చెప్పండి, రైతులు ఇంకా పేద అయి ఉంటే మా పార్టీపరంగా ఒక లక్ష నుంచి రెండు లక్షల వరకు ఇస్తాము, మీరు కన్‌వీన్స్ చేయండని చెప్పే మాట పార్టీపరంగా, మీ మాదిరిగా గవర్నమెంటు డబ్బులను దుర్వినియోగం చేయాలని చెప్పి మేము అనుకోవడం లేదు. ఎన్నో సార్లు జరిగింది. మీరు

10 వేలు 20 వేలు ఎక్స్‌గ్రేషియా ఇచ్చారు. కాని నేను రెండు లక్షలు పార్టీపరంగా ఇస్తాము, ఆ విషయం కూడా తెలియజేయమని అన్నాను కాని, దానిలో మీరు కూడా ఇవ్వండి ఈ విషయములో కలక్టర్‌కు తెలియజెయ్యండి. ఇది పద్ధతి కాదు. ఇది మాట్లాడి మీరు ఏదో గొప్పగా చేసుకుందాము అంటే ఇది మంచి విషయం కాదని కూడా మీకు తెలియజేస్తున్నాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- పార్టీపరంగా ఇస్తే వారి మంత్రిని పంపించి ఎనౌన్స్ చేపించాలి, వారి ఎమ్.ఎల్.ఏ లను పంపించి ఎనౌన్స్ చేసించాలి, వారి ఆఫీసు సెక్రటరీని పంపించాలి. కలక్టర్‌గారు పార్టీ పేరు తీసుకొని ఆయన మాట్లాడిన మాటలు అక్కడ టీ.వి వారు ఉన్నారు, కవర్ చేశారు, తెప్పించుకొని చూడమని ముఖ్యమంత్రిగారికి మనవి చేస్తున్నాను. కొంతమంది ఐ.పి.ఎస్., ఐ.ఏ.ఎస్. అధికారులు కాని తెలుగుదేశం తొత్తులుగా అయినారని ఇప్పుడు కూడా నేను చెపుతున్నాను. అందుకనే ఈ విధంగా జరుగుతూ ఉంది.

(ఇంటరప్షన్స్)

Mr.Speaker:- Please conclude.. They are not members of House ...

(ఇంరప్షన్స్)

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:- మీ బండారం బయటపడుతుంది. లేకపోతే ఆస్తులు ఎట్లా సంపాదించారు, అవి ఎన్నీ తెలుసు మాకు ...

Sri P.Ashok Gajapathi Raju:- Speaker Sir, the district administration is part of the Government. It functions as a unit of the Government, but not of any political party. Sir, casting aspersions on them like this uniformly and condemning everyone is totally incorrect. It is unbecoming of a person who claims to be a group leader of a political party, Sir. You may kindly ask him not to go about like this. This is incorrect. It gives wrong meassage and it is not a democratic practice, Sir.

Mr.Speaker:- They are not members of the House. I.A.S. and I.P.S. Officers do not have any opportunity to defend.

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:- అక్కడ ఉండే ప్రజలు చెప్పిన విషయం నేను మీ దృష్టికి తెస్తున్నాను.

Mr.Speaker:- I.A.S. and I.P.S. officers are not members of the House. They do not have any opportunity to defend them selves.

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:- అక్కడ జరిగిన సంఘటన దగ్గర కలక్టర్ ఎవరయితే ఉన్నారో ఆయన ఏవిధంగా ప్రవర్తించాడో దానిని నేను కండెమ్ చేయడం జరిగింది. అక్కడే చెప్పడం జరిగింది. ఆ కలక్టర్ ఎదుటే చెప్పడం జరిగింది...

Mr.Speaker:- Don't generalise..

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:- మేము మాట్లాడే సాంప్రదాయం గురించి, మా ప్రవర్తన గురించి ముఖ్యమంత్రిగారు చెపుతున్నారు. ఈ టి.వి. ద్వారా రాష్ట్ర ప్రజలు అంతా చూస్తున్నారు. మొన్న ఆదివారం నాడు జరిగిన లాఠీ ఛార్జి గురించి మా పార్టీ తరపున మేము మొట్టమొదటే అక్కడికి వెళ్ళడం జరిగింది....

(ఇంటరప్షన్స్)

అంతేకాకుండా ఫైరింగ్ జరిగితే మొట్టమొదటిసారిగా మేమే వెళ్ళడం జరిగింది. మా కాంగ్రెస్ పార్టీ తరుఫున మేమే మొట్టమొదట వెళ్ళడం జరుగుతూ ఉంది. ప్రజలు అందరు చూస్తున్నారు. ఎవరు ఏమి చేస్తున్నారో, ముఖ్యమంత్రిగారు మా గురించి ఏమి మాట్లాడుతున్నాడో, ముఖ్యమంత్రిగారి గురించి మేము ఏమి మాట్లాడుతున్నామో ప్రజలంతా ఒక కంట కనిపెడుతున్నారు. మాకు మీ సర్టిఫికేట్ ఎప్పుడూ అవసరం లేదు. మేము మంచి చేస్తున్నామో. చెడు చేస్తున్నామో అనేది ప్రజల సర్టిఫికేట్ మాకు కావాలి.

(Interruptions from Telugu Desam Members)

Mr.Speaker:- I will give you opportunity .. Please take your seats ... Please conclude .... I will permit you ...

10.50 ఉ. శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా ...

(ఇంటరప్షన్స్)

ఒక గౌరవ సభ్యుడు:- మీరు ముఖ్యమంత్రిని మార్చడానికి 300 మందిని చంపారు.....

మిస్టర్ స్పీకర్:- ప్లీజ్ టేక్ యువర్ సీట్..

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- దానికి సంబంధించి ఎంక్వయిరీ వేశాము. దాని మీద రిపోర్టు వచ్చింది. మీ ప్రభుత్వం వుంది, దానిపై చర్యలు తీసుకోండి జుడిషియల్ ఎంక్వయిరీ వేయడం జరిగింది. సార్, వారికి ధైర్యం వుంటే, చర్య తీసుకోండి. వట్టి మాటలు మాట్లాడకూడదని చెప్పండి. నేను మనవి చేసేది ఏమిటంటే ఆ రైతులు యొక్క ఆందోళన ఎంత సీరియస్‌గా వుందో చెప్పదలచుకున్నాను. ఇంకా 9 మందిని కాకినాడ హాస్పటల్‌లో పెట్టారు. మేము అదే రాత్రి (మూడవ తారీఖున) 11 గంటలకు వెళ్ళి వచ్చాము. పేషంట్స్ అందరిని చూశాము. నేను మనవి చేసేది ఏమిటంటే, కలక్టరుగారు ఏమి ఎనౌన్సు చేశారు? చనిపోయినవారికి లక్షరూపాయలు ఇస్తామన్నారు. ట్రీట్‌మెంట్ ఇస్తామన్నారు. ఎటువంటి మందులు లేవు. ట్రీట్‌మెంటు సరిగా లేదు. హోం మినిష్టరుగారు సూపరింటెండెంటుతో మాట్లాడానని చెప్పారు. ఏలూరు హాస్పిటల్‌గాని, కాకినాడ హాస్పిటల్‌లోగాని వాడు వారి పడుకొన్న మంచాలు రక్తంతో కారుతుంటే వారిని చూసి వెళ్ళారని మీ దృష్టికి తెస్తున్నాను. అందులో అడ్మిట్ అయినవారు ఇంకా ముగ్గురుచావు బ్రతుకుల్లో వున్నారు రైతుల పైన వేసిన పన్నులు ....

మిస్టర్ స్పీకర్:- ప్లీజ్ కంక్లూడ్ ...

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మీ ద్వారా మనవి చేసేది ఏమిటంటే, యీ ప్రజలపై వేసిన పన్నులు, నీటితీరువాగాని, రెండు రూపాయల కిలో బియ్యం రు. 3-50 చేయడం కాని యివి ప్రజలపై తీవ్రమైన భారం పడుతుంది. వారిలో తీవ్రమైన ఆందోళన వుంది. సి.పి.ఐ. వారు ధర్నా చేశారు. కలక్టరుగారి ఆఫీసుకు వెళ్ళారు. నేను అనడం లేదు - కల్ధారిలో వున్న రైతులు అంటున్నారు యీ మాటలు - వెస్టు గోదావరిలో అంటున్నారు.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:– ఐ విల్ కంట్రోల్‌ది హౌసు .... ప్లీజ్ టేక్ యువర్ సీట్స్ .... ఐవిల్ గివ్ యు పర్మిషన్. నా పర్మిషన్ లేకుండా మాట్లాడకూడదు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– గాయాలైనవారు తీవ్రంగా బాధపడుతున్నారు వారికి ఏదైనా సూపర్ స్పెషాలిటీస్ ఆసుపత్రిలో అడ్మిట్‌చేయండి? గవర్నమెంటు హాస్పిటల్స్‌లో సరైన ట్రీట్‌మెంటుకు మందులు లేవు. చనిపోయినవారికి లక్షరూపాయలు ఇస్తామన్నారు. గాయాలు అయినవారికి ఏమీ ఎనౌన్స్ చేయలేదు. ఈరోజు ముఖ్యమంత్రిగారు రైతులకు ఎన్నో వాగ్దానాలు చేశారు. వేరే రాష్ట్రాలకు పోయి దేశానికి ఎలక్షన్స్ ముందు యివన్నీ చెప్పారు. ఇటువంటి వాగ్దానాలు చేసినట్లయితే, లాఠీ ఛార్జి చేస్తున్నారు .....

(ఇంటరప్షన్స్)

శ్రీ టి. సత్యనారాయణ మూర్తి:– అధ్యక్షా, 300 మందిని చంపారు....

శ శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:– గవర్నమెంటు మీద వుంది. చర్య తీసుకోండి?

మిస్టర్ స్పీకర్:– ప్లీజ్ కంక్లూడ్.

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:– రైతులు కాల్పులకు గురైనదానికి, చనిపోయిన దానికి, దీనికంతటికి ముఖ్యమంత్రిగారే బాధ్యులు. ముఖ్యమంత్రిగారే రెచ్చ గొడుతున్నారు. ఈ విధంగా జరిగిన దానికి ముఖ్యమంత్రిగారే బాధ్యులు. పోలీసు అధికారులను ఇతరులను వెంటనే శిక్షించాలని మీద్వారా కోరుచున్నాను. వెంటనే పెంచిన పన్నులను రద్దుచేయాలి. ఇప్పుడు అయినా తెలుసుకోండి. ప్రజలు వారి ప్రాణాలను త్యాగం చేస్తున్నారు – పన్నులను విత్‌డ్రా చేయాలని కోరుచున్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ వంకా సత్యనారాయణ:– కాల్దారి గ్రామం మా స్వంత గ్రామం ప్రక్కనే వున్న గ్రామం. వేలివెన్నుతో కూడా డైరెక్టు కాంటాక్టుతో వున్నాను. ఇక్కడ, దురదృష్టం ఏమిటంటే, ఆ కాల్దారి వేలవేన్న సత్యవాడ గ్రామ ప్రజలు చాలా సౌమ్యులు. ఆ రైతాంగం అంతా అగ్రెస్సివ్ నేచర్ వున్నవారు కారు. అసలు మా గ్రామాల్లో క్రిమినల్ కేసు వుండదు. అక్కడే పరిష్కారం చేస్తారు. అతి ప్రశాంతమైన గ్రామాలు అవి. అధ్యక్ష మహాశయా, ఇంత దురదృష్టకరమైన పరిస్థితి ఎందుకు వచ్చిందో నాకు అర్థం కావడం లేదు. నేను వచ్చే ముందు సర్కిల్ ఇన్‌స్పెక్టరుతో ఫోన్‌చేసి యీ ఉద్యమంతో మీరు చాలా జాగ్రత్తగా వుండాలని, ఎక్కడా ప్రొవొక్‌చేయకుండా సాఫీగా చూసి సహాయం చేయండి అని చెప్పాను. ఎం.ఎల్.ఏలుకూడా ఎవరు రావడానికి వీలు లేదు. రాజకీయ నాయకులు కూడా ఎవరూ యీ సంఘంలో చేరడానికి వీలు లేదని అన్ని రాజకీయ పార్టీలు, నాయకులు ఎం.ఎల్.ఏ.గాని

దరిదాపులకు రానీయడం లేదు. కొంత రహస్యంగా యీ ఉద్యమం నడుపుతున్న మాట వాస్తవం. జుడిషియల్ ఎంక్వయిరి వేశారు. కాబట్టి అన్నీ బయట పడతాయి. భవిష్యత్తులో యిటువంటి చర్య జరగకుండా వుంటుంది. ఏమైనా అక్కడ కాల్చి కొడుతున్నారు. మా పార్టీ తరఫున సానుభూతిని తెలియచేశారు. అదే సందర్భంలో అన్‌సోషల్ ఎలిమెంట్సు వున్నాయి. ఇది చాలా సెన్సిటివ్ సబ్జెక్టు. దీన్ని ప్రక్కదారులు పట్టించే శక్తులు సహజంగా ఉద్యమంలో వుంటాయి. అటువంటి రాంగ్ డైరెక్షన్ వైపు పోకుండా ఉద్యమకారులు కూడా జాగ్రత్తగా వుండాలి. పోలీసులు కూడా ఏ పరిస్థితులలో కూడా ఎక్సెస్‌గా రియాక్టు కావడానికి వీలు లేదు. అటువంటి డైరెక్షన్ యిచ్చి వుంటే, ఇంత తీవ్రంగా వుండేది కాదు. పారిపోయిన వారిని లాఠీ ఛార్జి చేశారు. నేను 'ఈ' టీవిలో చూశాను. యిటువంటి కార్యక్రమం పోలీసులు చేయకూడదని డైరక్షన్ యివ్వాలి. అలాగే ఆ ప్రాంతం రైతాంగం ఎందుకు రెచ్చిపోయారో, కారణాలు ఏమిటో తెలుసుకోవాలి. వారు చాలా శాంతిస్వభావులు, ఎక్కువ భాగం మంది రైతులే అక్కడ పంపుసెట్లు కూడా లేవు, అది సానుభూతి ఉద్యమం అందుచేత మనవి చేస్తున్నాను. ఆ రైతులు ప్రభుత్వానికి సపోర్టు చేసేవారని మీకు మనవి చేస్తున్నాను. ప్రొవొకేషన్‌కు కారణం ఏమిటో సీరియస్‌గా తెలుసుకోవాలని, అదేరకంగా పోలీసులకు డైరెక్షన్ ఇవ్వాలి. ప్రక్కదారిని పట్టించే శక్తులు కొన్ని ఉన్నాయి. అన్ని రాజకీయ పార్టీలు కూడా రాజకీయం చేయకుండా యీ సమస్యను శాంతియుతంగా పరిష్కారం చేయడానికి కృషిచేయాలని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

11.00 ఉ. శ్రీ బి. వెంకటేశ్వరరావు (మధిర):- అధ్యక్షా, నిన్న ఈ కాల్పులు జరిగిన తరువాత సాయంకాలం హోంశాఖామాత్యులు ప్రకటన చేసిన తరువాత చర్చ జరిగింది ఆ సందర్భంలో మేము కూడా మాట్లాడాము. ప్రభుత్వం న్యాయ విచారణకు ఆదేశించడం, ఎక్స్ గ్రేషియా ప్రకటించడం ఈ కాల్పులకు బాధ్యులైన ఉద్యోగస్థులను సస్పెండ్ చేయడం, దానితోబాటు అరెస్టు చేసి కేసు కూడా పెట్టడం మంచిదే. ప్రభుత్వం మ్యాగ్నిమమ్ చేసింది, మంచిదేనని నేను అనుకుంటున్నాను. కాని మంత్రులు ఏమీ అనుకోవద్దు. ప్రభుత్వ యంత్రాంగం న్యూట్రల్‌గా ఉండాలి. ఐ.ఎ.ఎస్. ఐ.పి.ఎస్ ఆఫీసర్లను మనం నిందించడం సరయినది కాదు. కొందరయినా, ఎవరయినా న్యూట్రల్‌గా ఉండాలి. ఈ ప్రభుత్వ యంత్రాంగం స్వార్థ కోసం ఎవరు వాడుకున్నా తప్పు. అది సరయినది కాదు. అలాంటి కామెంట్స్ మనకు నష్టం. వారిని సహృదయంతో అర్థం చేసుకోవాలి. ముఖ్యమంత్రి గారు చేసిన ప్రకటన కాని ఆ తరువాత జరిగిన పరిణామాలు కాని సమస్యలు చల్లార్చే విధంగా లేవు. అంతే రెచ్చగొట్టే విధంగా ఉన్నాయని నా అభిప్రాయం కాదు. నిన్న ముఖ్యమంత్రిగారు చెబుతూ ఏవో శక్తులు పక్కదారి పట్టిస్తున్నాయని అంటున్నారు. నేను సవినయంగా ముఖ్యమంత్రిగారికి మనవి చేస్తున్నాను. ప్రభుత్వాన్ని ఆలోచించమని మేము మీ స్నేహితులం. మీ ప్రభుత్వం కొనసాగాలని కోరుకునే వారం. ఎప్పటికీ స్నేహంగానే ఉంటాము. స్నేహపూర్వకంగా ఇచ్చే సలహాలను పాటించండి. మీరు

వేసిన పన్నులు రాష్ట్రాభివృద్ధి కోసమేనని అర్థం చేసుకుంటాము. ఓవర్ నైట్ బాగుపడేది కాదన్నది ఒక్కటే సమస్య. 47 సంవత్సరాలుగా కాంగ్రెస్ పరిపాలన ఫలితంగా ఈ దేశం అధ్వాన్నమైంది. ఆ పాప ఫలితమే ఈ రాష్ట్రాల మీద పడిందన్న విషయం వాస్తవం. అయితే ఓవర్‌నైట్ బాగు చేస్తామన్న పేరుతో ఆ వైపు నుంచి ప్రయాణం చేయడం మంచిది. కాదు. మరొకసారి మీరు ఆలోచించండి. దయచేసి మీరు చెప్పుకోండి. మేము చెప్పేదానికి మీరు చెప్పండి. మా రియాక్షన్ మేము చెప్పాలి. మీరు వేసిన పన్నులు వల్ల ఉద్యమిస్తున్నారు, తప్ప రైతులు ఏదో వేడుకగా, ఎవరో ఏదో చెబితే వస్తున్నది కాదు. ఉపయోగించుకుంటున్నారు ప్రతిపక్షాలు. ఇలాంటి అవకాశం వస్తే ప్రభుత్వం పక్షం మీద బురద చల్లడానికి ప్రయత్నం చేస్తున్నారు. వేలకొద్దీ జనం ఎవరో రెచ్చగొడితే బజారుకు వస్తున్నారని భావించడం ఏ రకంగా కూడా సరయినది కాదు. ముఖ్యమంత్రి గారికి అనేక విజ్ఞప్తులు చేస్తున్నా ఇతర రాష్ట్రాలతో పోలిక తెస్తున్నారు. ఇది సరయినది కాదు. ఎవరి శైలి వారికి ఉంటుంది. వెస్ట్ బెంగాల్‌లో కరెంటు గూర్చి మీరు చెబుతున్నారు. వ్యవసాయానికి ఇచ్చే కరెంటు చాలా తక్కువ. గమనంలోకి తీసుకోండి. కాని ఇక్కడున్న పరిస్థితి వేరు. ఈ పరిణామం తెచ్చుకుంది ఎవరు ఏమిటి అన్నది నిందించడం లేదు. కాని నిన్న ఇక్కడ కొంతమంది మాట్లాడుతూ కరెంటు కాని ఇవ్వాళ కూడా ముఖ్యమంత్రి అన్నారు. వంకా సత్యనారాయణ గారు మాట్లాడుతూ ఫర్టయిల్ ల్యాండ్ అన్న మాట నిజం అని చెప్పారు. కరెంటు సమస్య లేని మాట నిజమే కాని సానుభూతి చూపుతున్నారు. మీరు వేసింది ఒక్కటే కాదు. నీటి తీరువా ఉంది. రకరకాల పన్నులున్నాయి. వీటి అన్నిటిని గూర్చి రైతులు ఆందోళన చేస్తున్నారు. కేవలం కరెంటు అనుకుంటే సరయినది కాదు. మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాను. పునరాలోచన చేయండి. అన్ని పార్టీలతో కమిటీలు వేయండి. ప్రజలేమనుకుంటున్నారో తెలుసుకోండి. తెలంగాణా, రాయలసీమ, కోస్తా ఆంధ్రాలో ప్రజల యొక్క ఆందోళన చాలా తీవ్రంగా ఉంది. మీరు గమనంలోకి తీసుకుని మా సలహాను పాటించండి. ఆలోచించండి. గౌరవంగా రియాక్ట్ కావాలి. మీరు రు.2500 కోట్లకు పన్నులు వేశారు. కొన్న యినా పునరాలోచన చేయాలని మేము కోరాము. మరొకసారి మంచిగా ఆలోచించి ఈ ఉద్యమం పక్కదారులు పట్టకుండా చూడండి. ఇదే హౌస్‌లో చెప్పాను. ఉద్యమ కారులు ఎవరయినా ప్రభుత్వ ఆస్థులు ధ్వంసం చేస్తే ప్రజలకే నష్టం. పక్క దారులు పట్టకూడదని ఈ వేదిక నుంచి విజ్ఞప్తి చేశాము. అదే ఇప్పుడు కూడా విజ్ఞప్తి చేస్తున్నాను. మేము ఎందుకు ఈ ఉద్యమాన్ని సపోర్టు చేస్తున్నాం? మీరు వేసిన పన్నులు అశాస్త్రీయంగా ఉన్నాయి. ఒక్కసారిగా రాష్ట్రం బాగు పడేది కాదు. మీరు మరొకసారి ఆలోచించండి. పాలకపక్షాన్ని కోరుతున్నాను. ముఖ్యమంత్రిగారిని ఆలోచించమని కోరుతున్నాను. నేను వేరే విషయాలకు ఏమీ పోవడం లేదు. దయచేసి మరొకసారి ఆలోచించండి. ఆత్మసంతృప్తి పడితే నష్టం వస్తుంది. ఈ రాష్ట్రం బాగు చేయడంలో మీకు ఎంత ఆందోళన ఉన్నదో ఆ ఆందాళనలో మేము పాలు పంచుకుంటాము అయితే ఈనాడు పన్నులు వేయడం ఏ రకంగా సరయినది కాదు. దీనిని పునరాలోచన చేయాలని చెప్పి నేను కోరుతున్నాను. పన్నులు ఒక రకంగా కాదు. నీటి తీరువా విద్యుచ్ఛక్తి, టియ్యం కోత అనేకం ఉన్నాయి. వాటి అన్నిటిలో కొంత మార్జిన్ ఇవ్వండి. ప్రతిపక్షాల వారితో సంప్రదించండి. మీరు ఆలోచన చేయాలని విజ్ఞప్తి చేస్తూ ఈ ఉద్యమం ఎవరు ఏ రకంగా చేసినా మంచిది కాదని చెబుతున్నాను.

(బెల్)

నేను ముగిస్తాను. అందుకని గట్టిగా మరొకసారి ఆలోచించమని మనవి చేస్తున్నాను. మొన్న రైతలను పిలిస్తే 50 వేల మంది పాల్గొన్నారు. ఏదో ప్రలోభ పెడితే వచ్చిన వారు కాదు. మీరిచ్చిన అవకాశానికి ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సిహెచ్.విద్యాసాగరరావు:- అధ్యక్షా, రైతుల మీద పోలీసులు జరిపిన కాల్పుల మీద అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇవ్వడం జరిగింది. అది బహుశా మీరు రిజెక్ట్ చేశారనుకుంటున్నాను. అంతేకాకుండా స్పెషల్ మెన్షన్‌లో అవకాశం ఇవ్వాలని కోరడం జరిగింది. రెండు నిముషాల్లో చెప్పి ముగిస్తాను.

నాలుగుయిదు రోజులుగా ఈ అంశం ప్రస్తావనకు వస్తున్నది. చివరి దశలో రైతుల ఉద్యమం సమసిపోవడానికి ముఖ్యమంత్రిగారు రెండవసారి రాష్ట్ర శాసన సభలో ఇచ్చిన హామీ మేరకు కాని, ముఖ్యమంత్రిగారు ప్రత్యేకంగా రైతు నాయకులతో జరిపిన చర్చల ఫలితంగా కాని వారియొక్క ఉద్యమాలు ఉపసంహరించుకుంటారన్న విషయం శాసనసభలో ప్రకటించడం జరిగింది. కాని దానికి భిన్నంగా రైతులు ఉద్యమం కొనసాగించారు. పోలీసులు నిన్న ఇచ్చిన స్టేట్‌మెంట్ ప్రకారం కేవలం ఉద్యమకారులు మూడు నాలుగు వందల మంది ఉన్నా కూడా ఆర్.టి.సి.బస్‌ను, రైల్వే బోగీని రక్షించడం కోసం కాల్పులు జరపడం ఏమాత్రం సమర్థనీయం కాదు, అందులో ఇద్దరు రైతులు మరణించడం మిగతా వారి పరిస్థితి క్రిటికల్‌గా ఉండడం జరిగింది. దీని పైన మంత్రి గారు జుడీషియల్ ఎంక్వయిరీ వేశారు. ఎక్స్‌గ్రేషియా ఇస్తామన్నారు. సంబంధిత పోలీసు అధికారులను శిక్షించవలసినదిగా మీ ద్వారా కోరుతున్నాను. నేను ఎందుకు పదే పదే చెబుతున్నానంటే శాసన సభలో ఈ సమస్య ఎత్తడం, ఎన్నోసార్లు బెల్ కొట్టడం మేము ఈ సబ్జెక్టును మైకులలో చెప్పడం చివరకు వాకౌట్ చేయడం ఇవన్నీ చూస్తే మాకు మాకే చాలా అసహ్యకరంగా అవమాన కరంగా ఉంది. ఇన్ని చేసినప్పటికీ ఈ శాసనసభలో, ప్రజలు ఎన్నుకున్న శాసన సభ్యునిగా ప్రతిపక్ష నాయకునిగా ముఖ్యమంత్రిగారిని కాని, అధికార పార్టీని కాని కన్విన్స్ చేయలేకపోతున్నాము. అధికార పార్టీ కూడా కనీసం సమన్వయంగా రాష్ట్ర శాసనసభ జరుగుతుంటే శాస్త్రీయ రైతుల ఉద్యమం మీద శాస్త్రీయ విశ్లేషణ ఏమీ చేయడం లేదు. మేము వాకౌట్ చేయడం మిగిలిపోతోంది. రైతులకు సందేశంగా ఈ నాడు రాష్ట్ర శాసనసభ సమావేశాల సందర్భంగా పొందుతున్నామా అన్న ఆలోచన వస్తుంది కాబట్టి శాస్త్రీయమైన విశ్లేషణ రావడం లేదు కాబట్టి ముఖ్యమంత్రిగారికి రెండు విషయాలు మనవి చేస్తాను. మొదటి నుంచి ఈ ఇస్యూ ట్యాకిల్ చేయడంలో లోపం ఉంది. అన్నిటికన్నా ప్రధానమైనది నిన్న మాధవరెడ్డిగారు చెప్పిన దానికి నేను అభ్యంతరం తెలపడం లేదు కాని ఒక ఫోటో ఆధారంగా రైతులను రెచ్చగొడుతున్నారు కాంగ్రెస్ పార్టీ వారు, బి.జె.పి వారు జండాలు ఉన్నాయని చెప్పడం జరిగింది. ఫోటో చూపించారు.

శ్రీ ఎ.మాధవరెడ్డి:- కరక్టే

శ్రీ సిహెచ్.విద్యాసాగరరావు:- కరక్టే అంటున్నారు. కరక్టయినా నాకు క్రెడిట్ ఇవ్వకండి. అధ్యక్షా, ఈనాడు రైతులు బి.జె.పి. కాంగ్రెస్ పార్టీ వారు రెచ్చగొడితే రైతాంగం మీ ఇద్దరి వైపే ఉంది మా తెలుగుదేశం పార్టీ వైపు ఒక్క రైతు కూడా లేదు అన్న విషయం మీరు చెప్పుకోవడం ఎంతో హాస్యాస్పదం. ఇది సరయినది కాదు. మీరలా చెప్పకపోయినా అది అలాగే పోతుంది. ఈనాడు రైతులు రాజకీయాలకు అతీతంగా.. Congress party or my party flag may be ther. But I am not going to get that credit.

(Interruptions)

I request the Hon'ble Speaker to provide me an apportunity to suggest sometime to the Hon'ble Chief Minister. మేము ఏదో చేస్తున్నాము రైతులు మా వెంటే ఉన్నారు, ఈ నాడు రైతాంగానికి స్ఫూర్తినిచ్చి నడిపిస్తున్నాము, మేము రెచ్చగొడుతున్నామన్న విషయం సరయినది కాదు. నేను ఎందుకు చెబుతున్నానంటే ఒక శాస్త్రీయ విశ్లేషణ చేయడం కోసం జనార్ధన రెడ్డిగారు తీవ్ర స్వరంతో మాట్లాడుతున్నారు, మేము మాట్లాడుతున్నాము కాబట్టి మమ్మల్ని కౌంటర్ చేయడానికి రెచ్చగొడుతున్నారనే పద్ధతి సరయినది కాదు. శ్వేత పత్రాలు ఇచ్చిన తరువాతే ఆలోచన వచ్చి రేట్స్ పెంచామన్నారు. మీరు వారి సలహాలు తీసుకునేటప్పుడు కూడా

(బెల్)

మీరు బెల్ కొడితే నేను కూర్చుంటాను. కాని బెల్ కొట్టక మునుపే రెండు విషయాలు ముఖ్యమంత్రి గారికి చెప్పికూర్చుంటాను. మేము వాకౌట్స్, వాకౌట్స్ చేస్తున్నాము అని

(Interruptions)

Mr.Speaker:- Let him complete. Vidyasagar Rao Garu, Please conclude. This is not the discussion. Yesterday this subject was debated at length. So please conclude.

11.00 ఉ. శ్రీ సిహెచ్.విద్యాసాగరరావు:- అధ్యక్షా, నేను కన్‌క్లూడ్ చేస్తాను. మీ నేతృత్వంలో మేము చేసిన చర్చ కాని మీ నేతృత్వంలో మనం ఇచ్చే సందేశం కాని రైతులకు ఆశాజనకంగా లేదు. ముఖ్యమంత్రిగారి నుంచి ఈ నాడు రైతులు సరయిన సందేశం ఇస్తారని ఈ ఉద్యమాలకు ఉపశమనం కలిగించడం కోసం వారు సూచన ఇస్తారని నేను చెప్పబోతున్నాను. రైతులు పార్టీకి అతీతంగా ఉద్యమాలు చేస్తున్నారు. రైతు ఉద్యమం మన వైపు తిప్పు కుంటామని ఏ రాజకీయ పార్టీ అనుకున్నా అది సరయినది

కాదు. సంతాపం తెలియజేయడానికి వారు పోతున్నారు. కాంగ్రెస్ పార్టీ మొట్టమొదటగా చేరుకున్నారంటే వారు చేరుకోడం నాకు అభ్యంతరం లేదు. అన్ని పార్టీల వారు పోతున్నారు. వారికి సంతాపం తెలియజేస్తున్నారు. వస్తున్నారు. ఏ రాజకీయపార్టీ అయిన ఇన్క్లూడింగ్ మీ రైతులను ఆకట్టుకుంటాము మా వైపు తిప్పు కుంటాము. అనడం మంచిది కాదు. రాజకీయాలకు అతీతంగా ఉద్యమాలు చేపడుతున్నారు. నిన్న మాశాము అక్కడ సంఘటన - పోలీసు అధికారులు క్యాంపెన్ చేయడం, కలక్టరు గారు ఎంతమంది అధికారులు వచ్చినా వారినందరినీ నిర్భంధించడమే కాక చివరకు సంకెళ్ళు వేసే పరిస్థితి తీసుకువచ్చారు. ఈనాడు ఏ రాజకీయ పార్టీ కూడా ఆ ఉద్యమాన్ని తమ వైపు తిప్పుకునే పరిస్థితిలో ఉంటే మంచిది కాదు. ఈనాడు ఏ రాజకీయ పార్టీ అయినా తప్పుదోవన పోయే పద్ధతిలో ఉంటే వారి చేతులకు సంకెళ్ళు వేసే పరిస్థితిలో రైతులు ఉన్నారు దీనికి శాస్త్రీయ విశ్లేషణ ఎందుకు అంటున్నానంటే ఇందుల కూడా మెసేజ్ పోయింది. బడ్జెటు కాని, శ్వేత పత్రాలు కాని ఈ చర్చల ద్వారా విద్యుచ్ఛక్తి బోర్డు 50 శాతం లాసెస్‌లో ఉంది అంటే దానికి కారణం రైతాంగం అన్న విషయం పోయింది. నేను మీ ద్వారా ముఖ్యమంత్రిగారిని కోరేది కాదు అని ఒక్కసారి రైతుకు చెప్పమని మనవిచేస్తున్నాను. మెసేజ్ మనం ఇవ్వలేకపోతున్నాము. ఎవరో కొంతమంది ఐ.ఎ.ఎస్., బ్యూరోక్రాట్స్ సంబంధిత అధికారులు మనకు ఇచ్చిన సమాచారం ఆధారంగా చేసుకుని మనం ఈ నోట్స్‌లో గాని బడ్జెటులో కాని, శ్వేత పత్రాలల్లో కాని పదేపదే విద్యుచ్ఛక్తి బోర్డుకు 50 శాతం నష్టం వస్తున్నది దానికి కారణం రైతులకు ఇచ్చే సబ్సిడీ వల్ల అన్న విషయం చెబుతున్నాం కాబట్టి ముఖ్యమంత్రి గారు శాస్త్రీయ విశ్లేషణ చేయవలసిన అవసరం ఉంది. శ్లాబ్ సిస్టం అన్నది తమిళనాడులో

(బెల్)

నన్ను పూర్తి చేయనివ్వండి. I want to suggest on two pertinent issues which are useful for the Government.

Mr.Speaker:- I have observing. Already first point is over.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- రెండు పాయింట్స్ అయిన తరువాత కన్‌క్లూడ్ చేస్తాను బెల్ కొట్టకండి సర్. కన్‌ఫ్యూజ్ చేయకండి. నేనే పాయింట్‌వైజ్ చెబుతాను. 50 శాతం నష్టం అన్నది రైతులు కారణం కాదన్న విషయం చెప్పాలి. ముఖ్యమంత్రిగారు ప్రతిసారి ఇతర రాష్ట్రాలతో పోలుస్తున్నారు. కేరళలో పోల్చి చూడండి. శ్లాబ్‌సిస్టం అన్నది తమిళనాడులో ఉద్యమం వచ్చిన తరువాత తీసివేశారు చిత్తూరులో అంజయ్యగారు కమిట్ అయిన తరువాతే శ్లాబ్ సిస్టం వచ్చింది. బోర్డు వారు మూడు జిల్లాల్లో విశ్లేషణ చేశారు.

ఏదయితే విద్యుత్ ఛార్జీలు బోర్డు వారు వసూలు చేస్తున్నారో అంత కన్నా తక్కువ విలువ గల విద్యుత్తును ఉపయోగించుకుంటున్నారని వాళ్ళ బోర్డు చెప్పింది. శ్లాబ్ సిస్టంలో వచ్చే ఆదాయం వస్తుంది ప్రభుత్వానికి. అంతకంటే తక్కువ ఉపయోగించుకుంటున్నారని బోర్డు చెప్పిన విషయం రైతులు చెప్పారు. ఈ నాడు ముఖ్యమంత్రిగారు రైతులకు చెప్పవలసి ఉంది. రైతులు బాధ్యులు కారు అని రైతుల యొక్క చర్యల వల్ల రైతుల వల్ల బోర్డు నష్టపోతోందన్న విషయం చెప్పదు. ఈనాడు బోర్డు చాలా నష్టంగా చెబుతోంది. డొమెస్టిక్ పర్పస్ కాని....

డాక్టర్ వి.సుబ్బయ్య (పలమనేరు):- క్షుణ్ణంగా రేట్లు తెలిసినట్లు వారు మాట్లాడుతున్నారు. రైతుల విషయం అంతా క్షుణ్ణంగా తెలిసినట్లే మాట్లాడుతున్నారు.

Sri Ch. Vidyasagar Rao:- If I am wrong you contradict me. నేను సత్యదూరమైన సమాచారం ఇస్తే నేను తప్పు చెబుతున్నాననుకుంటే చెప్పమనండి. నేను ముఖ్యమంత్రిగారిని క్షమార్పణ కోరుకుని సీటులో కూర్చుంటాను. రైతులకు మెసేజ్ ఇవ్వవలసిన అవసరం ఉంది. డొమెస్టిక్ యూజ్ కాని, ఇండస్ట్రియల్ కాని, కమర్షియల్ యాస్పెక్ట్‌లో కాని, ఇండస్ట్రియల్ హై టెన్షన్, లో టెన్షన్‌కు ఉపయోగించే దానిలో 40 శాతం. 40 ప్లస్ 20=60 శాతం ఈ విధంగా పోతే కేవలం 40 శాతం అవసరం ఉంది. When this is the case... మరొకసారి 50 శాతం బాధ్యులు కారన్న విషయం మనవి చేస్తున్నాను. ఇదే వాస్తవ పరిస్థితి అన్నప్పుడు వాస్తవం కాదు. విశ్లేషణ తెలుసుకున్నప్పటికీ ఇన్ని తెలిసినప్పటికీ అన్ని రాజకీయ పార్టీలను, ప్రజలను సంప్రదించిన తరువాత ట్యారిఫ్ పెంచామన్నారు. కాని నిర్ణయం మాత్రం ఏకపక్షంగా తీసుకుంటున్నారు. ప్రజలు అనుకుంటున్నారు కాబట్టి నేను మీకు మనవి చేస్తున్నాను. కర్నాటక ప్రభుత్వం రేట్స్ పెంచినప్పుడు హౌస్ కమిటీ వేశారు. ప్రభుత్వానికి ఆ ఛైర్మన్ గారు రిపోర్టు ఇస్తే ప్రభుత్వం మళ్ళీ పెంచిన తరువాత రైతులు కాని, ప్రతిపక్షాలు కాని కాదంటే హౌస్ కమిటీ వేశారు. కొన్ని కోట్ల రూపాయలు తారుమారయ్యాయి. రైతు నాయకులను పిలిస్తే వారు ఒక రిపోర్టు ఇచ్చారు. ఈ రాష్ట్రంలో కూడా మీరు మా నేతృత్వంలో అశోకగజపతిరాజుగారి నేతృత్వంలో హౌస్ కమిటీ వేసి అందులో రైతులను పిలిపించండి. రైతులు చాలా స్పష్టంగా చెప్పారు. రేటు పెంచవద్దని చెప్పడం లేదు అని వారు చెప్పడం జరిగింది. అందరికీ ఆచరణ యోగ్యంగా, ఆమోదయోగ్యంగా ఉండే విధంగా హౌస్ కమిటీ వేసి ఈ నిర్ణయం చేస్తే బాగుంటుంది. నీటి తీరువా, విద్యుత్తు ఛార్జీలు తగ్గించవలసిన అవసరం ఉంది. శాస్త్రీయ విశ్లేషణ లేదు. మనవల్ల పొరపాట్లు జరుగుతున్నాయి. కొంతమంది అధికారులు చెప్పిన దాని వల్ల తప్పుదోవలోపడుతున్నారు. రైతులు బాధ్యులు కారు. అసలు మీరు పెంచిన రేటు వల్ల ప్రతి కుటుంబం ముందుకుపోతుందో లేదోనన్న భయాందోళనలో ఉన్నది. ముఖ్యమంత్రిగారు అసలు రేటు తక్కువ చేసినప్పుడు ఆ ఆలోచన లేదు. మొదలు వచ్చిన షాక్ వల్ల వారి స్పందన ఆ విధంగా

ఉంది కాబట్టి అది చేయాలి. నేను కన్‌క్లూడ్ చేస్తాను.. నీటి తీరువా మన పక్క రాష్ట్రం కర్నాటకలో జరిగిందనే పద్ధతిని సూచన చేయడం తప్పా? దీనిలో ఈనాడు ఎలక్ట్రిసిటీ ఛార్జీలు పెంచారు. మొదలే ఒపీనియన్ తీసుకున్నప్పటికీ ఏక పక్ష నిర్ణయం తీసుకున్నట్లు భావన వచ్చింది కాబట్టి హౌస్ కమిటీ వేసి రైతు నాయకులను పిలిచి ఒక రిపోర్టు తీసుకున్న తరువాత ఈ శాసనసభా సమావేశాల లోపు, వన్ వీక్‌లో తీసుకునే అవకాశం ఉంది కాబట్టి అలా చేయండి. రెండవది. 1865 నీటి తీరువా చట్టం క్రింద వేశారు కాబట్టి ఒక చట్టం కాని, ఒక మెంబరు కాని శాస్త్రీయ పద్ధతిలో అధికారులు నివేదిక ఇవ్వాలి. ఇక చట్టం అవసరం. చట్టం తరువాత నీటి తరువా ఇవ్వాలి కాని నీటి తీరువా సరిగా లేని విషయం వాస్తవం. దానిని కూడా ఆలోచించవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. ఇవి రెండూ తగ్గించండి. హౌస్ కమిటీ వేయండి. 4, 5 రోజుల్లో నిర్ణయం తీసుకోవాలి. అంతే కాకుండా ఇప్పుడు ఎవరయితే గాయపడ్డారో వారికి మీరు ట్రీట్‌మెంట్ ఇప్పించాలి. సరయిన హాస్పిటల్‌లో ఉంచండి. మరొకసారి ఇటువంటివి పునరావృతం కాకుండా, మళ్ళీ ఇటువంటి సంఘటనలు జరగకుండా శాస్త్రీయ దృక్పథంతో ఆలోచన చేయాలని కోరుకుంటున్నాను.

11.20 ఉ. శ్రీ పి. పురుషక్షత్రమరావు:- అధ్యక్షా, రైతులపైన జరిగిన కాల్పులను గురించి నిన్న మనం చాలాసేపు చర్చించడం జరిగింది. పర్యవసానంగా ప్రభుత్వం జ్యుడిషియల్ ఎంక్వయిరీ వేయడం, పోలీసుల పట్ల సరియగు చర్య తీసుకోవడం, కాంపెన్‌జేషన్ విషయంలో సముచిత నిర్ణయం తీసుకోవడం జరిగింది. దానివల్ల ఈ సమస్యకు పరిష్కారం దొరికినట్లు కాదు. ఎంతో ఎన్‌లైటెన్డ్ ప్రాంతం అయిన కోస్తా ప్రాంతంలో ఎవరో ప్రోవాక్ చేస్తేనో ఎవరో చెబితేనో ప్రజలు యాజిటేట్ చేయరు. రాయలసీమ, తెలంగాణా ప్రాంతాలలో లీడర్స్ చెబితే ప్రజలు వినే పరిస్థితి వుంది. అక్కడి ప్రజలు, రైతులు ఒక ఆలోచనతో విచక్షణా జ్ఞానంతో కార్యక్రమాలు చేస్తారు. ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీలు, నీటితీరువా విషయంలో అక్కడి రైతులు ఆగ్రహంగా వున్న మాట వాస్తవం. ఇది చక్కగా తేటతెల్లం అవుతోంది. అక్కడి రైతుల మీద, ప్రజానీకం మీద కాల్పులు జరిగాయి. అధికారులు ఎవరయినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించవలసిన అవసరం వుంది. ఈ సమస్య పరిష్కారం కోసం వారిని పిల్చిమాట్లాడతాము. సబ్సిడీ చేస్తాము అంటే కాదు. వారిని పిలిచి మాట్లాడాము, ఒప్పుకున్నాకనే పెంచాము అనే ఆలోచనకు పోవడం మంచిది కాదు. ముఖ్యమంత్రిగారికి ఒక సలహా యివ్వదలచాను. ఎంతో నష్టదాయకంగా వున్న ఈ ధరల పెరుగుదలను ఉపసంహరించుకోవాలి. పెంచిన ధరలను తప్పకుండా రద్దు చేయాలనే ఆలోచనతో చెప్పడం జరుగుతోంది. ధరల పెరుగుదల వల్ల సామాన్య ప్రజలు మీద పెను భారం పడుతోంది. సబ్సిడీ బియ్యం ధర పెరుగుదల విద్యుత్ ఛార్జీల పెరుగుదల, నీటి తీరువా పెరుగుదల మొదలైనవి పెంచడంవల్ల ప్రజలకు ఎన్నో కష్టనష్టాలు కలుగుతున్నందున పునరాలోచన చేద్దాము. ఇప్పుడున్న క్రిటికల్ పరిస్థితిలో

పెంచిన ధరలనన్నింటినీ తీసివేస్తేనే సమస్య పరిష్కారం అవుతుంది. ఈ విషయంలో ప్రకటన ఛేయవలసిందిగా రాష్ట్ర ముఖ్యమంత్రిని తమ ద్వారా కోరుతున్నాను.

డాక్టర్ ఎస్. చంద్రమోహన్‌రెడ్డి (సర్వేపల్లి):- అధ్యక్షా, నిన్న కాల్దారి గ్రామంలో పోలీసు కాల్పులలో రైతు సోదరులు మరణించినందుకు విచారం వ్యక్తం ఛేశాము. ప్రభుత్వం వెంటనే స్పందించి అధికారులను సస్పెండ్ చేయడం, ఎక్స్‌గ్రేషియా ప్రకటించడం, శాసనసభ్యులందరూ శాసనసభలో కోరినందున జ్యుడిషియల్ ఎంక్వయిరీకి ఆర్డర్ చేయడం జరిగింది. కొన్ని ప్రతిపక్షపార్టీల వారు, ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ వారు కేవలం ప్రభుత్వమే కాల్పించింది అని ఆరోపణ ఛేస్తున్నారు. ఇది సహించరాని విషయం. గతంలో కాంగ్రెస్ హయాంలో 2-8-91 తేదీనాడు చిలకలూరిపేటలో యిద్దరు రైతులు చనిపోవడం, ఎనిమిది మంది గాయపడడం జరిగితే ఆనాడు మెజిస్టీరియల్ ఎంక్వయిరీకి మాత్రం ఆర్డర్ ఛేశారు. రు.20 వేల ఎక్స్‌గ్రేషియా యిచ్చారు. గాయపడిన వారికి రు.4 వేలు మాత్రమే యిచ్చారు. ఈనాడు రు.1 లక్ష ఎక్స్‌గ్రేషియా ప్రకటించడమే కాకుండా ముఖ్యమంత్రిగారు తీవ్రంగా సానుభూతిని తెలియజేయడం మాత్రమే కాకుండా పార్టీ తరఫున అవసరమైతే కుటుంబాలను ఆదుకుంటామని తెలియజేయడం జరిగింది. అయితే దీన్ని వక్రీకరించి, కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ లీడర్‌గారు ఒక ఐ.ఎ.యస్. ఆఫీసర్ తొత్తుగా ప్రవర్తించి ముఖ్యమంత్రి డబ్బు యిస్తున్నారని వక్రీకరించి మాట్లాడడం మంచిది కాదు. ఐ.ఎ.యస్. ఐ.పి.యస్ ఆఫీసర్లు తొత్తులుగా మారినట్లుగా వారు మాట్లాడుతున్నారు. 5-8-90 తేదీనాడు అప్పాపురంలో జరిగిన ఫైరింగ్‌లో రైతులు చనిపోవడం జరిగింది. అప్పుడు మెజిస్టీరియల్ ఎంక్వయిరీకి ఆర్డర్ ఛేయలేదు. ప్రభుత్వం పట్టించుకోలేదు. మాకు రైతుల పట్ల సానుభూతి వుంది. పెంచిన ధరల విషయంలో రైతులు పడుతున్న బాధలను అర్థం ఛేసుకొని ఒకసారి, శాసనసభ్యుల విజ్ఞప్తులను పురస్కరించుకొని మరొకసారి, మొత్తం రెండుసార్లు రేట్లు తగ్గించడం జరిగింది. ఈ ఉద్యమంలో రాజకీయ పార్టీల ప్రమేయం లేదు అని కొంతమంది మాట్లాడుతున్నారు. ముఖ్యమంత్రిగారు హార్స్‌పవర్‌కు రు.50 తగ్గించారు. గౌరవసభ్యులు బాపిరాజుగారు ఒక విషయం గుర్తు చేసుకోవాలి. ముఖ్యమంత్రిగారు తగ్గించిన రేట్ల పట్ల రైతులు కన్విన్స్ అయినట్లుగా ప్రకటించారు. ఈ ఉద్యమం వెనుక రాజకీయ హస్తం వుందనే దానికి ఒక ఉదాహరణ చెబుతాను. గౌరవసభ్యులు బాపిరాజుగారు ఆసుపత్రికి వెళ్ళినప్పుడు ఒక మాట అన్నారు. ఆసుపత్రిలో గాయాలు తగిలిన వారికి చికిత్స ఛేస్తూ వుంటే వీరిని కూడా చంపుతారు. అవసరం అయితే నేను డబ్బు యిస్తాను అని వారు ప్రకటించడం సహించరాని విషయం. ప్రభుత్వం చిత్తశుద్ధితో మరణించిన వారి కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించి, గాయపడిన వారికి ప్రత్యేక శ్రద్ధతో చికిత్స చేయిస్తూ వుంటే మిగిలిన వారిని కూడా వీరు చంపేస్తారు. నేను డబ్బు డిపాజిట్ ఛేస్తాను. చికిత్స ఛేయండి అని బాపిరాజుగారు చెప్పడం న్యాయమైన విషయం కాదు. ఈ రాష్ట్రంలో గాయపడిన వారందరికీ చికిత్స చేయించేటంత ప్రేమ బాపిరాజుగారికి వుందా అని అడుగుతున్నాను. ఇది రైతు ఉద్యమం. రాజకీయపార్టీలకు సంబంధం లేదు

అని సియల్‌పి లీడర్ అంటున్నారు. బాపిరాజుగారు 2వ తేదీ అక్కడకు చేరారు. 3వ తేదీన అంటే కాల్పులు జరిగిన తేదీన వారు అక్కడ వున్నారు. దీన్నిబట్టి ఇది రైతు ఉద్యమం కాదు. తప్పకుండా దీని వెనుక రాజకీయ పార్టీలు వున్నాయనేది అర్థం అవుతుంది. ఈనాడు ముఖ్యమంత్రిగారు వాస్తవ పరిస్థితులను, ఎలక్ట్రిసిటీ బోర్డు పరిస్థితిని నెలకు రు.37 మాత్రమే 3 హెచ్‌పి మోటర్‌కు కట్టవలసిన పరిస్థితి వుంటుందనీ 5హెచ్‌పి మోటర్‌కు రు.105 కడితే సరిపతుందని చెప్పడం జరిగింది. దాన్ని అర్థం చేసుకోకుండా రాజకీయం చేస్తున్నారు. నీటితీరువా విషయంలో గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక విషయం చెప్పారు. ఈ శాసనసభ సమావేశాలలోనే నీటితీరువా గురించి ప్రకటిస్తాను. విధాన ప్రకటన చేస్తాను అని ముఖ్యమంత్రి చెప్పిన తరువాత కూడా దాన్ని రాజకీయం చేస్తున్నారు. దయచేసి రైతుల శ్రేయస్సును కోరేవారైతే ఈ పరిస్థితి తీవ్రతరం కాకుండా కంట్రోల్ చేయడం కోసం సహకరించవలసిన అవసరం వుందని తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె.బాపిరాజు (అత్తిలి):– అధ్యక్షా, చాలా దురదృష్టం ఈనాడు. ఈ విషయం గురించి మనం మాట్లాడుకునే పరిస్థితి రావడం చాలా దురదృష్టకరం. అధ్యక్షా, నేను కాల్ధారి గ్రామం వెళ్ళాను. ఏలురులో జరిగిన లాఠీ ఛార్జి విషయంలో విచారించడానికి నేను, సాంబయ్యగారు సియల్‌పి లీడర్‌తో కలసి వెళ్ళాము. ఆసుపత్రిలో వున్న విషయం తెలసిన వెంటనే ఆ ప్రాంతాలనికి వెళ్ళాము. అక్కడ పరిస్థితి చాలా తీవ్రంగా వుంది. పోలీసులు ఒక ప్రక్కన వున్నారు. ప్రజలందరూ ఒక ప్రక్కన వున్నారు. ఆ సమయంలో మేము వెళ్ళడం జరిగింది. మేము వెళ్ళినప్పుడు రైతులు ప్రజలు మాకు ఎదురు రావడం జరిగింది. ఉభయుల మధ్య గంటలతరబడి గొడవ జరిగింది. ఏదిఏమైనప్పటికి మనం పెద్ద మనసుతో వుండాలి. ఈ సమయంలో మనం ఆవేశంతో ఆ గ్రామానికి చేటు తేసుకురాకూడదు. ఎందుకంటే ఏదైనా కష్టంవచ్చినప్పుడు సహనం చాలా అవసరం వారికి నమస్కరించి, సహకరించవలసిందిగా కోరాను. తాత్కాలికంగా ఆవేశపడినా వారు సహకరించారు. మీరు ఏరకంగా అయినా తరువాత తెలుసుకోండి, తెలుస్తుంది. అక్కడి వారు ఎంత ఆవేశంగా వున్నారో చెప్పడానికి వీలులేదు. ఎవరెవరైతే ఎక్కువ ఆవేశంతో వున్నారో వారి విషయంలో ప్రత్యేకంగా సమయం తీసుకొని, వారికి నమస్కరించి, యిది ఆవేశపడే సమయం కాదని వారికి చెబితే, వారు ఎంతో సహకరించారు. అందుకు వారంతా ఎంతో అభినందనీయులు. పరిస్థితిని కళ్ళారా చూసిన తరువాత, వారు ఆ రకంగా ఓపిక పట్టారంటే, వారి ఓపికలో నూరవ వంతు ఆలోచన, ఒపిక మనకు వున్నా ఈ రకంగా జరిగి వుండేది కాదు. వారు ఎంతో సహకరించారు. ఆఖరిలోనేను ఒక సలహా యిచ్చాను జరిగిందేదో జరిగింది. డిస్ట్రిక్ట్ మెజిస్ట్రేట్ స్పెషల్ మెజిస్ట్రేరియల్ ఎంక్వయిరీకి ఆర్డర్ వేశామని అన్నారు. అయ్యా, నేను తగినంతగా చదువుకోకపోయినా, అనేక సంవత్సరాలు పదవిలో వున్నాను. కాబట్టి మంత్రి పదవులు కూడా చేసి వున్నాను కాబట్టి పెద్ద మనసుతో అప్పీలు చేస్తున్నాను. డిస్ట్రిక్ట్ మెజిస్ట్రేట్ వున్నారు. ముందుగాలాఠీ ఛార్జీ గానీ, మరొకటి గానీ లేకుండా డైరెక్టుగా ఈరకంగా అమానుషంగా కాల్చిన పరిస్థితి గురించి సమాజంలో అందరూ చెప్పుకున్నారు. కలెక్టర్‌గారు చెప్పారు. ఆర్‌డివో గానీ, యంఆర్‌వో గానీ, జిల్లా కలెక్టర్ గారు కానీ,

డిఐజి, యస్‌పిగానీ ఎవరూ ఈ రకంగా ఆర్డర్స్ యివ్వలేదని అన్నారు. ఇంతకంటే ఎంక్వయిరీ మరేమి కావాలి? ప్రజల్లో ఏ వాతావరణం నెలకొని వుందో చూశాను. విన్నాను కాబట్టి ఒక సలహా యిస్తాను. సమస్యను చాలా జాగ్రత్తగా టేకిల్ చేయాలి. షార్టకట్ కాకూడదు. షార్టకట్ అవుతే బాగుపడాలనుకునే వారికి, ఆ ఆలోచన రావడమే తప్పు. వాళ్లకు మానవ జన్మతో సంబంధం లేనట్లే లెక్క. కలెక్టర్‌గారితో ఒక మాట అన్నాను. కలెక్టర్‌గారూ, మీరు ప్రజల్లో నెలకొని వున్న వాతావరణం చూశారు. యస్ఐ గార్కి సి ఐ గార్కి మీరు కాల్పులకు డైరెక్షన్ యివ్వలేదు. డైరెక్షన్ లేకుండా వారు కాల్చారు. ఏ రకంగా కాల్చారనేది వివరాలు తరువాత చూసుకుందాము. ముందు వారిని ముద్దాయిలుగా చేసి అరెస్టు చేసి తీసుకు వెడితే – బేడీలు వేయండని కూడా మేము అనలేదు సరిపోతుంది. తుపాకిపెట్టి కాల్చడానికి ముందు సీటులో కూర్చొని వచ్చారు. వారిని ముద్దాయిలుగా వెనుక సీటులో కూర్చోబెట్టి తీసుకు వెడితే ప్రజలు హర్షిస్తారనే ఆశ నాకు కలుగుతున్నది. అటువంటి నిర్ణయం తీసుకోండి. నాకు రూల్సు తెలియవు. పొరబాటు అవుతే క్షమించండి. రూల్స్‌కు వ్యతిరేకంగా అయినా సరే, ఎక్స్‌ట్రాఆర్డినరీ నిర్ణయం తీసుకొని, ఆ విధంగా తీసుకువెడితే ప్రజలు హర్షిస్తారు. నాకున్న అనుభవాన్ని బట్టి చెబుతున్నాను. రూల్సు ఒప్పుకోవు అని అధికారులు అన్నప్పుడు ప్రజలకు నమస్కరించి మీరు సహకరించండి. అరెస్టు చేయకుండా వుండడానికి వీలులేదు అనకండి. అధికారులు సహకరిస్తే మంచిదే. లేనట్లయితే మనం వొదిలి వేద్దాము. చట్టాన్ని మన చేతుల్లోకి తీసుకోవద్దు. దయచేసి వినండి. ఇప్పటిదాకా జరిగిన నష్టమేదో జరిగింది. లా అండ్ ఆర్డర్ మన చేతిలో లేదు. దయచేసి సహకరించండి. అని ప్రాధేయపడిన మాటలు ఈ సందర్భంగా జ్ఞాపకం చేస్తున్నాను.

అధ్యక్షా, గౌరవ సభ్యులు చంద్రమోహన్‌రెడ్డి చాలా మంచి వ్యక్తి. కొన్ని రోజులుగానే పరిచయం ఆయన నిన్న మాట్లాడిందే మరలా రిపీట్ చేస్తున్నారు. నేను ఎక్కువ సమయం మాట్లాడను. కావాలంటే ప్రత్యేకంగా వారి యింటికి వెళ్లి మాట్లాడుతాను. సమయం పాడు చేయదలచుకోలేదు. నాకు ఆ అవసరం లేదు. నేను వీరి మామ శ్రీనివాసులు రెడ్డిగారితోను, ముఖ్యమంత్రిగారితోను మాట్లాడి కన్విన్స్ చేయగలిగాను. కాబట్టి, పెద్ద

11.30 ఉ. మనసుతో స్వీకరిస్తాను. అధ్యక్షా, మొన్న నేను మాట్లాడిన మాట, ముఖ్యమంత్రిగారికి నేను నేరుగా ఏమని అడిగాను అంటే, అయ్యా, నేను ఏలూరులో వుండగా రైతులు యీరకంగా వారు ఉద్యమం చేసే సమయంలో కొద్దిమంది రైతులు వచ్చి అడిగినప్పుడు నేను వారితో వెళ్లినపుడు, కలిసినపుడు ముందు సజావుగా జరిగినప్పటికీ ఆఖరికి కొంతమంది వచ్చారు. రాజుగారూ రాజకీయాలకు అతీతంగా పెట్టుకుందాము, దయచేసి రావద్దు అని కొంత మంది కోరినప్పుడు మరికొందరు అంతలోనే వచ్చి రాజుగారూ మీరు రాకూడదా అని వారూ, వీరూ ఘర్షణ పడ్డారు. ఘర్షణ పడవద్దు అని వాలంటరీగా రోడ్డు ప్రక్కన వెళ్లి పోయాను. ఆరకంగా అయితే, యీ రకమైన మాట రావడం బాధకలుగుతా వున్నది. ఒక విషయం తమ ద్వారా చెపుతున్నాను. నా తండ్రి ఒక మాట చెప్పారు 20 సంవత్సరాల క్రితం. రెండు వర్గాలు పోరాడుతుంటె, ఒక వర్గం తరఫున సహాయం చేసి గెలిచి వచ్చినవాడు బ్రతికున్న కొడుకు చనిపోయినవారితో సమానం, రెండు వర్గాలు పోరాడుతున్నపుడు మధ్యవర్తిగా సహకరించి చనిపోతే బ్రతికున్నవాడితో

సమానమని నా చిన్న వయసులో చెప్పారు. సాధ్యమైనంతవరకు మంచి పని అయితే దూరంగా పోతాను తప్ప, చెడ్డ పనికి, ఇండైరెక్టుగా, గిల్లడానికి ఆలోచన లేదు. అందుకని ముఖ్యమంత్రిగారిని కోరినపుడు అభినందనలు చెప్తే, దయచేసి మీకు వున్న అనుభవం నాకు లేదు ముఖ్యమంత్రిగారూ. దయచేసి ఓపిక పట్టండి. నేను ముఖ్యమంత్రిగా నీకు వున్న అనుభవం లేకున్నా కొంత అనుభవాన్ని సంపాదించుకున్న మనిషిని. దయచేసి, యీ విషయంలో పునరాలోచన చేయండి. మా లీడరుగారు మొహమాటం లేకుండా రద్దు చేయాలని అన్నారు. కొంత జాగ్రత్తగా మాట్లాడితే అబెయెన్సులో పెట్టండి సార్. తరువాత రైతులు ఇప్పటి దాకా డీవియేట్ కాలేదు. రైతులను కాపాడండి. వారు రోడ్డు మీద పడడం దురదృష్టం. పునరాలోచన చేయాలని ముఖ్యమంత్రిగారి దృష్టికి కూడా తీసుకువెళ్ళాను. దురదృష్టవశాత్తూ ఆయన కూడా దానికి యీరకంగా తీసుకొని ఆఖరు మాట అన్నప్పుడు సోదరుడు ఏ రకంగా మాట్లాడారో – మీసాల గురించి – ఈ మీసాలు మెలి వేసుకున్నప్పుడు లేకపోతే యీ బాడీలో వుండవు కదా. అర్థం అయిందా అమ్మా? యీ మీసాలను ఒళ్ళు దగ్గరపెట్టుకుని పోషించుకున్న మీసాలు తప్ప, ఒళ్ళు బలిస్తే ఉంచిన మీసాలు కావు. చాలా బాధగా మాట్లాడుతున్నాను. నేను మీసాలు తీసేస్తాను అనలేదు. ముఖ్యమంత్రిగారు వెయ్యిమందితో మాట్లాడారు అని అన్నారు. యీ అభినందనలు ఆయనకు ఇవ్వడానికి, వెస్టు గోదావరి రైతులు హర్షం ప్రకటించితే, రేపు వెస్టు గోదావరి వెళ్ళిన తరువాత మీరు తగ్గించిన 50 రూపాయలకు హర్షం ప్రకటిస్తే అది నిజంగా కరెక్టు అయితే, నేను రాజకీయ దురుద్దేశ్యంతో మాట్లాడినట్లు అవుతుంది కదా? రాజకీయాల కోసం మాట్లాడినట్లు అవుతుంది కాబట్టి రాజకీయాలకు శాశ్వతంగా దూరం అవుతాను – అని పెద్ద మాటతో అన్నాను. ఛాలెంజ్ ఎక్కడ వున్నది? రైతలను దృష్టిలో పెట్టుకుని యీరకంగా మాట్లాడితే దానిని అర్థం చేసుకునే ఓపికలేకపోతే నేను ఏమి చేయాలి? దయచేసి ఎప్పుడు కూడా నేను చెప్పేది ఆవేశాలకు సభతో చోటు లేదు. కాని, విద్యాసాగరరావుగారు చెప్పినా, బోడేపూడివారు చెప్పినా, జనార్ధన్‌రెడ్డిగారు చెప్పినా, యిది ఇప్పటికైనా ఆల్‌పార్టీస్ తరఫున ఎటా పొలిటిక్స్ తీసుకుని రైతులను ఇప్పటిదాకా పొలిటిక్స్‌లోకి వెళ్ళకుండా చూడాలని, గౌరవించి యీ పన్నులను నిలుపు చేసి వారకి గౌరవాన్ని సంపాదించుకుని తగిన పన్ను వేస్తే మంచిది తప్ప – ఇంకొకసారి ఆఖరుగా చెపుతున్నాను – దురదృష్టకరమైన వాతావరణం ఏమిటంటె, సభలో మీరు చాలా కాలంగా సభ్యులుగా వున్నారు. షేరీబాద్ ప్రిసిడెంటు వున్నది. ముఖ్యమంత్రిగారికి మరొకసారి చెపుతున్నాను. ఎందుకంటె, ఒక మనిషికి క్వశ్చన్ వేసినా ముఖ్యమంత్రిగారికి క్వశ్చన్ వేసినా పాత లెక్కలు చూపి తరువాత ఒక్కరు దొరకరు.....

(ఇంటరప్షన్స్)

నేను చెప్తున్నాను. ప్లీజ్ ... అయాం టెల్లింగ్‌సార్, లెట్ దెమ్ డిపెండ్. చాలా బాధాకరమైన విషయం. కాని, వెనుకాల వుండి మాట్లాడడం ఒకరికి ఇద్దరు మాట్లాడి డిపెండ్ చేయడం మంచిది కాదు. వేరీ బ్యాడ్ ప్రిసిడెంటు అని మనవి చేసుకుంటూ....

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- ప్లీజ్ కంక్లూడ్.....

Sri K.Bapi Raju:- This is what I do not want to expect. It is my heart-burning. It is a very bad precedent. Let the pride go to the people, the ryots and the Chief Minister, but none else. మీరు ఎందుకు? సి.ఎం. గారు సమర్థించుకోలేదా అండి? తను చేసిన పనిని తాను సమర్థించుకోలేదా? వెనకాల ఎందుకు? నాలా కష్టసుఖాలు చెప్పుకోనీయండి? సి.ఎం.గారికి, మినిష్టరుగారికి సమర్థించడం వేరీ బ్యాడ్ ప్రిసిడెంటు. మనసావాచాచెప్పుకుంటూ రైతుల విషయంలో మరొకసారి ఆలోచించి పెద్ద మనసుతో దయచేసి పన్నులను తగ్గించండి? వారికి కాదు క్రెడిట్. క్రెడిట్ గోస్‌టుది పీపుల్-అండ్ చీఫ్ మినిష్టర్. అంతరాత్మసాక్షిగా ఆలోచించుకుని రేట్లను తగ్గిస్తే న్యాయం జరుగుతుందని తమద్వారా మనవి చేసుకుంటూ కూర్చుంటున్నాను.

శ్రీమతి కె.ప్రతిభాభారతి (ఎచ్చర్ల):- అధ్యక్షా, యీ రాష్ట్రం యొక్క ఫైనాన్షియల్ పొజిషన్ గురించి శ్వేతపత్రం ఎప్పుడు కూడా ఏ ముఖ్యమంత్రిగారు విడుదల చేయనటువంటి మన ముఖ్యమంత్రిగారు విడుదల చేయడం జరిగింది. ఒక స్టేటుమెంటు కూడా ఇవ్వడం దానిని అసెంబ్లీలో చర్చించడం జరిగింది. రేట్లు ఏ కారణం చేత పెంచామని చెప్పి, ఏ విధంగా పన్నులు వేయడం జరిగింది అనేటటువంటిది ముఖ్యమంత్రిగారు హౌసులోగాని, శాసనసభ్యులతోగాని, ప్రజలతో గాని పలు సందర్భాలలో కూడా విజ్ఞప్తి చేయడం జరిగింది. అందులో భాగంగానే రెండవ తారీఖున రైతు సోదరులు వచ్చారు. నమ్రతతో ముఖ్యమంత్రి గారితో చర్చ జరిగింది. వారు కన్‌విన్సు అయ్యారు. కాని, కొంతమంది దుష్టశక్తులకు యిష్టం లేదు. ఏ విధంగా కన్‌విన్సు అయ్యారు; సటిస్‌ఫై అయ్యారనే ఉద్దేశ్యంతో వారికి యిష్టం లేక, రెండవ తేదీ సాయంకాలం గౌరవనీయులైన సభ్యులు శ్రీ శ్రీ జనార్ధన్‌రెడ్డి, మిగతా సభ్యులు హుటాహుటిన వెళ్ళారు. వెళ్ళి రెచ్చగొట్టారు-కక్షతో రెచ్చగొట్టారు. రెచ్చగొట్టినకారణం చేతనే నిన్న జరిగిన సంఘటన. రెచ్చగొట్టడానికి వెళ్ళారు అని వాస్తవం కాదాయని అడుగుతున్నాను. వారు ఎందుకుసార్ - పార్టీ బ్యానర్సు పెట్టారు? రైతుల సమస్య అయితే ఆల్ పార్టీసుకి సంబంధించిన వారు వెళ్ళవచ్చుకదా? మీరు చెప్పవచ్చు మనమందరం వెళ్దామని కన్‌విన్సుచేస్తామని చెప్పవచ్చుకదా? ఆ విధంగా చేయకుండా

బ్యానర్లు పెట్టి, ఫ్లాగ్స్ పెట్టి పార్టీ పరంగా ఉద్రిక్తతను ప్రొవోక్ చేయడానికి వారు పూనుకున్నారు. ఇందువల్లనే యీ సంఘటన జరిగిందని కూడా నేను తెలియచేస్తున్నాను. అధ్యక్షా, యీ ప్రొవోక్ చేయడం అనేది కొత్త సంగతి కాదు. ఎప్పుడు కూడా వీరికి అలవాటు పోయినసారి కూడా 1989–94 వరకు వారు అధికారంలో వుండినా కూడా వారు ఈ విధంగానే చేసారు. వారికి, వారి పార్టీకి అలవాటు. ఎప్పుడు అయినాసరె. వారు ఏదైనా పార్టీలో ఒక నాయకుని మార్చాలనుకుంటె, రాష్ట్రం మీద రుద్దేస్తారు. అల్లకల్లోలం సృష్టించి ఎంతో మంది ప్రాణాలను బలి తీసుకోవడానికి వెనుకాడరు. కమ్యూనల్ రయట్స్‌ను సృష్టిస్తారు. ఒక ముఖ్యమంత్రిని మార్చడానికి 350 మందిని పొట్టన పెట్టుకున్నారు.

సృష్టిస్తారు. ఒక ముఖ్యమంత్రిని మార్చడానికి 350 మందని పొట్టన పెట్టుకున్నారు.

యీరకంగా కాల్పులు గుంటూరులో ఎన్నిసార్లు జరిగాయి? ఒక్కసారి అయినా జుడిషియల్ ఎంక్వయిరీ వేశారా? అన్నిటికంటె, 1989–94 వరకు ఎలా జరిగాయి? వినండి? యివన్ని నగ్నసత్యాలు అధ్యక్షా మీరు కూడా వున్నారు....

(ఇంటరప్షన్స్)

శ్రీ డి. నాగేందర్:– అధ్యక్షా ....

11.40 ఉ. శ్రీమతి కె. ప్రతిభాభారతి:– అధ్యక్షా, వీరికి చిత్తశుద్ధి లేదు. ఎన్నో సందర్భాల్లో వారి హయాంలో యింకా ఎక్కువ యిన్సిడెంట్స్ జరిగినా వారి ముఖ్యమంత్రిలు హౌస్‌లో ఐదు నిముషాలు కూడా కూర్చునేవారు కాదు. పట్టుమని పది నిముషాలు హౌస్‌లో కూర్చున్న సందర్భాలు లేవు. సభలో ఐదు నిముషాలు కూర్చొని 15, 20 మంది మందిమాగంధులతో వెళ్ళి పోవడం జరిగేది. మా ముఖ్యమంత్రిగారు ఉదయం ఎనిమిదిన్నర గంటలకు వచ్చి, సమావేశం అయ్యేవరకు ఉంటున్నారు. ప్రతి సమస్య విషయంలో స్పందిస్తున్నారు. చెప్పవలసిన జవాబులు చెబుతున్నారు వారు అర్థం చేసుకోవడం లేదు. కాంగ్రెస్ వారు ప్రజల కొరకు చేయలేని కార్యక్రమాలను చిత్తశుద్ధితో చేస్తూ వుంటే, ఓర్చుకోలేక బాధతో ఈ విధంగాచేస్తున్నారు. అంతేకాదు అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు నిన్న కలెక్టర్‌గారితో మూడుసార్లు మాట్లాడినట్లు చెప్పారు. ఏదైనా యిన్‌స్ట్రక్షన్స్ యివ్వాలంటే జిల్లా ఎడ్మినిస్ట్రేషన్ చూసే కలెక్టర్‌గారికి, యస్‌పిగారికి కాకుండా మరెవరికి యిన్‌స్ట్రక్షన్స్ యిస్తారు? వీరు 40 సంవత్సరాల కాలం రాష్ట్రాన్ని, దేశాన్ని ఏలి కొల్లగొట్టారు. ముఖ్యమంత్రిగారు యిన్‌స్ట్రక్షన్స్ యిచ్చినప్పుడు కలెక్టర్‌గారు తగు విధంగా స్పందించి కొన్ని చర్యలు తీసుకోవడం జరిగింది. వీరి చిత్తశుద్ధి ఎలా వుంది? అధికారులు ముఖ్యమంత్రులు ఏమీ పనులు చేయకూడదు. మంత్రులు ఏమీ కార్యక్రమాలు చేయకూడదు. వీరిలాగా అషామాషిగా తిరిగి, ప్రొవొక్ చేసి కొంతమంది పొట్టనపెట్టుకుంటే సరిపోతుంది అనే విధంగా వ్యవహరించడం చాలా విచారకరం. వారు యిప్పటికైనా బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని మనవి చేస్తున్నాను.

Sri P Janardhana Reddy:- Mr Speaker Sir మాకు అవకాశం కావాలి

Mr Speaker: First reply After reply if you want you can ask for clarifications This is only specialmention Those who have given names are given permission.

శ్రీ గాది వెంకటరెడ్డి:- దయచేసి అవకాశం యివ్వండి.

మిస్టర్ స్పీకర్:- ముఖ్యమంత్రిగారు చెప్పిన తరువాత అడగండి.

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:- ఒక్క నిముషం మాతో సాంబయ్యగారు కూడా వచ్చారు మా జండాలు వున్నాయో, లేదో చెబుతారు. డైరెక్టుగా కాకినాడ నుండి రాత్రి యిక్కడికి వచ్చాము.

Mr Speaker:- I have got several names. I will call you later Let the reply be given by the Government If you want to tell anything you can tell later. This is only special mention Leter I will permit you.

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:- సాంబయ్యగారు మాట్లాడిన తరువాత జవాబు చెబితే సరిపోతుంది.

Mr Speaker:- We will go by the system. Janardhana Reddy garu I am requesting you

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, అంత పట్టుదల ఎందుకు?

Mr Speaker: I will permit you. Not now We have to go by the system. I will definitely permit you after the reply is given by the Chief Minister.

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, ఒక్క నిముషం.

Mr Speaker: There are several names and I cannot permit everybody I will permit him (Sri U Sambaiah) later The Chief Minister is on his legs Let the Chief Minister say.

శ్రీ ఎన్ చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, ఇంతకు మునుపు బాపిరాజుగారు ఒక మాట చెప్పారు. మమ్మల్ని మేము సమర్థించుకోలేము కాబట్టి వెనకాల బెంచెస్ వారు లేచి సమర్థించడం భావ్యం కాదు అని వారు చెప్పడం జరిగింది. నేను మిమ్మల్ని ఒకటే కోరుతున్నాను. మనం అందరం ఓటర్ల ద్వారా ఎన్నుకోబడి యిక్కడికి వచ్చాము. సభలో ఏయే పార్టీల వారు ఎంతమంది వున్నారు? అందరూ తమ తమ సమస్యలను చెప్పుకోవలసిన అవసరం వుంది. ఈ హౌస్‌లో ఒత్తిడి ఎక్కువగా వుంది. మా సభ్యులు అడిగేది ఏమంటే 23 మంది కాంగ్రెస్ సభ్యులు వుంటే, వారు సభలో దామాషా ప్రకారం కాకుండా 24 గంటలూ తామే మాట్లాడతామంటే వీరందరికీ అవకాశం ఎప్పుడు రావాలనేది. లెజిస్లేచర్ పార్టీ మీటింగ్‌లోను, ఈ సమావేశంలోను మా సభ్యులు ఈ విషయం అడుగుతున్నారు. ఆ విషయం దృష్టిలో వుంచుకోవలసిందిగా తమకు విజ్ఞప్తి చేస్తున్నాను. నన్ను, ప్రభుత్వాన్ని సభ్యులు సమర్థించవలసిన అవసరం లేదు. మేము చెప్పుకోగలుగుతాము. బాధ లేదు. మా సభ్యులకు కూడా న్యాయం చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. బాపిరాజు:- నలుగురు సభ్యులు ఆ వైపు నుండి ఎక్కువగా లేచి మాట్లాడుతున్నారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఇటువైపు నుండి ఏ ఒక్కరూ మాట్లాడడం లేదు. ఈ సభలో అందరూ మాట్లాడాలి. పార్లమెంట్‌లో వున్న విధానం ప్రకారం యిక్కడ కూడా దామాషా పద్ధతి పెట్టండి. ఏ పార్టీలో ఎంతమంది సభ్యులు వున్నారో, ఎంతటైమ్ వినియోగించుకోవాలో ఫిక్స్ చేయండి. నార్మ్స్ ప్రకారం పోదాము. అందరికీ అవకాశం వచ్చే ఉద్దేశంతో మీరు చెప్పినప్పుడు మేము వింటున్నాము. గౌరవిస్తున్నాము. అదేపనిగా పెట్టుకొని 24 గంటలు తామే మాట్లాడతామని అది తమ రైట్ అని కొందరు అంటే కుదరదు. మీరు ఆలోచించాలి. మా రైట్స్ కాపాడాలి.

11.50 ఉ. శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, మా ప్రతిపక్షం వాళ్ళ హక్కుల్ని కూడ కాపాడాలి ఈ ముఖ్యమంత్రిగారు ప్రతిపక్షం ఉండకూడదనే కోరికతో ఉన్నట్లు ఉంది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- సభా సాంప్రదాయాలు, పార్లమెంట్ డెమక్రసీలో కొన్ని పద్ధతులున్నాయి. ఆ పద్ధతుల ప్రకారం నడుచుకొంటామంటే నాకేమి అబ్జక్షన్ లేదు. కౌల్ అండ్ షక్దర్‌లో కొన్ని నార్మ్స్, రూల్స్ ఉన్నాయి. వాటి ప్రకారం నడుచుకోవాలి కాని, ఏ ఇద్దరో, ముగ్గురో మెంబర్స్ మాత్రమే మాట్లాడుతాం, మీరు మాట్లాడవద్దు అనే పద్ధతి దయచేసి వద్దు, ఒక్కొక్క పార్టీ యొక్క ఉద్దేశ్యాల్ని, వాటి పరిధులను గుర్తించే ప్రజలు ఓట్లు వేశారు. ఇక్కడకు పంపించారు. ఆ నమ్మకాన్ని మనం ఇక్కడ రెఫ్లెక్ట్ చేయవలసిన అవసరం ఉంది. బయట చేసుకోవడానికి ఎన్నో పద్ధతులున్నాయి. అన్నీ హౌస్‌లోనే చేయాలని లేదు.

అధ్యక్షా, నేను ఇంతకు మునుపే గౌరవసభ్యులకు చెప్పాను. ఈ సమస్య గురించి ఒకటి, రెండు సార్లు కాదు అనేకసార్లు చెప్పాను. పార్లమెంట్ ఎన్నికలయిన వెంటనే నేను కూడా రాజకీయంగా ఆలోచించి ఉండి ఉంటే, నేను కూడ అందర్నీ ప్లీజ్ చేయాలనే ఉద్దేశ్యంతో, అందరితో మంచిగా ఉండాలనే ఉద్దేశ్యంతో ఉండి, ఏమి చేయకుండా, ఈ రోజు ఆర్థిక వ్యవస్థను 10 సంవత్సరాల పాటు ఏ విధంగా డిటిరియోట్ చేశారో అంతకంటె ఇంకా ఎక్కువగా డిటిరియోట్ చేయించి, రాబోయే రోజులో ఈ రాష్ట్రం ఆర్థిక వ్యవస్థను ఎవరూ కూడ మార్చలేని విధంగా చేసే అవకాశాలు నాకు ఉన్నాయి. కాని ఈ రోజు మనం చూస్తే ఎ.పి.ఎస్. ఇ.బి. గురించి ఇక్కడ చాలసార్లు చర్చించుకున్నాం. గడిచిన 10 సంవత్సరాలుగా చూసినట్లయితే ప్రభుత్వం దగ్గర ఏ విధంగా మ్యానిపులేట్ చేయడానికి శక్తి ఉందో, అన్ని విధాల మ్యానిపులేట్ చేసి, ఎ.పి.ఎస్. ఇ.బి.ని కూడా ఒక సిక్ యూనిట్‌గా మార్చివేసి, కొంత కాలం తరువాత బి.ఐ.ఎఫ్.ఆర్.కు పంపించే పరిస్థితి వచ్చేది. ఒకప్పుడు మనం గవర్నమెంట్ డబ్బుల్ని బోర్డులో ఈక్విటీ క్రింద పెట్టాం. ఆ ఈక్విటీని లోన్స్ క్రింద ముందు ఇచ్చాం. ఆ తరువాత లోన్స్‌ను ఈక్విటీ క్రింద మార్చివేసి, ఈక్విటీని రైట్ ఆఫ్ చేశాం త్రీ పర్సెంట్ రిటర్న్ కోసం. అన్ని విధాల ఆ విధంగా చర్యలు తీసుకోవడం వల్ల బోర్డు ఇంకా ఈ విధంగా నిలబడి ఉంది.

ఎ.పి.ఎస్. ఇ.బి.కి 2200 కోట్ల రూపాయల అప్పు ఉంది. అందరూ పేపర్లో చూశారు. నేను ఎవరికి చెప్పనక్కర్లేదు. రాష్ట్ర ప్రజలు కూడ చూశారు. న్యేవేలి పవర్ కార్పొరేషన్‌కు మనం 670 కోట్ల రూ.లు అప్పు ఇవ్వవలసి ఉండగా, అది పే చేయలేదని చెప్పి, వాళ్లు మీకిచ్చే సెంట్రల్ షేర్ నుండి కట్ చేస్తామని అల్టిమేటం ఇచ్చారు. అదే విధంగా ఎన్.టి.పి.సి. మాకు ఇవ్వవలసిన డబ్బులు ఇవ్వకపోతే మీ వల్ల మేము సిక్ అయిపోతాం, మేము కరెంట్ ఇవ్వమని అల్టిమేటం ఇచ్చారు. అదే విధంగా మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాలు వారు "మీకు అడిషనల్ పవర్ ఇవ్వం ఇప్పటికే, 20, 30 కోట్ల రూపాయలు మీరు బాకీ వున్నారు, మీకు కరెంట్ ఇస్తే, మాకు డబ్బులురావు" అని చెప్పి వారు కూడ కరెంట్ ఇవ్వడం మానివేశారు. కె.టి.పి.ఎస్. ఎక్స్‌ప్యాన్షన్‌కు కావలసిన ఎక్విప్‌మెంట్ కొనుగోలు సందర్భంగా మనం 250 కోట్ల రూ.లు బి.హెచ్.ఇ.ఎల్.కు అప్పు పడి ఉన్నాం. అయితే వారు ఏమంటున్నారు అంటే, మీరు అప్పులు తీర్చడం లేదు, మీ వల్ల మేము సిక్ అయిపోతున్నాం. కాబట్టి మీకు ఎక్విప్‌మెంట్ ఇవ్వం అని నిర్దాక్షిణ్యంగా చెప్పడం జరిగింది. దాని వల్ల కె.టి.పి.ఎస్.ఎక్స్‌ప్యాన్షన్ నాలుగైదు నెలలు లేటయింది. అంతేకాకుండా గవర్నమెంట్ దగ్గర డబ్బులు లేవని, కొత్త పవర్ ప్రాజెక్టులకు రుణాలిచ్చేందుకు ఎవరూ ముందుకు రావడం లేదు. అటువంటి పరిస్థితుల్లో ప్రయివేటు వాళ్లకు అవకాశం ఇచ్చాం. అయితే వారికి కూడ సెంట్రల్ గవర్నమెంట్ గ్యారంటీ కావాలి. అయితే సెంట్రల్ గవర్నమెంట్ ఏమి చెప్పింది, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి అయితే గ్యారంటీ ఇవ్వం అని నిర్దాక్షిణ్యంగా చెప్పడం జరిగింది. నేను అనేకసార్లు కేంద్రంలోని పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్‌తో మాట్లాడాను. కొత్తగూడెం థర్మల్ స్టేషన్ 9, 10 యూనిట్ల

ఏర్పాటుకు డబ్బు ఇవ్వమంటే ఇవ్వలేదు. ఇటీవల ధరలు పెంచిన తరువాతనే సెంట్రల్ గవర్నమెంట్ ఒక్కొక్క ప్రాజెక్టును క్లియర్ చేస్తూ గ్యారంటీలను ఇస్తున్నది. అదే విధంగా, ఎన్.టి.పి.సి, నైవేలి మొదలైన వారు కరెంట్ ఇస్తున్నారు అదే గౌరవసభ్యులు చెప్పినట్లుగా చేసినట్లయితే ఈనాడు మన డబ్బులు బోర్డు దగ్గర లేవు. ఈక్విటీ లేదు కన్వర్ట్ చేద్దామంటే.

అదే విధంగా ఫోర్ లీడర్స్‌తో సహా అందరూ చెప్పారు ప్రొహిబిషన్ కావాలని. ఈ రోజున కర్నాటకలో కాని, మహారాష్ట్రలో కాని ప్రొహిబిషన్ లేదు. కాని ఈ రాష్ట్రంలో పేద ప్రజలు, ముఖ్యంగా స్త్రీలు ప్రొహిబిషన్ కావాలంటే, వారి సెంటిమెంట్స్‌ను గౌరవించి మనం ప్రొహిబిషన్ ఇంప్లిమెంట్ చేస్తున్నాం. ఈ రోజు విద్యాసాగరరావుగారు ఒక మాట చెప్పారు. కర్నాటక లెజిస్లేచర్ జాయింట్ కమిటీ ఇచ్చిన రిపోర్టు కాగితాల్ని నాకు చూపించారు. L T Agricultural tariff for irrigation pump sets above 10 HP will be Rs 0.50 paise per unit subject to a minimum of Rs. 300/ for HP per year against Rs 500/ fixed by the Government

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- నేను పంపించింది దాని కోసం కాదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- దయచేసి మీరు కూర్చోండి. మీకు అనుకూలంగా మీరు మాట్లాడుతూ ఉంటారు. మీరు ఇచ్చిన దాంట్లో నుండి చెపుతున్నాను....

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- నేను అందుకు పంపలేదు....

Mr.Speaker:- Let him conplete

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- నేను పంపించింది దాని కోసం కాదు సార్.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ... అదే చెపుతున్నాను. మీ కన్వీనియన్స్ ప్రకారం మీరు మాట్లాడుతారు.

శ్రీ బద్దంబాల్‌రెడ్డి:- హౌస్ కమిటీని వేయమనండి...

శ్రీ ఎన్ చంద్రబాబునాయుడు:- హౌస్ కమిటీ (కర్నాటక ప్రభుత్వం) రికమండ్ చేసిన విషయాల్నే చెపుతున్నాను. నా రిప్లయ్ అయిన తరువాత మాట్లాడండి. మీరు చెప్పింది నేను విన్నాను....

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు:- హౌస్ కమిటీ వేసేందుకు మాత్రమే నేను కర్నాటక కమిటీ నిర్ణయం గురించి చెప్పాను. అయితే అక్కడి పరిస్థితులు వేరు, ఇక్కడి పరిస్థితులు వేరు...

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- నేను చెపుతున్నాను - ఫ్లోర్ లీడర్స్ అందరూ హౌస్ కమిటీ కావాలంటే వేస్తాను. అన్ని రాష్ట్రాల్లో ఏ విధంగా విద్యుత్ ఛార్జీలు వసూలు చేస్తున్నారో స్టడీ చేసి, అదే విధంగా ఇంపార్షియల్‌గా రిపోర్టు ఇస్తామంటే, మొత్తం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ మీదే హౌస్ కమిటీ వేయడానికి సిద్ధంగా ఉన్నాను. ఊరికే మాట్లాడడానికి అవకాశం ఉంది కదా అని మాట్లాడటం మంచిది కాదు. అక్కడ ఒక పాయింట్ ఇక్కడొక పాయింట్ మీ ఆర్గ్యుమెంట్స్‌కు ఏదో బాగుంటుందో అదే చెప్పి, శాసనసభను, ప్రజల్ని మిస్‌లీడ్ చేయడం మంచిది కాదని తెలియచేసుకొంటున్నాను.

(ఇంటర్రప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- ప్లీజ్ టేక్ యువర్ సీట్స్ ... లెట్ హిమ్ కంప్లీట్ హిజ్ రిప్లయ్...

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- అధ్యక్షా ....

(ఇంటర్రప్షన్స్)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- సార్ ఇదేమిటి? నాకు అర్థం కావడం లేదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, నేను ఇంతకు మునుపే చెప్పాను. నేను కూడ రాజకీయం చేసుకోవాలని డబ్బులు దండుకోవాలని అనుకొంటే, ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ వాళ్ళు చేసిన మాదిరిగానే నేను చేసి ఉండేవాడిని....

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి "షేమ్" "షేమ్" అనే నినాదాలు)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మాతోనే నీవు ఎం.ఎల్.ఏ. అయ్యావు. మాతోనే మంత్రివి అయ్యావు. నీ దగ్గర ఎంత డబ్బు ఉందో తెలియదనుకొంటున్నావా? డబ్బు లేదంట డబ్బు. మీ మామే చెప్పాడు నీ దగ్గర 500 కోట్ల రూపాయలున్నాయని మాకు చెపుతావా?

శ్రీ కె. బాపిరాజు:- సార్, సి.ఎం. ఇచ్చే రిప్లయ్ అలాగేనా? ....

మిస్టర్ స్పీకర్:- ప్లీజ్ .. టేక్ యువర్ సీట్.

శ్రీ కె. బాపిరాజు:- సార్ .... సి.ఎం. గారికి భావ్యంగా లేదు. ఎందుకు అవసరంగా మా నోళ్లను తెరిపిస్తారు?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- నేను ఎవరిని ప్రొవోక్ చేయడం లేదు. బాధతో చెపుతున్నాను. వాస్తవాలు మాత్రమే చెపుతున్నాను.

శ్రీ కె. బాపిరాజు:- ఏమిటి వాస్తవాలు?

మిస్టర్ స్పీకర్:- ప్లీజ్ టేక్ యువర్ సీట్.

శ్రీ కె. బాపిరాజు:- కూర్చోవడానికా మేము ఇక్కడకు వచ్చింది.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా ....

శ్రీ డి. నాగేందర్:- (ఆసిఫ్‌నగర్) మంత్రిని పంపిస్తానని నిన్న చెప్పావు. ఏమిచేశావు? మంత్రి (శ్రీ కె. విద్యాధరరావు) ఇక్కడే ఉన్నాడు.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా.

శ్రీ కె. బాపిరాజు:- మేమందరం గెలిచి వచ్చినవాళ్లం. దొంగ ఓట్లతో రాలేదు. సిక్స్ పర్సెంట్ దొంగ ఓట్లతో ఓడిపోయాడు మీ ఎం.పి. అది తెలుసుకోండి.

12.00 మ. శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, అందుకనే నేను ఏపార్టీని క్రిటిసైజ్ చేయాలని కాదు, బయటి రాష్ట్రాలలో వాస్తవ పరిస్థితులను దృష్టిలో వుంచుకుని, ఈ హౌస్‌లో గాని, ప్రజలను గాని ఎడ్యుకేట్ చేస్తే, లాంగ్ టెర్మ్‌తో రాష్ట్రాభివృద్ధిని దృష్టిలో వుంచుకుని మీరు చెబితే నేను వినడానికి, అంగీకరించడానికి సిద్ధంగా వున్నాను. ఇమ్మీడియెట్‌గా తీసుకుంటే ప్రజలు మనలను అప్రిషియేట్ చేస్తారని, గవర్నమెంటుపై కొద్దిగా డిశ్శాటిస్‌ఫేక్షను వుంది కాబట్టి రాజకీయంగా ఉపయోగించుకుందామని అనుకోవడం నాకు బాధ కలిగిస్తోంది. ఇంతకు ముందు బోడేపూడిగారు చెప్పారు. నేను తప్పేమీ అనలేదు. మీరు చెప్పినట్లు వెస్టు బెంగాల్‌లో తక్కువకు కరెంటు యిస్తున్నారు. ప్రొహిబిషను వెస్టు బెంగాల్‌లో రెస్ట్రిక్టెడ్‌గా చేస్తున్నారు. వారు వాటిని ఆదాయంగా ఉపయోగించుకోవడం లేదు. ఇండస్ట్రీస్‌కు, డొమెస్టిక్‌కు, కమర్షియల్‌కు కరెంటు యిస్తేనే డబ్బులు వస్తాయి. అగ్రికల్చరుకు యిస్తే రైతు పే చేయలేడు. మనకు రూ.1.83 ఎల్.టి.లో ఖర్చు అవుతోంది. ఈరోజు మనం వసూలు చేస్తున్నది ఏమాత్రమో మీకు తెలుసు. 10 హెచ్.పి.పైన ఉన్న వాటికి అన్ని

రాష్ట్రాలలో యూనిట్‌కు 50 పైసలు వసూలు చేస్తున్నారు. కొన్ని శ్లాబ్ పెట్టాయి. వెస్టు బెంగాల్‌లో మోటార్లు ఎక్కువగా లేవు కాబట్టి 5 హెచ్.పి.కి పైన 65 పైసలు వసూలు చేస్తున్నారు. మిగిలిన రాష్ట్రాలు కూడా వున్నాయి మనం ఆలోచించాలి, మనం భారతదేశంలో అంతర్భాగమే కాని దూరంగా లేము. ఆల్ ఇండియా ఇనిస్టిట్యూషన్సు పి.ఎఫ్.సి., ఆర్.ఎ.సి. ఎవరు డబ్బులు యివ్వాలన్నా, టెరమ్ లోను యివ్వాలన్నా వరల్డు బ్యాంకు గాని, ఎ.డి.బి.గాని వయబిలిటీ చూసుకుని యిస్తారు. కౌంటరు గ్యారంటీ యివ్వడం కోసం ఎ.పి.ఎస్.ఇ.బి. నుంచి గవర్నమెంటు అండర్‌టేకింగ్ తీసుకుని రేపు మనకు యిచ్చే గ్రాంట్సును కట్ చేయబోతున్నారు. ఎవరు అధికారంలో వున్నా డబ్బులు కావాలి. దానికికూడా ఒప్పుకున్నాం. మనం ఏ నెలలో అయినా డిఫాల్టర్సు అయితే రేపు రాబోయే జి.వి.కె.గాని హిందూజా గాని, నైవేలి గాని, ఇప్పుడున్న యూనిట్సు గాని మన డబ్బులు కట్ చేసి మిగిలినవి మనకు పంపించే స్థితి వుంది. నేను నిన్న చెప్పాను. నిన్న ఒకదానికి సంతకం పెట్టాను. ఎ.పి.ఎస్.ఇ.బి. టోటల్ రిసీట్స్ అండ్ ఎక్స్‌పెండిచర్ రెగ్యులేట్ చేసుకోకపోతే అస్తవ్యస్తంగా వుంటే, కౌంటరు గ్యారంటీ కండిషను పెట్టి సెంట్రల్ గవర్నమెంటు ఫైను వేస్తామని చెప్పారు. అది కూడా నిన్న సంతకం పెట్టాను. రేపు డబ్బులు రాకపోతే, ఎ.పి.ఎస్.ఇ.బి.ని స్ట్రీమ్‌లైన్ చేయకపోతే, పవర్ జనరేషను రాకపోతే ఇండస్ట్రీస్ రావు, వ్యవసాయం జరగదని వీటికి ఒప్పుకున్నాం. ఈరోజు విద్యాసాగరరావుగారు చెప్పారు: ఆయన మాట్లాడుతూ అగ్రికల్చర్ టారిఫ్ వల్ల ఎలక్ట్రిసిటీ బోర్డుకు నష్టం వస్తుందని చెప్పారు. డిపార్టుమెంటు యిచ్చిన యిన్ఫర్మేషను చెప్పాను. ఈరోజు 20 శాతం ట్రాన్స్‌మిషన్ లాసెస్ చూపించారు. మిగిలింది ఇండస్ట్రీస్ మీద చూపించి, 52 శాతం అగ్రికల్చర్ మీద చూపించారు. నేను అడిగింది లెఫ్ట్ పిల్‌ఫిరేజి ఎంత వుందని. ట్రాన్స్‌మిషన్ లాసెస్ 20 శాతం ఏ విధంగా చెప్పగలిగారని. అడిగినపుడు సమాధానం లేదు. అందుకని ఈరోజు టోటల్ ఎనర్జీకి ఆడిటింగ్ పెట్టాము. జనరేషను నుంచి డిస్ట్రిబ్యూషను వరకు; మీటర్సు పెట్టి ఎక్కడెక్కడ పోయిందో, టైమ్ బౌండు ప్రోగ్రాం పెట్టి చేస్తున్నాం. మొన్న నేను చెప్పాను. పిల్‌ఫిరేజి అగ్రికల్చర్‌లోనూ, కమర్షియల్‌లోనూ వుంటే వుండవచ్చు. అది ఒకసారి లెక్క చూసినపుడు 22 శాతం మరొకసారి 25 శాతం వచ్చింది. దాని మీద ఏం చర్య తీసుకోవాలో తీసుకుంటున్నాం. ఎప్పుడూ కూడా రైతుల మీద మాట్లాడలేదు. రైతులు చేస్తున్నారని, 52 శాతం అని అనలేదు. వేరే రాష్ట్రాలలో కంటే మన రాష్ట్రంలో వ్యవసాయానికి ఎక్కువ కరెంటు యిస్తున్నాం. ఇది వాస్తవం అని తెలియజేసుకుంటున్నాను. చాలా సందర్భాలలో చెప్పాను. ఇప్పటికీ చెబుతున్నాను. యిది వాస్తవమని. రెండవది, రూ.1.83 కలెక్టు చేసేది కూడా శ్లాబ్ రేటుకి సరిపోతుందని మీరు చెబుతున్నారు. ఎలక్ట్రిసిటీ బోర్డు అధికారులే చెప్పారని మీరంటున్నారు. అది వాస్తవం కాదు. వాళ్ళు చాలా తక్కువ చెప్పారు. అది కోట్ చేస్తే బాగుండదని నేనెప్పుడూ కోట్ చేయలేదు. ఈరోజున కూడా మీరు లెక్కలు వేసుకోవచ్చు. వ్యవసాయానికి ఎంత వస్తోంది. ఎంత పే చేస్తున్నారు? మీరు ఎసెస్ చేసుకోవచ్చు. అంతే కాకుండా వరల్డు బ్యాంకు టీము వచ్చారు. ఎ.డి.బి. వారు మాట్లాడారు. ఎంతోమంది మాట్లాడారు మీరు ఎలక్ట్రిసిటీ బోర్డును స్ట్రీమ్‌లైను చేయకపోతే మీ రాష్ట్రంలో ఒక్క యూనిట్‌కు కూడా ఒక పైసా యివ్వబోమని స్పష్టంగా చెప్పారు. మీకు ఎవరైనా రికమెండేషను వుంటే, ప్రైవేట్, ప్రైవేటువాళ్ళు ఇవి ఏమీ లేకపోయినా డబ్బు యిస్తారనుకుంటే మీరు తీసుకువస్తే నేను తీసుకోడానికి సిద్ధంగా ఉన్నాను.

ఇంకొకవిషయం. నాకు బాధ కలుగుతోంది. మనందరం బాధ్యత కలిగిన వ్యక్తులం. మనలను ప్రజలు అసెంబ్లీకి పంపించారు. ఫ్లోరు లీడర్సుగా వున్నాం. నేను అనేక సందర్భాలలో చెప్పాను యింకా వాటర్ రేటును పెంచలేదని. బిల్లు రాబోతోంది. ఆ బిల్లులో పెట్టి మీ అందరి సలహాలు తీసుకుని మాట్లాడదామని అంటే, మీరు ప్రతిసారీ వాటర్ రేటు పెంచారని అంటున్నారు. పవర్ రేటు పెంచారని అంటున్నారు. నేను సజెషను చెప్పాను. డిస్కస్ చేద్దాం అన్నాను. 40 శాతమా 50 శాతమా ఏ కాలువలో యివ్వాలి, అనే విషయాలు మాట్లాడదాం బిల్లులో అని చెప్పాను. డిస్కస్ చేద్దామని చెబితే, ప్రజలను కన్ఫ్యూజ్ చేసి, వాస్తవాలనుంచి వారిని తప్పించాలని మీరు పదేపదే ఆ విషయం మాట్లాడితే, మీరే నా పొజిషనులో వుంటే ఎంత బాధపడతారో ఆలోచించండి.

ఈరోజు వేరే రాష్ట్రాలతో కంపేర్ చేస్తున్నాం. ఆలోచించుకోవాలి. కర్నాటక ఆల్మట్టిపైన విపరీతంగా ఖర్చుపెడుతున్నారని మాట్లాడేము. 20 సంవత్సరాలుగా బచావత్ ట్రిబ్యునల్ మనకు యిస్తే మనం ఖర్చు పెట్టింది జూరాలలో రూ.250 కోట్లు మాత్రమే. జురాలలో మనకు యిచ్చిన వాటర్‌ను మనం యింకా ఉపయోగించుకోవాలంటే రూ.300 కోట్లు యింకా ఖర్చు పెట్టాలి. 2000వ సంవత్సరానికి మళ్లీ రెవ్యూ వస్తోంది. అంతవరకూ మనం కొట్లాడుకుంటున్నాం. కనీసం మన హక్కులను మనం ఎస్టాబ్లిష్ చేసుకోలేని పరిస్థితులో మనం వున్నాం. ఇవన్నీ ఆలోచించుకునే నేను యివన్నీ పెంచడం జరిగింది. ఒక విషయం. నిన్న ఉదయం, మొన్న సాయంత్రం, నిన్న మధ్యాహ్నం అనేక పర్యాయాలు ఎస్.పి.తో, కలెక్టరుతో మాట్లాడేను. స్పష్టమైన ఆదేశాలు యిచ్చాను. ఒకవేళ రైతులు ఆవేశంతో, ఉద్రేకంతో ఏమైనా చేసినప్పటికీ సంయమనం పాటించమని. తొందరపడవద్దని. మొన్న పేపర్లో కొన్ని వచ్చాయి. టి.వి.లో కూడా వచ్చాయి. దయచేసి వాటిని కరెక్టు చేసుకోమని క్లియర్ ఇన్‌స్ట్రక్షన్సు ఇవ్వడం జరిగింది. దురదృష్టం ఏమిటంటే, ఆ గ్రామంలో వాటర్ రేటు యింకా పెంచలేదు. పంపుసెట్లు వాడుకునేవాళ్లు లేరు. ఆ పరిస్థితిలో ఆ గ్రామం వుంది. ఆ గ్రామంలో కొందరు ఉద్రిక్తతను రెచ్చగొట్టారు. బస్సు కాల్చారు. సర్కారు ఎక్స్‌ప్రెస్‌లో ఒక భోగీని ధ్వంసం చేశారు. నేను కండెమ్ చేశాను. దురదృష్టంగా సి.ఐ. అక్కడకు పోవడం, రాళ్లు వేశారని కాల్చడం, యిద్దరు మరణించడం జరిగింది. 9 మంది ఆసుపత్రిలో చేరారు. చేరితే యిమీడియెట్‌గా మెట్ల సత్యనారాయణగారికి చెప్పాను. టచ్‌లో వుండి ట్రీమ్ టు ట్రీమ్ వారికి మెడిసెన్సు యివ్వమని చెప్పాడం జరిగింది. నిన్న మధ్యాహ్నం హౌస్ జరుగుతూ వుండటం వల్ల ఎనౌన్స్ చేయలేదు కాని, ఎస్.పి.తో మాట్లాడినపుడు తప్పు సి.ఐ.ది. ఉంది కాబట్టి యిమీడియట్‌గా సస్పెండు చేయమని వారికి కోరాను. నిన్ననే ఈ ముగ్గురు పోలీస్ ఆఫీసర్సును సస్పెండ్

12.10 మ. చేయడం జరిగింది. కె.కృష్ణప్రసాద్, సి.ఐ ఆఫ్ పోలీస్ ఇ.శివాజీ రాజు, ఎస్.ఐ.ఆఫ్ పోలీస్ ఉండ్రాజవరం, నాగేశ్వరరావు, ఎస్.ఐ.ఆఫ్ పోలీస్ తణుకు రూరల్ వీరిని సస్పెండ్ చేయడం జరిగింది. అమాయకులైన రైతులు ఇద్దరు చనిపోయి నందుకు నేను ఎంతో బాధ పడుతున్నాం. ఇంతకు పూర్వం రైతులు చనిపోయినప్పుడు ఎప్పుడు ఇవ్వనంతగా 1 లక్ష రూపాయలు ఎక్స్‌గ్రేషియా అడిగారు. సాధారణంగా ఎక్స్‌ట్రీమిస్టుల కాల్పులలో చనిపోయిన వారికి ఆ విధంగా ఇస్తాము. పేదవారు. అని కలక్టరు చెప్పినప్పుడు గవర్నమెంటు నుండి ఎక్కువ ఇవ్వలేను. పార్టీపరంగా ఇవ్వడానికి

సిద్ధంగా వున్నావని చెప్పాను. ఇవన్నీ చూచినప్పుడు గవర్నమెంట్ పరంగా కాకుండా పార్టీ ప్రెసిడెంట్‌గా విల్లింగ్‌గా వున్నామని చెప్పడం జరిగింది. దీనిని కూడా తప్పు పట్టే పరిస్థితికి వచ్చారు. ఈ విషయంపై ఈ హౌస్ అంతా బాధపడుతోంది. నేను కూడా ఎంతో బాధపడుతూ, రైతులకు ఎన్నో చేయాలని అనుకొన్నాను కాని ఇలాంటి అపోహ నామీద వచ్చింది. నేను చేయని తప్పు నామీదకు వచ్చిందని బాధ పడుతున్నాను. బాధ్యతతో ఉండి సర్కిల్ ఇనస్పెక్టరు, జిల్లా ఎడ్మినిస్ట్రేషన్ సరైన విధంగా చేయవలసి ఉంది. తొందరపడ వద్దు ఇంకా రెండు బస్సులు కాల్చినా ఫరవాలేదు, మీరు మాత్రం ఓపిక పట్టమని చెప్పినాకూడా ఈ దురదృష్టకరమయిన సంఘటన జరిగిందని ఎంతో బాధతో తెలియజేస్తున్నాను. నేను ఆ కుటుంబాలకు నా సానుభూతిని, సంతాపాన్ని ప్రభుత్వం తరఫున తెలియజేస్తున్నాను.

గతంలోకి ఒకసారి చూస్తే అప్పాపురం నుండి సైక్లోన్ రిలీఫ్ సరిగా డిస్ట్రిబ్యూషన్ కాలేదని రైతులు వస్తే పోలీసు ఫైర్ ఓపెన్‌చేసి 5-8-92న ఇద్దరు రైతులను చంపడం జరిగింది. 2-5-95న చిలకలూరి పేటలో కూడా రైతులు ఎరువులు కావాలని వస్తే, పోలీసు ఫైర్‌చేస్తే ఇద్దరు చనిపోయారు. ఇది కాక ఇంకా చాలా సంఘటనలు ప్రీవియస్ గవర్నమెంట్‌లో జరిగాయి. ఆరోజు ఎక్స్‌గ్రేషియగా 20 వేల రూపాయలు ఇచ్చారు. ఎస్.ఐని గాని పోలీసులను గాని సస్పెండ్ చేయడం ఎన్నడూ జరగలేదు. ఈ ప్రభుత్వం, ఎవరు తప్పుచేసినా సరే, నిర్దాక్షిణ్యంగా యాక్షన్ తీసుకుంటాము గాని భయపడము అని తెలియజేస్తున్నాను. ఇంతేకాక మీరు అందరూ అడిగినందుకు నిన్న నేను లేకపోయినా మా మినిస్టరు జుడీషియల్ ఎంక్వయిరికి ధైర్యంగా ఒప్పుకున్నారు. ఇద్దరు ఆఫీసర్లను సస్పెండ్ చేశాము. ఎక్స్‌గ్రేషియాగా ఒక లక్ష రూ.లు ఇచ్చాము. సీరియస్ ఇంజూరీస్ అయినవారికి 50 వేలు, లైట్ ఇంజూరీస్ అయినవారికి 25 వేల రూపాయలు ఇవ్వమని అడిగారు. టోటల్‌గా అయ్యే హాస్పిటల్ ఎక్స్‌పెండిచర్, సూపర్ స్పెషాలిటీ ట్రీట్‌మెంట్ ఇప్పిస్తానని తెలియజేస్తున్నాను. నేను మిమ్ములను కోరేది ఒక్కటే దయచేసి అర్థం చేసుకోండి. రాష్ట్ర అభివృద్ధి కోసం ఆలోచించండి. మనం ఎక్కడ వున్నా ఈ రాష్ట్రం బాగుపడాలనే కోర్కెతోనే, ఉద్దేశ్యంతోనే వున్నాము. ఇతర రాష్ట్రాలను దృష్టిలో పెట్టుకొని ఈ రైతు ఉద్యమాన్ని రాజకీయాలకు ఉపయోగించుకోవద్దని విజ్ఞప్తి చేస్తున్నాను. నేను చెప్పడం కాదు. రేపటి నుండి ఎవరెవరు ఏవిధంగా రాజకీయాలకు ఉపయోగించుకొన్నారనేది మీరే ఆలోచిస్తారు. ప్రజలు ఏవిధంగా స్పందిస్తారో మీకే తెలుస్తుంది. కాబట్టి ఆవిధంగా చేయవద్దని కోరుతున్నాను. ఇకముందు రాష్ట్ర అభివృద్ధి గురించి ఆలోచించమని, రాష్ట్ర అభివృద్ధికి సహకరించమని మిమ్ములను, రైతాంగాన్ని కోరుకొంటున్నాను. పెంచిన ధరల గురించి మీరంతా అపోజ్ చేశారు దానికి ఒక్కటే చెబుతున్నాను. ఒక 150 మంది రైతులను తీసుకొని మీరంతా ఒక 5, 6 రాష్ట్రాలు తిరిగి చూడండి. అప్పుడు కూడా కావాలంటే చూద్దాము. నిర్ణయం తీసుకొందాము. పవర్ జనరేషన్ లేకపోతే ఫరవాలేదు అనేవిధంగా మాట్లాడితే అందరూ ఆలోచించవచ్చు కాని, ఈరోజు కొంత బాధపడినా గాని ఫ్యూచర్‌లో రైతాంగం గాని, రాష్ట్ర ప్రజానీకం గాని నేను ఈ నిర్ణయం తీసుకొన్నందుకు అప్రిషియేట్ చేస్తారనే పూర్తి నమ్మకంతో సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎస్.సాంబయ్య (చిలకలూరిపేట):– సార్, ముఖ్యమంత్రిగారు చెప్పినదానిని బట్టి పోలీసు కాల్పులు ఎక్కడ జరిగినా, ఏ గవర్నమెంట్‌లో జరిగినా కావాలని పోలీసు కాల్పులు జరిపించారని ఎవరూ భావించరు, ముఖ్యంగా, అక్కడ జరిగిన విషయాలు పేపర్లో వచ్చినవి చూచినప్పుడు ముఖ్యమంత్రిగారు ఇచ్చిన ప్రకటనలు, తదితర విషయాలు చూచినప్పుడు మేము అక్కడకు వెళ్ళి చూస్తే దానికి, దీనికి ఏ విషయంలోనూ పొంతన కుదరడంలేదు. మూడు నాలుగు విషయాలతో వారికి ఇచ్చే ఫీడ్‌బ్యాక్ సరిగా లేదని మేము భావిస్తున్నందున, సవరించుకొంటారనే ఉద్దేశ్యంతో మనవిచేస్తున్నాను. అక్కడ బోరుబావులు ఉండవలసిన అవసరం లేదు. వాటర్ అవకాశం ఉంది. కొన్ని ప్రాంతాలలో అప్పటికప్పుడు యాంటిసిపేట్‌గా చేస్తారు తప్ప ముందుగా చేయరు. బస్ తగులబెట్టారు. ఒక చిత్రమయిన విషయం ఏమిటంటే ఎదురు కాల్పులు జరిగాయి. నేరుగా వారికి ఫేస్ మీదనే కాల్పులు జరిగాయి. ఎదురుగా వున్న మనిషిని కాల్చారు తప్ప పారిపోయే వాళ్ళను కాల్చారని అనడానికి వీలులేదు. పోలీసు ప్రమేయం ఇందులో చాలా వుందని అర్థం అవుతోంది. రెండవది ఏమిటంటే మొన్న ధర్నాకు పిలుపు ఇచ్చారు. 20 రోజుల నుండి పిలుపు ఇస్తున్నా వెస్ట్‌గోదావరి జిల్లాలో వున్న పోలీసు జోక్యం చేసుకొంటున్నారా అంటే లేదు. ధర్నాలు జరపడానికి ప్రయత్నం జరుగుతోంది. మొన్న టాక్టర్లను ఆపి టైర్లు కోయడం, వెనుకబడి కర్రలు తీసుకొని బాదడం జరిగింది. వారు చెప్పిన దానిని బట్టి మేము ఇది అర్థం చేసుకొన్నాము ఇదే ఒకటికి రెండు మూడు సార్లు అడిగాము. చిత్రమయిన విషయం ఏమిటంటే మార్క్సిస్ట్‌పార్టీవారు ప్రొసెషన్ తెచ్చారు. వారిని ఎందుకు ఏమనలేదు అంటే 144 సెక్షను ఉండి అందుకే వారిజోలికి పోలేదని చెప్పారు. పార్షియల్‌గా చేసినా, పూర్తిగా చేసినా 400 మందికి గాయాలు తగిలాయి, టైర్లు కోశారు, నానా భీభత్సంగా వుంది అక్కడ హాస్పిటల్లో మందులు కూడా తక్కువగా వున్నాయి. మేము చూచిన విషయాలు ఇవి. ముఖ్యమంత్రిగారికి ఫీడ్‌బ్యాక్ సరిగా వుందో లేదో చూసుకొని దానిని రెక్టిఫై చేసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు పన్నులు పెంచిన విషయంలో, ఎలక్ట్రిసిటీ బోర్డుకు వచ్చిన నష్టాల గురించి, తరువాత నీటితీరువా గురించి చెప్పారు. ఇంతకుపూర్వం వారు ఆర్థిక శాఖమంత్రిగా వున్నప్పుడు యన్.టి.రామారావుగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు ఎప్పుడు గానీ ఏ కొత్త పవర్‌ప్రాజెక్టుకు గానీ కౌంటర్ గ్యారంటీ ఇవ్వము. వారే పవర్ జనరేట్ చేసుకోవాలి, డిస్ట్రిబ్యూట్ చేసుకోవాలని చెప్పడం జరిగింది. మరి ముఖ్యమంత్రిగా వున్నప్పుడు ఒక మాట, ముఖ్యమంత్రిగా లేనప్పుడు ఒక మాట....

(అంతరాయం)

ముఖ్యమంత్రి మాట్లాడుతుంటే మేము ఎట్లా మౌనంగా వున్నాము?. వాళ్ళను ఊరుకోమనండి మేము మాట్లాడుతుంటే డిస్టర్బ్ చేస్తే ఎట్లా? ముఖ్యమంత్రిగారు మాట్లాడుతున్నప్పుడు మేము లేస్తే .... మీ ముఖ్యమంత్రికి మీరు భజన చేసినట్లు నేను కూడా చేస్తాను.

(అంతరాయం)

(అంతరాయం)

12·20 మ. ముఖ్యమంత్రిగారు 1978 నుండి 1982 వరకు మా వెనుక ఎం·ఎల్·ఎ·గా మంత్రిగా ఉన్నారు· 1983లో ఒక్కసారి రామారావుగారి మీద పోటీ చేస్తానంటే అధికారంలో లేకుండా ఉన్నారు·

(అధికార పక్షసభ్యుల నుంచి తీవ్ర అంతరాయం)

1984 నుండి 1989 వరకు ······

(అంతరాయం)

1989 నుండి 1994 వరకు ప్రతిపక్షంలో ఉన్నారు· మళ్ళీ రామారావుగారు ముఖ్యమంత్రి అయినపుడు, అంతకు ముందు కూడా అసెంబ్లీ ఎలక్షన్స్‌లో వాగ్దానం చేయడం జరిగింది·

(అంతరాయం)

Mr.Speaker:- Please confine to the subject.

శ్రీ పి·జనార్ధన్‌రెడ్డి:- వారు ఎన్ని సార్లు చెబుతారు? వారు రు·2·00లకు కిలో బియ్యం ఇస్తామని I హెచ్·పి·మోటరుకు రు·50/- చొప్పున ఛార్జ్ చేస్తామని, రాష్ట్రంలో సంపూర్ణ మద్య నిషేధం విధిస్తామని అన్నారు· అది ఎట్లా ఉందో కాల్దారి గ్రామం వెళితే అక్కడ వారే చెబుతారు· అఫిషయల్‌గా మద్య నిషేధం ఉంది, అన్ అఫిషియల్‌గా మద్య నిషేధం ఈ రాష్ట్రంలో లేదు· మీరు న్యాయ విచారణ జరిపించండి· కొత్త పన్నులు వెయ్యమని చెప్పారు అసెంబ్లీ ఎకలక్షన్లలో· రామారావుగారు ముఖ్యమంత్రి అయ్యారు· వీరు ముఖ్యమంత్రి అయిన తరువాత మొన్న జరిగిన పార్లమెంటు ఎలక్షన్లలో పదే పదే చెప్పడం జరిగింది· మేము కిలో బియ్యం రు·2·00లకు ఇస్తాము, I హెచ్·పి· మోటారుకు రు·50/- ఛార్జ్ చేస్తాము, ఆడపిల్లలు పుడితే రు· 5,000/- డిపాజిట్ చేస్తామని అన్నారు· వీరు ముఖ్యమంత్రి అయినపుడు ఇతర రాష్ట్రాల ఇన్‌ఫర్మేషన్ తెప్పించుకోలేదా? దీనికి ముఖ్యమంత్రిగారు బాధ్యులని ఎందుకన్నామో నిదర్శనంగా చెబుతున్నాము··

(అంతరాయం)

అది వినండి, క్యాబినెట్ డిసిషన్ తీసుకున్న తరువాత రు·3,500/- కోట్ల దాకా పన్నులు వేశారు· నీటి తీరువా ఎకరానికి రు·250/- వేశారు· వాటర్ సెస్, చెరకు ఎక్కువ పండిస్తే, రు·500/- రొయ్యల చెరువుకు కాని, చేపల చెరువుకు కాని వాటర్ సెస్ రు·1,000/-

ఇవన్నీ వేస్తున్నట్లుగా బుక్‌లెట్ ప్రింట్ చేసి క్యాబినెట్‌లో డెసిషన్ తీసుకున్నారా. ముఖ్యమంత్రిగారు అప్పుడొక మాట చెప్పి, మేము ఇంకా బిల్లు పెట్టలేదని ఇప్పుడు అంటున్నారు.

(అంతరాయం)

ఈరోజు రైతుల ప్రాణాలు పోయిన తరువాత విద్యాధరరావుగారు అక్కడకు పోలేని పరిస్థితి ఉంది. కాల్ధారి గ్రామంలో రైతులను అతి క్రూరంగా చంపడం జరిగింది. రైతులు పెద్దఎత్తున ఆందోళన చేస్తున్నారు. చనిపోయిన వారి డెడ్ బాడీలు పోస్ట్‌మార్టమ్‌కు రాత్రి 8.00 గంటలకు వచ్చాయి. ముఖ్యమంత్రిగారు రైతులలో వచ్చిన ఆందోళనను ఇప్పుడు గమనించారు. ఎప్పుడైతే రైతులను పిలిపించి మాట్లాడారో-

(అంతరాయం)

రైతులను పిలిపించి మాట్లాడినప్పుడు, అప్పుడే వారికి మేము నీటి తీరువా వెయ్యడం లేదని ఎందుకు చెప్పలేదు? ఇంకా బిల్ రాలేదు, ఇంకా డిస్కస్ చేయలేదు, అసెంబ్లీలో చర్చించిన తరువాత ఫ్లోర్ లీడర్స్ మీటింగులో మాట్లాడిన తరువాత డిస్కస్ చేస్తామని ఎందుకు చెప్పలేదు?

(అధికార పక్ష సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం)

**Mr.Speaker:- Please conclude. You have taken 40 minutes and again you are speaking. What is this?**

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:- వారు ఎలక్షన్లకన్నా ముందు ఒక్క రూపాయి పన్ను కూడా వేయమని చెప్పారు. ఇప్పుడు వాటర్ సెస్ వెయ్యలేదు, బిల్ ఇంట్రడ్యూస్ చెయ్యాలి అంటున్నారు, కాని క్యాబినెట్‌లో డిసిషన్ తీసుకున్నారు, ఆ బుక్ ఉంది, మేము ప్రూవ్ చేస్తాము. ఈరోజు ఇద్దరు చనిపోయిన తరువాత తుపాకి గుళ్లకు బలి అయిన తరువాత

(అంతరాయం)

అధ్యక్షా, నాకుమైకు ఇవ్వండి ....

(అంతరాయం)

**Mr.Speaker:-** What is this? I can't give. You have taken 40 minutes and again you are speaking. What is this? This is only a special mention. If you want clarification, you ask. You are going on speaking on this.

శ్రీ పి.జనార్థన్‌రెడ్డి:- ఎన్నిసార్లు ముఖ్యమంత్రిగారు చెప్పిందే చెప్పలేదు?

**Mr.Speaker:-** That is reply. Reply is given by the Chief Minister.

శ్రీ పి.జనార్థన్‌రెడ్డి:- వారు మా మీద చెప్పిన దానికి మేము జవాబు చెప్పనక్కరలేదా?

**Mr.Speaker:-** If you want to ask clarification, you ask. Again you are speaking. What does it mean? Already you spoke for 40 minutes. You are going on speaking for hours together. What is this?

శ్రీ పి.జనార్థన్‌రెడ్డి:- వారు పన్నులు పెంచి ఆగస్టు 1వ తేది నుంచి ఇంప్లిమెంటు చేయాలని క్యాబినెట్‌లో డెసిషన్ తీసుకున్నారా లేదా? వారు తీసుకున్న నిర్ణయాల మీద ఒక హౌస్ కమిటీని వేయమనండి. మేము రుజువులు చూపిస్తాం బిల్లు రాలేదని, దానిని అడ్డం పెట్టుకుని వారు తప్పించుకోడానికి ప్రయత్నం చేస్తున్నారు. వారు నీటి తీరువా పెంచుతామని చెప్పడం జరిగింది, అందుకు రైతులు ఆందోళన చేయడం జరిగింది. ఈరోజు రైతులు ఆందోళన చేసిన తరువాత ముఖ్యమంత్రిగారికి జ్ఞానోదయం అవడం జరిగింది. వారు పెంచిన నీటి తీరువా, విద్యుత్ ఛార్జీలు ఇతర పన్నులను వెంటనే విత్‌డ్రా చేసుకోవాలి. లేకపోతే ఈ విధంగా ఇంకా ఎంతో మంది చనిపోయిన తరువాత నిర్ణయం తీసుకుంటారా అనేది కూడా నాకు అర్థం కావడంలేదు. చనిపోయినందుకు ముఖ్యమంత్రిగారే బాధ్యులు. రైతులు చనిపోవడానికి కారకులు వారే.

**Mr.Speaker:-** Since the starting of the Assembly, you are repeating the same points unnecessarily and wasting the time of the House. Whatever you want to pin-point, you pin-point so that the Government can give reply.

(Interruptions)

I am alerting everybody. Since the beginning of the session, this point has been repeated, repeated and repeated several times.

Sri P.Ashok Gajapathi Raju:- Sir, the Members are agitated because whether advertently or inadvertently, the House has been misled. During the debate under Rule 304, we talked about water rates. I had also mentioned clearly and that is on record. Even the Chief Minister has mentioned that water rates won't come up straight away. We have mentioned that a Bill has to be brought and we can discuss it here. We have gone on record. But, unfortunately, it has not been presented in that form or even in another form. Hon. Member Mr.P.Janardhan Reddy has been accusing the Chief Minister personally for not announcing. This is nothing but misleading the House. That is why, the Members are agitated. Nothing more, nothing less.

శ్రీ పి.జనార్ధనరెడ్డి:- ఎలక్షన్లముందు చెప్పారా లేదా పన్నులు వేయమని. ఈ రోజు వేశారు.

శ్రీ బి.వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు వారు చెప్పిన విషయాలను విని ఒక ప్రకటన చేశారు. ముఖ్యమంత్రిగారు చేసిన ప్రకటనతో మా పార్టీ పరంగా నేను ఏకీభవించలేకపోతున్నాను. ఏ దృష్టితో ఏకీభవించనని చెప్పానంటే, ఈ రాష్ట్రాన్ని బాగు చేయడానికి మీకు అనేక మార్గాలున్నాయి. ప్రత్యామ్నాయ మార్గాలనేకం సూచించాము. అవి మీముందున్నాయి.

(అంతరాయం)

చెప్పే సలహా చెప్పనివ్వరా? మీరు కొంచెం ఓపిక పట్టండి. నేను చెప్పేది వినండి. అధ్యక్షా, పదేపదే చెప్పాము. ఈ రాష్ట్రాన్ని బాగు చేయాలనే ఉద్దేశ్యం తప్ప మీకు దురుద్దేశ్యం ఉందని అనలేదు. ఉందని అనలేదు. కాని బాగుచేయాలనే పేరుతో ఓవర్‌నైట్ బాగుచేయాలంటే అది వికటిస్తుంది. ఇమ్మీడియట్‌గా వేసే పన్నులలో-సామాన్యుడు నేసుకునే నూలు నవారు మీద, ప్లాస్టిక్ నవారు మీద, నైలాన్ నవారు, వేసే మట్టిల మీద పన్ను వేయడంఅది సరియైన పద్ధతి కాదు. ఈ ఉద్యమంలో కేవలం రైతులే కాదు, బియ్యం తగ్గిన పేదవారు, నీటి తీరువా పెంచినందుకు బాధపడేవారు, అందరూ వస్తున్నారు. మీరు

అదొకసారి గమనించండి. ఏపార్టీ అయినా ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తుంది. మేము చేయలేదూ? మేము మొన్న 50 వేల మందితో ప్రశాంతంగా నడిపాము. ప్రభుత్వం మళ్లీ పునరాలోచించాలని అడుగుతున్నాం. పునరాలోచింపనట్లయితే మేము పేద ప్రజల తరుఫున ఉద్యమాన్ని పెడదారిన పట్టకుండా శాంతియుతంగా చేస్తాం, పేద ప్రజల వైపున నిలబడతాం. ప్రభుత్వం ఆలోచించనందుకు నిరసన తెలియజేస్తూ, వారికి మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాను. మేము పేద ప్రజల తరఫున ఉంటామని చెబుతున్నాను.

12.30 మ. శ్రీ సిహెచ్.విద్యాసాగరరావు:- అధ్యక్షా, అనేకసార్లు ఈ విషయం పైన చర్చ జరిగింది. నిన్న గోపాలకృష్ణారెడ్డిగారు తదితరులు మాట్లాడుతూ ఆర్.టి.సి. ఆస్తులను రైల్వే ఆస్తులను పరిరక్షించడానికి పోలీసులు ఉన్నారని అందుకే ఫైరింగ్ చేశారని అన్నారు. మళ్లీ అదే రోజు సాయంత్రం కొంత మంది అధికారులను సస్పెండ్ చేశారు. సస్పెండ్ చేయడం కరక్టా? లేక ఫైరింగ్ చేయడం కరెక్టా? ఒకేసారి రెండూ కరెక్టు కావు కదా కర్నాటక ప్రభుత్వం రేట్లు పెంచే ముందు ఒక హౌస్ కమిటీని నియామకం చేసి, ఆ హౌస్ కమిటీ నివేదిక వచ్చిన తరువాత వారు చర్యలు గైకొన్నారు. ఆ విషయాన్నే తెలియజేస్తూ నేను పేపర్ కటింగ్ ముఖ్యమంత్రిగార్కి పంపించడం జరిగింది. నీటి తీరువ విషయంలో ఒక ఎకరానికి గాను ఒక బస్తా అన్నారు. దానిని డబ్బు రూపంలో మార్చి 250 రూపాయలు అంటున్నారు. బడ్జెటు డాక్యుమెంట్స్‌లో వనరుల సమీకరణలో కూడా చెప్పారు. ఇప్పుడు ఈ సభలో ఆ బిల్లు వచ్చే వరకు నీటి తీరువా సమస్య లేదన్నారు. దీనిని బట్టి చూస్తే బడ్జెటులో మెన్షన్ చేసింది. కాని, ప్రభుత్వం డాక్యుమెంట్స్‌లో ఇచ్చింది కాని సరైనది కాదని తెలిసిపోయింది. ఏదేమైనా ముఖ్యమంత్రిగారు రాష్ట్ర రైతాంగానికి హామీ ఇచ్చారు. దానికి నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ రాష్ట్ర శాసనసభ ద్వారా మనం రాష్ట్ర రైతాంగాన్ని తప్పు పడుతున్నాము. అలా తప్పు పట్టడానికి వీలు లేదనే విషయం క్లియర్‌గా చెప్పాలి. రైతులకు సబ్సిడీ ఇస్తున్నాము దాని కారణంగా 1500 కోట్ల రూపాయల నష్టం వస్తోంది అన్నారు. అందులో ఫ్రీలిఫరేజెస్ కాని, అక్రమంగా విద్యుత్ వాడుతున్నారని కాని చెప్పలేదు. రైతులు వారి శ్రమను పెట్టుబడిగా పెట్టి ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేస్తున్నారు. ఈనాడు శ్రమ శక్తిని పెట్టుబడిగా పెట్టిన రైతాంగాన్ని, వారి తప్పు అని చూపించడం సరైనది కాదు. అనేక సందర్భాలలో ఒక హౌస్ కమిటీ వేయండని చెప్పాము. హౌస్ కమిటీని వేస్తే అందరికీ ఆమోదయోగ్యంగా ఉంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, మళ్లీ వీరు అదే పాయింట్ చెపుతున్నారు. నేను ఎంత ప్రయత్నం చేసినా వారి ఉద్దేశ్యం ఏమిటో నాకు అర్థం కావడం లేదు. ఇదే హౌస్‌లో చెప్పాను, బయట చెప్పాను. వాటర్ రేటుకి మాత్రమే బిల్లు

పెడుతున్నామని. కొంత మందిని అడ్వయిజర్స్‌గా పెట్టి ఒక కమాండ్ ఏరియాకి పంపి, రైతులతో మీటింగ్స్ ఏర్పాటు చేసి మోటివేట్ చేసుకొని నిర్ణయం తీసుకొన్నాము. వారు రిపోర్టు ఇచ్చిన తరువాత ఏవిధంగా ఉండాలి, స్ట్రక్చర్ ఏమిటి? ఎంత రేటు ఇవ్వాలి. పర్సంటేజ్ ఎంత రైతులకు ఇవ్వాలి? ఏ ఏ కాలాలలో మేన్‌టేన్ చేసుకోవాలని అని మాట్లాడు కోవడం జరిగింది. ఆ రోజు క్యాబినెట్‌లో పాస్ చేసినది ప్రపోజల్స్ అని పదే పదే చెప్పాను. బిల్ వచ్చిన సందర్భంలో ఎంత రేటు ఔతుంది కరెక్టుగా మాట్లాడు కొందామంటే అది కూడా తప్పా, ఒక వేళ తగ్గిస్తామంటే ఎప్పుడు తగ్గిస్తారని అంటున్నారు. హౌస్ కమిటీ వేయండి మేము ప్రూవ్ చేస్తామని ఆయన అంటున్నారు. ఏమి ప్రూవ్ చేస్తారో నాకు అర్థము కావడం లేదు. హౌస్ కమిటీ దేనికో ఎందుకో అర్థం కాకుండా మాట్లాడుతూ ఉంటే ఎట్లా? నేను వాస్తవాలు ఒప్పుకొంటుంటే హౌస్ కమిటీ ఎందుకో నాకు అర్థం కావడం లేదు. ఈ వాటర్ సెస్‌కి సంబంధించిన బిల్లుని ఈ సమావేశాలలోనే తీసుకువస్తాను. ఆబిల్లు పైన మాట్లాడుకొందాము. అంతవరకు తొందర లేదని చెపుతున్నాను. ఎన్ని పర్యాయాలు మాట్లాడినా ఒకే విషయం చెపుతున్నారు. మిత్రులు విద్యాసాగరరావుగారు మాట్లాడుతూ హౌస్ కమిటీ వేసి డిస్కైడ్ చేయమంటున్నారు. మీరు చెప్పిన దాంట్లో నేను తప్పు పట్టడం లేదు. కర్నాటకలో లెజిస్లేటివ్ కమిటీనే డిస్కైడ్ చేసింది. 50 పైసల యూనిట్ కోసం మినిమం మూడు వందల రూపాయలు అని డిస్కైడ్ చేశారు. ఆ విధంగా మీరు డిస్కైడ్ చేస్తాము హౌస్ కమిటీ వేయండి అంటే నాకు అభ్యంతరము లేదు. నేను రైతులను అడిగాను. వారు మీటర్ అనే మాట పెట్టకండని, దాని వల్ల హెరాస్‌మెంట్ ఉంటుందని చెప్పారు. నేను వారితో మాట్లాడినప్పుడు వాస్తవాలు వారందరు ఒప్పుకొన్నారు. మీరు స్లాబ్ ఎక్కువగా ఉంది తగ్గించమన్నారు. పై స్లాబ్‌లో 150 రూపాయలు తగ్గించి, మిగిలిన స్లాబ్‌లో 50 రూపాయలు తగ్గించాము. ఇది అందరికి తగ్గించకుండా కేవలం ఒక్క రైతులకు మాత్రమే తగ్గించడం జరిగింది. ఎందుకంటే ఎక్కువగా పెంచామన్న ఉద్దేశ్యంతోనే తగ్గించడం జరిగింది. మీరు పదే పదే కరెంటు రైతులకు ఇవ్వడం వల్ల 1500ల కోట్ల రూపాయలు నష్టం వచ్చిందని మేము చెప్పినట్లు మాట్లాడుతున్నారు. నేను ఎప్పుడూ ఆ మాట చెప్పలేదు. ఈ రోజు మనం కరెంటు ఇస్తున్నాము. బాధలు ఉన్నాయి. అయినా రైతాంగానికి కరెంటు ఇవ్వాలి. వ్యవసాయాన్ని అభివృద్ధి పరచాలన్న ఉద్దేశ్యంతో చేశామని స్పష్టంగా చెపుతున్నాను. ఆ మాట నేను చెప్పలేదు. చెప్పాల్సిన అవసరం లేదు. విద్యుత్ ఉత్పత్తి, వ్యయాలపై త్వరలోనే ఆడిట్ చేయించాలనుకొంటున్నాను. దీని వల్ల ఎక్కడెక్కడ ఎంతెంత ఖర్చు ఔతుందో తెలుసుకోవచ్చు. ఆ తరువాత మీకు కరెక్టు ఫిగర్స్ ఇస్తాను. ఈ ఆడిట్‌ని ఒక సంవత్సరంలోపు కంప్లీట్ చేయించాలన్న ధ్యేయంతో ఉన్నాము. అది చేస్తామని తెలియజేస్తున్నాను. శ్రీ సాంబయ్యగారు చెప్పిన మాటలతో నేను ఏకీభవిస్తున్నాను. అందుకే అక్కడ ఇద్దరు ఎస్.ఐ.లను ఒక సి.ఐ.ని సస్పెండ్ చేయడం జరిగింది. ఆ సంఘటనపై జుడీషియల్ యింక్వయిరి వేశాము. బాధితులకు ఎక్స్‌గ్రేషియా కూడా ఇచ్చాము. ఇవన్ని చేసినప్పటికీ ప్రభుత్వం ఏమి చర్యలు చేపట్టలేదని మాట్లాడితే ఎట్లా? తప్పు చేసిన వారిని ఎట్టి పరిస్థితులలోను ఈ ప్రభుత్వం క్షమించదని తెలియజేస్తున్నాను. జుడీషియల్ యింక్వయిరి రిపోర్టులో వారు ఏది సజెస్టు చేస్తే దానిపైన యాక్షన్ తీసుకోడానికి సిద్ధంగా

ఉన్నామని తెలియజేస్తున్నాను. రెండు రూపాయల కిలో బియ్యం ఇస్తామని ప్రామిస్ చేసినట్లు మీరు మాట్లాడుతున్నారు. మేము మూడు నెలలు ఈ విషయమై చర్చించాము. ఈ ప్రోగ్రాం వల్ల ప్రభుత్వానికి దాదాపు నాలుగు కోట్ల రూపాయలు ఖర్చు అవుతోందని, ఆదాయం వచ్చేది రావడం లేదని చెప్పామే తప్ప కిలో బియ్యం రెండు రూపాయలకే ఎప్పుడూ ఇస్తామని కరెంటు ఛార్జీలు పెంచమనే ఎన్నికల ముందు ఎప్పుడూ చెప్పలేదు.

(అంతరాయం)

శ్రీ కె. బాపిరాజు:– అసెంబ్లీలో మీరు అన్నారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– అధ్యక్షా, నన్ను మాట్లాడనీయండి. ఆ తరువాత వారిని మాట్లాడమనండి. బాపిరాజుగారు మీరు ఈ రోజు ఇన్ని విషయాలు మాట్లాడుతున్నారు. 1989 ఎలక్షన్లకు ముందు మీరు ఎలక్షన్ మ్యానిఫెస్టో వ్రాశారు. మా అశోక్‌గారు .....

(అంతరాయం)

శ్రీ కె. బాపిరాజు:– ముందు మీ సంగతి చెప్పండి.

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– ఈ రాష్ట్రంలో సంవత్సరానికి లక్ష ఉద్యోగాలు ఇస్తామని వారు చెప్పారు. దేశంలో కోటి ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు. రెండు రూపాయలకు కిలో బియ్యం ఇస్తామన్నారు. ఆర్.టి.సి రేట్లు పెంచమని చెప్పారు.

(అంతరాయం)

నేను చెపుతున్నది వినకపోతే ఎట్లా? ఎవరికి చెప్పకుండా ఒక్కసారే రేట్లు పెంచేశారు. మేము రెండు నెలలు డిస్కస్ చేసి పెంచాము. ఆ అయిదు సంవత్సరాలలో పూర్తిగా రాష్ట్రాన్ని నాశనం చేశారు. అభివృద్ధి కార్యక్రమాలను అవినీతి కార్యక్రమాలతో పూర్తిగా భ్రష్టు పట్టించారు. ఢిల్లీలో మీరు చేసిన అవినీతి కార్యక్రమాలు సుఖ్‌రాం ఇష్యూ కానీ, ఎన్నో ఉన్నాయి. ఎరువుల కుంభకోణంలో తీసుకొన్న డబ్బులు ఇస్తే మొత్తం సబ్సిడీలు ఇవ్వవచ్చు. రాష్ట్రం బాగుపడుతుంది. ఎరువుల కుంభకోణంలో 133 కోట్ల రూపాయలు, సుఖ్‌రాం తీసుకొన్నవి రికవర్ చేసి ఆ షేర్ మనకు ఇస్తే మొత్తం చేయవచ్చు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- టీ బ్రేక్ ఫర్ 30 మినిట్స్..

(సభ టీ విరామం కొరకు 12.40 ని.లకు వాయిదా పడింది)

(టీ విరామనంతరం సభ తిరిగి మధ్యాహ్నం 1.10 గం.,లకు సమావేశమయినది అధ్యక్షస్థానములో గౌరవ ఉపసభాపతి ఉన్నారు)

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా ......

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- విద్యాసాగరరావుగారూ, జనార్ధనరెడ్డిగారూ మిస్టరుగారు చిన్న అనౌన్స్ మెంట్ చేస్తారు. వారిని చెప్పనివ్వండి.

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు మాకు పర్మిషను యిచ్చారు. మేము ప్రొటెస్టు చేస్తాము. మాకు అవకాశం యివ్వండి.

శ్రీ పి.రామస్వామి (మహారాజ్‌గంజ్):- ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ వుంటే యిలా మీరు అడ్జోర్న్ చేయడం మంచిది కాదు.

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు వాటర్ సెస్సు గురించి, నీటి తీరువ పన్ను గురించి మాట్లాడారు. నీటితీరువ విషయంలో ఎకరానికి 75 కె.జీలు వాటర్ సెస్సు క్రింద అంటే 250 రూపాయల చొప్పున చెల్లించాలనీ చెరకు పంట అయితే ఎకరానికి 500 రూపాయలు, చేపల, రొయ్యల చెరువుల క్రింద 1000 రూపాయల సెస్సు చెల్లించాలన్నారు. ఈ విషయమై ముఖ్యమంత్రిగారు వాటర్ సెస్సు, యింకా పెంచిన ధరల నిమిత్తం రైతులతో చర్చించామనీ, యిది బిల్లు ద్వారా వస్తుందని చెప్పారు. అశోకగజపతిగారు యిక్కడ చదివారు. ముఖ్యమంత్రిగారు క్యాబినెట్‌లో ఈ విషయమై డిసిషన్ తీసుకున్నారు. నిన్న రైతులను పోలీసులు కాల్పులలో చంపారు. రైతులు పెంచిన ధరల, సెస్సు, పన్నుల గూర్చి ఆందోళన చేస్తూ వుంటే రైతులలో పెద్ద ఆందోళన చెలరేగితే, ముఖ్యమంత్రిగారు ఈ హౌస్‌లో అందరినీ తప్పుదోవ పట్టిస్తున్నారు. బిల్ రూపకంగా తెస్తున్నామని అనడం తప్పు. ముఖ్యమంత్రిగారు రైతులను దగా చేశారు. మోసం చేశారు. మోసగాడు. బిల్ తెస్తాం అంటూ యిలా అందరినీ తప్పు త్రోవ పట్టించడం గూర్చి మేము ప్రొటెస్ట్ చేస్తూ, మా పార్టీ వారంతా వాకౌట్ చేస్తున్నాము.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు సభనుండి వాకౌట్ చేశారు)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- బడ్జెటు రిప్లైలో ముఖ్యమంత్రిగారు ఇచ్చిన సమాధానం పట్ల మీద్వారా మేము ప్రొటెస్టు చేసేందుకు మాట్లాడుతున్నానని తెలుపుతున్నాను. వినయ పూర్వకంగా వారికి మేము సూచనలు కొన్ని చేశాము. వారు అందరితో చర్చించాము అంటున్నారు. మరివారు రైతులతోగాని, మానవులతోగానీ, ఎవరితోనూ చర్చించలేదు. గంధర్వులతోనో, దేవతలతోనో, దయ్యాలతోనో చర్చించారేమో మాకు తెలియదు. ముఖ్యమంత్రిగారు యిక్కడ యిచ్చిన సమాధానం ప్రకారం 1865లో బ్రిటిషు వారు చేసిన శాసనం ప్రకారం నీటి తీరువ చట్టం చేయండి. విద్యుచ్ఛక్తి విషయంలో కూడా కర్నాటకలోని రైతులతో మాట్లాడి, ఒక హౌస్ కమిటీ వేసి వాళ్ళు ఏవిధంగా విద్యుత్‌చార్జీలు అమలు పరుస్తున్నారో చూసి ప్రభుత్వం తెలుసుకుంటే బాగుంటుంది. ఆశ ఒక్కరికే కాదు అందరికీ వుంటుంది. మేము ముగ్గురం వున్నాము. ముఖ్యమంత్రిగా మీరే వుండండి. బెంగాల్ ముఖ్యమంత్రి జ్యోతిబాసు మాదిరి పర్మినెంటుగా ముఖ్యమంత్రిగా వుంటాననండి. మాకు అభ్యంతరం లేదు. ఈ నాడు ఏడు కోట్ల ప్రజలు వున్నారు. అందరూ టి.వి.లలో పత్రికలలో చూస్తున్నారు. మీరు బడ్జెటులో రీసోర్సెస్ మొబిలైజేషన్ గూర్చి చెప్పారు. పేజ్ 55లో ఎలక్ట్రిసిటీ, మిగతా పన్నుల గురించి చెప్పారు.

Sir, in Page-57 at para 102, it was stated that "one of the most hotly discussed issues in the white Paper was the quantum of user charges to be collected for irrigation. Keeping in view the huge implicit subsidy involved, Government decided to index the levy per acre to the price of a 75 Kg. bag of paddy, which at the current level is about Rs.300. But in deference to the representation of the farming community, Govenrment have scaled it down by Rs.50 and highest slab will now be Rs.250 per acre per crop."

శ్రీ పి. అశోకగజపతి రాజు:- మీకు కావలసినంత వరకే చదివారు మిగిలినది కూడా చదివితే బాగుంటుంది.

Sri Ch. Vidyasagar Rao:- There is nothing in that. "As I had indicated earlier, much of additional accretion under water rate will be ploughed back for the much needed maintenance of the irrigation systems. It is our intention to plough back as much as 40 per cent of the additional revenues for the maintenance of the branch canals, distributories and

drains to be spent by farmer's committees. Based on the experience here, farmer participation will be deepended by allocating a larger share of revenue and entrusting the maintenance of the main canals also to them." This is entirely a different aspect. ప్రతిసారి మీరు ముగ్గురు ముగ్గురున్నారని పది సార్లు అంటున్నారు. మీకు యోగ్యత లేదు అంటున్నారు. మేము ఆంధ్రరాష్ట్రంలో శాసనసభలో కౌన్సిల్‌లో జనతాపార్టీగా, భారతీయ జనతా పార్టీ భారతదేశం మొత్తంలో వున్నాము. మేము యిక్కడ వున్నప్పుడు మీ అడ్రసు లేదు. మీరు లేరు. మీరు
1·20 మ· వచ్చారు వస్తే, ఫర్వాలేదు, 3 సంవత్సరాలో, 20 సంవత్సరాలో ఉండండి కానీ ఈ విధంగా మాట్లాడడం సమంజసం కాదు. ఎన్.టి.ఆర్.తెలుగుదేశం పార్టీ నాయకుడు అప్పయ్యదొరగారు కూడా ముఖ్యమంత్రి అవుతాను అంటున్నారు. అబ్బ ఎంత ఆశా? ఇది సరైన పద్ధతి కాదు, డెమోక్రసీ ప్రజల మీద ఆధారపడి ఉన్నది. ప్రభుత్వ మేలు కొరకే, రైతులకు హామీ ఇవ్వండి. రైతులు శ్రమను పెట్టుబడిగా పెట్టారు. వాళ్ళ రాష్ట్ర ఆదాయాన్ని పెంచుతారు. ఆహారపదార్థాలు పెంచుతారు వాళ్ళకి సరైనటువంటి మేసేజ్ ఇవ్వడంలేదు. We are only suggesting you. It is not a criticism. రైతుల వల్ల 1500 కోట్ల రూపాయలు నష్టం అయినది అన్నారు. రైతులవల్ల కాదని మీ ఎంక్వైయిరీ రిపోర్టులు స్పష్టంగా రివేల్ చేసాయి. 40 శాతం అక్రమంగా వాడుతున్నటువంటి విద్యుత్‌వల్ల నష్టం అవుతుంది 20 శాతం ట్రాన్స్‌మిషన్ వల్ల నష్టమైనప్పటికి కూడా రైతుల మీద ఈ విధంగా నేరం మోపుతున్నారు. నీటి తీరువా లేదు అంటారు, నీటితీరువా విషయాన్ని మేము చర్చిస్తాము అంటారు. మీరు సమాధానం రైతులకు చెప్పాలంటే మేము రైతులకు చెప్పం అంటారు. ఎవరితోనో చర్చిస్తాము అంటారు. ఇది సమంజసమైన పద్ధతి కాదు. ఈ శాసనసభలో ఖచ్చితంగా చెప్పండి. Otherwise, it is a clear breach of privilege. ఈ శాసనసభ హక్కుల మీద గౌరవం కాని, శాసన సభ మీద గౌరవం కాని లేదని మౌలిక ప్రజాస్వామిక విలువలను ఈ ప్రభుత్వం కాలరాస్తున్నదని మీ ద్వారా మనవిచేస్తూ ఈ ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా మా పార్టీ వాకౌట్ చేస్తున్నది.

(బి.జె.పి. శాసనసభ్యులు సభ నుంచి వాకౌట్‌చేసిరి)

Sri P. Ashok Gajapathi Raju:- I have to set the record straight. ఈ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైనప్పటినుంచి ఇప్పటి వరకు ఈ సమస్యపైన మూడు ఎడ్జేర్న్‌మెంటు మోషన్సు ఇచ్చారు. తమరు 304గా కన్వర్టు చేశారు. ఆ చర్చకు సమాధానం ఇచ్చే అవకాశం భాగ్యమో, దౌర్భాగ్యమో నాకే కల్గింది. ఆ సమాధానంలో అన్ని విషయాలు కవర్ చేశాము. నీటి తీరువా గురించి ఆలోచన ఉందని చెప్పాము. ఏదీ దాయలేదు. మొత్తం అన్ని పన్నులు 1-8-96 నుంచి అమలులోకి

వస్తాయని నేను అన్నాను. నీటి తీరువా ఇప్పుడే వసూలు అయ్యేది కాదు, పంట రావాలి, ఫార్మర్స్ కమిటీ, మెయిన్‌టెనన్సు ఆఫ్ ఇరిగేషన్ సోర్సెస్ ఇవి అన్నీ ఉన్నాయి కనుక మనకు టైము ఉంది అని చెప్పాను. ఈ బడ్జెటు సెషన్ ఇప్పుడే ప్రారంభిస్తున్నాము కనుక మనకు చర్చించడానికి చాలా వేదికలు ఉన్నాయి, అవి వినియోగించుకొందాము , ఒక ఆలోచనకు వద్దామని నేను ఆనాడే అన్నాను. బడ్జెటు స్పీచ్‌లో ఒరిజినల్ ఐడియా ఉందని నేను చెబుతూ రైతులయొక్క సిఫార్సులు దృష్టిలో పెట్టుకొని సవరించిన అంకెలు కూడా చెబుతూ ఈ విషయంపైన చర్చించడానికి మనకు అవకాశం ఉంటుందని ఆనాడే గౌరవసభ్యులకు చెప్పి ఉన్నాము. ముఖ్యమంత్రిగారు ఈ విషయంపైన చాలా సార్లు చెప్పారు. చాలా సార్లు చెప్పినప్పటికి మన దురదృష్టం అనుకోవాలో, కొందరు నాయకులకు అర్థంకాలేదో లేకపోతే అర్థంచేయకూడదని అనుకొన్నారేమో అలాగే మెంటల్ బ్లాక్ వచ్చి మమ్ములను నిందిస్తే.....

(అంతరాయం)

ఏమి చెప్పాలో అర్థం కావడంలేదు. So, Sir, we have to set the record straight. The draft bill is under preparation. The Cabinet has to approve it. As soon as it is approved, it will be presented to this august House, and the Hon'ble Members will have anopportunity to discuss about it. కాంగ్రెస్ వాళ్లు వాకౌట్ చేశారు. మళ్లీ అవి చెప్పాలంటే... we will be wasting time. Recently, they found an ally in BJP and they also walked out Sir. Even the Hon'ble Chief Minister has gone on record suggesting to have discussion on this and come to some conculsions. ఇంకా వాకౌట్ చేస్తూపోతావుంటే.... This is undemocratic Sir, it is nothing but misusing the House and that is what I want to bring to the notice of the House.

పంచాయతీరాజ్ శాఖమంత్రి ప్రకటన: డ్రింకింగు వాటర్ ప్రాజెక్టుల గురించి.

Sri K.Vidyadhara Rao:- Sir, I am very happy to inform the Hon'ble Members that after continuous persuasion and efforts made by the Hon'ble Chief Minister and the State Government, six new drinking water projects have been cleared by the Government of India to provide safe drinking water in flouride Affected Areas and Brackish Water Villages.

The following schmes were approved by the Government of India. to be executed. for which 75% of the cost will be borne by the Government of India and 25% by the State Government. They are;

1. To provide water supply to 30 flouride affected habitations in Koonavaram area, Khammam Dist., at a cost of Rs.149.57 lakhs.

2. To provide water supply to 11 flouride affected areas in Nagalikonda area, Khammam Dist., at a cost of Rs.282.00 lakhs.

3. To provide water supply to 61 brackish affected habitations in Kolleru area of Krishna and West Godavari Dists.. at a cost of Rs.568.40 lakhs.

4. To provide water supply to 67 flouride affected habitations in Narsampet area, Warangal Dist., at a cost of Rs.15.43 Crores.

5. To provide water supply to 339 brackish affected habitations in Uddanam area, Srikakulam Dist., at a cost of Rs.21.47 crores.

6. To provide water supply to 128 brackish affected habitations in Narsampur, area, West Godavari Dist., at a cost of Rs.12.68 crores. ఇవికాక మరొక 9 ప్రాజెక్టులు గవర్నమెంటు ఆఫ్ ఇండియా దగ్గర పెండింగ్‌లో ఉన్నాయి. అందులో మహబూబ్‌నగర్ కూడా పెద్ద ప్రాజెక్టు ఇక్కడ 427 గ్రామాలు రిహాబిటేషన్ ఉంది. అదే విధంగా మార్కాపురం, కనిగిరి, నెల్లూరు ప్రాంతాల కూడా ఉన్నాయి. నల్గొండ జిల్లాలో నెదర్లాండ్స్ అసిస్టెంటు ప్రోగ్రాము ప్రాజెక్టు నెం.3 చేపడుతుంది. ప్రభుత్వం అన్ని రకాలుగా కృషి చేస్తుంది. ఆ ప్రాజెక్టు అనుమతి రావడంతోటే దానిని ఎగ్జిక్యూట్ చేయడం జరుగుతుంది.

1.30 మ. శ్రీ పి. చంద్రశేఖర్ (మహబూబ్‌నగర్):- మహబూబ్‌నగర్‌లో రెండు స్కీమ్స్ ఉన్నాయి. ఈస్ట్ పార్ట్ ఆఫ్ మహబూబ్‌నగర్ గురించి ఒక స్కీమ్ గవర్నమెంటు ఆఫ్ ఇండియాకు పంపించారు. వెస్ట్ పార్ట్ ఆఫ్ మహబూబ్‌నగర్ స్కీము పంపించ లేదు. దానిలో 200 గ్రామాలపైన ఉన్నాయి. అది మొట్టమొదట గవర్నమెంటు ఆఫ్ ఇండియాకి పంపించండి. అది పంపించకుండా....

శ్రీ కె.విద్యాధరరావు:- మహబూబ్‌నగర్‌ది, 427 హేబిటేషన్స్ స్కీమ్ పంపించాము. గతములో నిర్లక్ష్యం చేసి ఉన్నాయి. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాతనే చేపట్టడం జరిగింది. మొత్తం 15 ప్రాజెక్ట్స్ పంపించాము.

Mr.Deputy Speaker:- All the matters relating to 304 and 74 are posted to 9th September, 1996. All the Government Motions are deemed to have been moved.

ప్రభుత్వ ప్రతిపాదనలు: ప్రభుత్వ లెక్కల సమితి, అంచనాల సమితి, ప్రభుత్వ సంస్థల సమితి ఏర్పాటు గురించి.

Reconstitution of Public Accounts Committee, Public Undertakings Committee and Estimates Committee.

Sri P.Ashok Gajapathi Raju:- on behalf of the Chief Minister:- Sir, I beg to move:

(1) That the Members of this House do proceed to elect in the manner required by Rule 226 of the Rules of Procedure and conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, 15 members from among their number to be members of the Committee on Public Accounts for the year 1996-97."

(2) "That the members of this House do proceed to elect in the manner required by Rule 228 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, 15 members from among their number to be members of the Committee on Estimates for the year 1996-97."

(3) "That the members of this House do proceed to elect in the manner required by Rule 231 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, 15 members from among their number to be members of the Committee on Public Undertakings for the year 1996-97."

Mr.Deputy Speaker:- Motion moved.

Mr. Deputy Speaker:- In accordance with the regulations madeby the Hon' Speaker for the conduct of the elections according to the principle of proportional representation by means of the single transferable vote, I fix the following programme:

The dates for election of Members for Public Accounts Committee for the year 1996-97, Estimates Committee for the year 1996-97 and Public Under takings Committee for the year 1996-97:

The Last Date for filing nominations: 3-00 PM on 11-9-96, Wednesday.

The date for scrutiny of nominations: 11-00 AM on 12-9-96, Thursday.

The Last Date for withdrawal of candidature: 5-00 PM on 14-9-96, Saturday.

The date on which a poll shall, if necessary, be held: 9-00 AM to 2-00 PM on 19-9-1996, Thursday.

The House is adjourned to meet again at 8.30 AM on 9-9-96.

(The House then adjourned at 1.33 PM to meet again at 8.30 AM on 9-9-96)

Published under Rule 310 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly and Printed at the Assembly Press, Public Gardens, Hyderabad.